పరమ కరుణామయుడు అపార కృపాశీలుడు అయిన అల్లాహ్ పేరుతో

# సూరతుల్ ఆరాఫ్ పరిచయం

సూరె అన్ ఆమ్‌లో ఖురైషులను ఇస్లాం వైపునకు బలమైన సాక్ష్యాధారాల ఆధారంగా ఆహ్వానించడం జరిగింది. ఇంకా కేవలం అల్లాహ్‌ను పూజించడమే ఇబ్రాహీమ్ మతమని చెప్పబడింది. ఎందుకంటే ఇబ్రాహీం కేవలం అల్లాహ్‌నే ప్రార్థించేవారు. విగ్రహాలను ఆరాధించేవారు కారు అని ఉపదేశించడం జరిగింది. సూరె ఆరాఫ్‌లో "ఓ అరబ్బులారా! అల్లాహ్ మీ నుండే మీ వద్దకు ఒక ప్రవక్తను పంపించాడు. కాబట్టి కేవలం అల్లాహ్‌నే ఆరాధించండి, విగ్రహాలను పూజించకండని ఇబ్రాహీమ్ మతాన్నే గుర్తుచేస్తున్నాడు. మళ్ళీ మీరు ఒకవేళ విగ్రహారాధనను, అల్లాహ్‌కు సాటి కల్పించడాన్ని అవలంబిస్తే ఏ విధమైన శిక్ష మీ కంటే ముందు జాతులపై వచ్చిందో అలాంటిదే మీపై కూడా వచ్చిపడుతుంది. ఉదా : నూహ్ జాతి, హూద్ జాతి, సాలెహ్ జాతి, లూత్ జాతి, షుఐబ్ జాతి.

ఆ జాతుల వారు తమ ప్రవక్తలను తిరస్కరించారు. ఇంకా దేవుని ఏకత్వాన్ని తిరస్కరించారు. అల్లాహ్‌కు సాటి కల్పించడంలో నిమగ్నమయి ఉండేవారు. అప్పుడు అల్లాహ్ వారిపై శిక్షను అవతరింపజేసాడు. వెంటనే వాళ్ళు నాశనం అయిపోయారు. సూరె ఆరాఫ్‌లో ఆహ్వానించటం కన్నా హెచ్చరికకే అధిక ప్రాధాన్యం ఇవ్వటం జరిగేది. అంటే విగ్రహారాధకులను "ఒకవేళ మీరు విగ్రహారాధనను వీడకపోతే దైవశిక్షకు గురయ్యారనే అనుకోండి" అని హెచ్చరించటం జరిగింది. ఆ దైవ శిక్ష మీపై ఎప్పుడైనా రావచ్చు, రాత్రయినా, పగలయినా, మీరు పడుకున్నప్పుడైనా, మిమ్మల్ని అల్లాహ్ శిక్ష నుండి రక్షించడం ఎవరి తరమూకాదు. ఈ సూరా మక్కాలో అవతరించింది. ఇందులో 206 ఆయత్‌లు ఉన్నాయి.

https://teluguislam.net/quran/

# 7. అల్ ఆరాఫ్

**ఆయత్‌లు : 206** **అవతరణ : మక్కాలో**

పరమ కరుణామయుడు అపార కృపాశీలుడు అయిన అల్లాహ్ పేరుతో

(1) అలిఫ్ లామ్ మీమ్ సాద్. (2) ఇది ఒక గ్రంథం, నీ వైపునకు అవతరింపజేయబడింది. కనుక ఓ ప్రవక్తా! దీనిని గురించి నీ మనస్సులో ఎలాంటి అనుమానమూ ఉండరాదు. దీనిద్వారా నీవు హెచ్చరించాలనీ, ఇంకా విశ్వాసులకు హితోపదేశం కావాలనీ దీని ఉద్దేశం. (3) ప్రజలారా! మీ ప్రభువు తరఫు నుండి మీపై అవతరింపజేయబడిన దానిని అనుసరించండి. మీ ప్రభువును కాదని ఇతర సంరక్షకులను అనుసరించకండి – కాని మీరు చాలా స్వల్పంగా హితబోధను స్వీకరిస్తున్నారు. (4) మేము నాశనం చేసిన నగరాలు చాలా ఉన్నాయి. వాటిపై మా శిక్ష హఠాత్తుగా రాత్రి సమయంలో విరుచుకు పడింది లేదా పగటి సమయంలో వారు విశ్రాంతి తీసుకుంటూ ఉండగా వచ్చిపడింది. (5) మా శిక్ష వారిపై వచ్చిపడినప్పుడు, వారి నోటినుండి “నిజంగానే మేము దుర్మార్గులం” అనే రోదన తప్ప మరేమీ రాలేదు. (6) మేము ఎవరి వద్దకు ప్రవక్తలను పంపామో, వారిని మేము ప్రశ్నిస్తాము. ఇంకా ప్రవక్తలను కూడా ప్రశ్నిస్తాము. (7) స్వయంగా మేమే మొత్తం గాథను సంపూర్ణ జ్ఞానంతో వారి ముందు పెడతాము. మేము ఎంతమాత్రం అదృశ్యంగా లేము. (8) బరువు ఆ రోజున సత్యానిదే అవుతుంది. ఎవరి తూనిక పళ్ళాలు బరువుగా ఉంటే వారే సాఫల్యం పొందేవారు. (9) మరి ఎవరి తూనిక పళ్ళాలు తేలికగా ఉంటాయో వారే తమను తాము నష్టానికి గురిచేసుకునేవారు. ఎందుకంటే, వారు మా ఆయతులను అన్యాయంగా ప్రవర్తించారు.

آيَاتُهَا 206 ‏ سُوْرَةُ الْاَعْرَافِ مَكِّيَّةٌ 7 ‏ رُكُوْعَاتُهَا 24

بِسْمِ اللّٰهِ الرَّحْمٰنِ الرَّحِيْمِ

الٓمّٓصٓ ﴿1﴾
كِتٰبٌ اُنْزِلَ اِلَيْكَ فَلَا يَكُنْ فِيْ صَدْرِكَ حَرَجٌ
مِّنْهُ لِتُنْذِرَ بِهٖ وَذِكْرٰى لِلْمُؤْمِنِيْنَ ﴿2﴾
اِتَّبِعُوْا مَآ اُنْزِلَ اِلَيْكُمْ مِّنْ رَّبِّكُمْ وَلَا تَتَّبِعُوْا
مِنْ دُوْنِهٖٓ اَوْلِيَآءَ ؕ قَلِيْلًا مَّا تَذَكَّرُوْنَ ﴿3﴾
وَكَمْ مِّنْ قَرْيَةٍ اَهْلَكْنٰهَا فَجَآءَهَا بَاْسُنَا بَيَاتًا اَوْ
هُمْ قَآئِلُوْنَ ﴿4﴾
فَمَا كَانَ دَعْوٰىهُمْ اِذْ جَآءَهُمْ بَاْسُنَآ اِلَّآ اَنْ
قَالُوْٓا اِنَّا كُنَّا ظٰلِمِيْنَ ﴿5﴾
فَلَنَسْـَٔلَنَّ الَّذِيْنَ اُرْسِلَ اِلَيْهِمْ وَلَنَسْـَٔلَنَّ
الْمُرْسَلِيْنَ ۙ ﴿6﴾
فَلَنَقُصَّنَّ عَلَيْهِمْ بِعِلْمٍ وَّمَا كُنَّا غَآئِبِيْنَ ﴿7﴾
وَالْوَزْنُ يَوْمَئِذِ الْحَقُّ ۚ فَمَنْ ثَقُلَتْ مَوَازِيْنُهٗ
فَاُولٰٓئِكَ هُمُ الْمُفْلِحُوْنَ ﴿8﴾
وَمَنْ خَفَّتْ مَوَازِيْنُهٗ فَاُولٰٓئِكَ الَّذِيْنَ خَسِرُوْٓا
اَنْفُسَهُمْ بِمَا كَانُوْا بِاٰيٰتِنَا يَظْلِمُوْنَ ﴿9﴾

وَلَقَدۡ مَكَّنّٰكُمۡ فِى الۡاَرۡضِ وَجَعَلۡنَا لَـكُمۡ فِيۡهَا
مَعَايِشَ‌ ؕ قَلِيۡلًا مَّا تَشۡكُرُوۡنَ ﴿10﴾ ع 1 10 8
وَلَقَدۡ خَلَقۡنٰكُمۡ ثُمَّ صَوَّرۡنٰكُمۡ ثُمَّ قُلۡنَا
لِلۡمَلٰٓـئِكَةِ اسۡجُدُوۡا لِاٰدَمَ ‌ۖ فَسَجَدُوۡۤا اِلَّاۤ
اِبۡلِيۡسَ ؕ لَمۡ يَكُنۡ مِّنَ السّٰجِدِيۡنَ ﴿11﴾
قَالَ مَا مَنَعَكَ اَلَّا تَسۡجُدَ اِذۡ اَمَرۡتُكَ‌ ؕ قَالَ اَنَا
خَيۡرٌ مِّنۡهُ‌ ۚ خَلَقۡتَنِىۡ مِنۡ نَّارٍ وَّخَلَقۡتَهٗ مِنۡ
طِيۡنٍ ﴿12﴾
قَالَ فَاهۡبِطۡ مِنۡهَا فَمَا يَكُوۡنُ لَـكَ اَنۡ تَتَكَبَّرَ
فِيۡهَا فَاخۡرُجۡ اِنَّكَ مِنَ الصّٰغِرِيۡنَ ﴿13﴾
قَالَ اَنۡظِرۡنِىۡۤ اِلٰى يَوۡمِ يُبۡعَثُوۡنَ ﴿14﴾
قَالَ اِنَّكَ مِنَ الۡمُنۡظَرِيۡنَ ﴿15﴾
قَالَ فَبِمَاۤ اَغۡوَيۡتَنِىۡ لَاَقۡعُدَنَّ لَهُمۡ صِرَاطَكَ
الۡمُسۡتَقِيۡمَ ﴿16﴾
ثُمَّ لَاٰتِيَنَّهُمۡ مِّنۡۢ بَيۡنِ اَيۡدِيۡهِمۡ وَمِنۡ خَلۡفِهِمۡ
وَعَنۡ اَيۡمَانِهِمۡ وَعَنۡ شَمَآئِلِهِمۡ‌ ؕ وَلَا تَجِدُ
اَكۡثَرَهُمۡ شٰكِرِيۡنَ ﴿17﴾
قَالَ اخۡرُجۡ مِنۡهَا مَذۡءُوۡمًا مَّدۡحُوۡرًا‌ ؕ لَمَنۡ
تَبِعَكَ مِنۡهُمۡ لَاَمۡلَئَنَّ جَهَنَّمَ مِنۡكُمۡ
اَجۡمَعِيۡنَ ﴿18﴾

(10) మేము మిమ్మల్ని భూమిపై అధికారాలతో నివసింపజేశాము. మీ కొరకు ఇక్కడ ఉపాధి వసతులను ఏర్పాటు చేశాము. కాని మీరు బహు స్వల్పంగానే కృతజ్ఞతలు తెలుపుతున్నారు.

(11) మేము మిమ్మల్ని సృష్టించాము. తరువాత మిమ్మల్ని తీర్చిదిద్దాము. ఆ తరువాత ఆదముకు సాష్టాంగపడండి అని దైవదూతలను ఆజ్ఞాపించాము. వెంటనే వారందరూ సాష్టాంగపడ్డారు. కాని ఇబ్లీసు మాత్రం సాష్టాంగపడలేదు. (12) అల్లాహ్ ఇంకా ప్రశ్నించాడు, "నిన్ను నేను ఆదేశించినప్పటికీ సాష్టాంగం నుండి నిన్ను నిరోధించింది ఏది?" ఇలా అన్నాడు : "నేను అతడికంటే ఉన్నతుణ్ణి. నీవు నన్ను అగ్నితో సృష్టించావు. అతణ్ణి మాత్రం మట్టితో సృష్టించావు." (13) అల్లాహ్ ఇలా సెలవిచ్చాడు : "అయితే సరే, ఇక్కణ్ణుంచి కిందకు దిగు. ఇక్కడ గర్వంగా మాట్లాడే హక్కు నీకు ఎంతమాత్రం లేదు. అందువల్ల ఇక్కడి నుండి వెళ్ళిపో. నిశ్చయంగా నీవు నీచమైన వాడవు." (14) ఇలా అన్నాడు : "వారందరూ లేపబడే రోజు వరకు నాకు గడువు నివ్వు." (15) అల్లాహ్ ఇలా సెలవిచ్చాడు : "నీకు గడువు ఇవ్వబడుతుంది." (16) ఇలా అన్నాడు : "నీవు నన్ను మార్గభ్రష్టత్వానికి గురిచేసినట్లు నేను కూడా నీ రుజుమార్గంపై వీరికొరకు మాటువేసి కూర్చుంటాను.

(17) ముందూ, వెనుకా, కుడీ, ఎడమ వైపుల నుండీ వారిని చుట్టుముట్టుతాను. నీవు వారిలో అధికులను కృతజ్ఞులుగా పొందవు."

(18) ఇలా సెలవిచ్చాడు : "వెళ్ళిపో ఇక్కణ్ణుంచి, నీచుడవై, అవమానితుడవై. వారిలో నిన్ను అనుసరించే వారందరితో నిన్ను కలిపి నరకాన్ని నింపుతాను."

(19) ఓ ఆదమ్! నీవూ, నీ భార్యా, ఇద్దరూ స్వర్గంలో నివసించండి. ఎక్కడ ఏది మీ మనస్సు కోరినా దానిని తినండి. కాని ఈ వృక్షం దరిదాపులకు కూడా పోవద్దు. పోతే, దుర్మార్గులలో కలసిపోతారు.”

وَيٰۤاٰدَمُ اسْكُنْ اَنْتَ وَزَوْجُكَ الْجَنَّةَ فَكُلَا مِنْ
حَيْثُ شِئْتُمَا وَلَا تَقْرَبَا هٰذِهِ الشَّجَرَةَ فَتَكُوْنَا
مِنَ الظّٰلِمِيْنَ ﴿19﴾

(20) తరువాత షైతాను వారిని ప్రేరేపించాడు, పరస్పరం గుప్తంగా ఉన్న వారి మర్మాంగాలను వారి ముందు బహిర్గతం చేసేందుకు. వాడు వారితో ఇలా అన్నాడు : “మీ ప్రభువు మిమ్మల్ని ఈ వృక్షం వద్దకు పోవద్దని వారించటానికి కారణం, మీరు దైవదూతలు అయిపోతారనేదే లేదా మీకు శాశ్వత జీవితం లభిస్తుందనేదే.” (21) ఇంకా వాడు ప్రమాణం చేసి వారితో : “నేను మీ నిజమైన శ్రేయోభిలాషిని” అని అన్నాడు. (22) ఈ విధంగా వారిద్దరినీ తన వైపునకు త్రిప్పుకున్నాడు. చివరకు వారు ఆ వృక్షాన్ని రుచిచూడగానే, వారి మర్మాంగాలు వారిముందు ప్రత్యక్షమయ్యాయి. వెంటనే వారు తమ శరీరాలను ఆకులతో కప్పుకోసాగారు. వారి ప్రభువు వారిని పిలిచి ఇలా అన్నాడు : “నేను మిమ్మల్ని ఆ చెట్టువద్దకు పోవద్దని వారించలేదా? షైతాను మీకు బహిరంగ శత్రువని” చెప్పలేదా? (23) వారు ఉభయులూ ఇలా వేడుకున్నారు : “ఓ మా ప్రభూ! మమ్మల్ని మేము అన్యాయం చేసుకున్నాము. నీవు గనక మమ్మల్ని మన్నించకపోతే, కనికరించకపోతే మేము నిశ్చయంగా సర్వనాశనం అయిపోతాము.”

فَوَسْوَسَ لَهُمَا الشَّيْطٰنُ لِيُبْدِيَ لَهُمَا مَا وٗرِيَ
عَنْهُمَا مِنْ سَوْاٰتِهِمَا وَقَالَ مَا نَهٰىكُمَا رَبُّكُمَا
عَنْ هٰذِهِ الشَّجَرَةِ اِلَّاۤ اَنْ تَكُوْنَا مَلَكَيْنِ اَوْ
تَكُوْنَا مِنَ الْخٰلِدِيْنَ ﴿20﴾
وَقَاسَمَهُمَاۤ اِنِّيْ لَكُمَا لَمِنَ النّٰصِحِيْنَ ۙ﴿21﴾
فَدَلّٰىهُمَا بِغُرُوْرٍ ۚ فَلَمَّا ذَاقَا الشَّجَرَةَ بَدَتْ
لَهُمَا سَوْاٰتُهُمَا وَطَفِقَا يَخْصِفٰنِ عَلَيْهِمَا مِنْ
وَّرَقِ الْجَنَّةِ ؕ وَنَادٰىهُمَا رَبُّهُمَاۤ اَلَمْ اَنْهَكُمَا عَنْ
تِلْكُمَا الشَّجَرَةِ وَاَقُلْ لَّكُمَاۤ اِنَّ الشَّيْطٰنَ لَكُمَا
عَدُوٌّ مُّبِيْنٌ ﴿22﴾
قَالَا رَبَّنَا ظَلَمْنَاۤ اَنْفُسَنَا ٚ وَاِنْ لَّمْ تَغْفِرْ لَنَا
وَتَرْحَمْنَا لَنَكُوْنَنَّ مِنَ الْخٰسِرِيْنَ ﴿23﴾

(24) అల్లాహ్ ఇలా అన్నాడు : “దిగిపోండి, మీరు పరస్పరం శత్రువులు. ఒక నిర్ణీత కాలం వరకు మీకు భూమిలోనే నివాసమూ ఉపాధి సదుపాయాలూ ఉంటాయి.” (25) ఇలా అన్నాడు : “మీరు అక్కడే బ్రతకాలి, అక్కడే చావాలి. చివరకు అక్కడి నుంచే వెలికి తీయబడతారు.”

قَالَ اهْبِطُوْا بَعْضُكُمْ لِبَعْضٍ عَدُوٌّ ۚ وَلَكُمْ فِي
الْاَرْضِ مُسْتَقَرٌّ وَّمَتَاعٌ اِلٰى حِيْنٍ ﴿24﴾
قَالَ فِيْهَا تَحْيَوْنَ وَفِيْهَا تَمُوْتُوْنَ وَمِنْهَا
تُخْرَجُوْنَ ۠ ﴿25﴾ 2 ع 15 9

يٰبَنِيْٓ اٰدَمَ قَدْ اَنْزَلْنَا عَلَيْكُمْ لِبَاسًا يُّوَارِيْ
سَوْاٰتِكُمْ وَرِيْشًا ؕ وَلِبَاسُ التَّقْوٰى ۙ ذٰلِكَ
خَيْرٌ ؕ ذٰلِكَ مِنْ اٰيٰتِ اللّٰهِ لَعَلَّهُمْ
يَذَّكَّرُوْنَ ﴿26﴾

يٰبَنِيْٓ اٰدَمَ لَا يَفْتِنَنَّكُمُ الشَّيْطٰنُ كَمَآ اَخْرَجَ
اَبَوَيْكُمْ مِّنَ الْجَنَّةِ يَنْزِعُ عَنْهُمَا لِبَاسَهُمَا
لِيُرِيَهُمَا سَوْاٰتِهِمَا ؕ اِنَّهٗ يَرٰىكُمْ هُوَ وَقَبِيْلُهٗ مِنْ
حَيْثُ لَا تَرَوْنَهُمْ ؕ اِنَّا جَعَلْنَا الشَّيٰطِيْنَ
اَوْلِيَآءَ لِلَّذِيْنَ لَا يُؤْمِنُوْنَ ﴿27﴾

وَاِذَا فَعَلُوْا فَاحِشَةً قَالُوْا وَجَدْنَا عَلَيْهَآ اٰبَآءَنَا
وَاللّٰهُ اَمَرَنَا بِهَا ؕ قُلْ اِنَّ اللّٰهَ لَا يَاْمُرُ بِالْفَحْشَآءِ ؕ
اَتَقُوْلُوْنَ عَلَى اللّٰهِ مَا لَا تَعْلَمُوْنَ ﴿28﴾

قُلْ اَمَرَ رَبِّيْ بِالْقِسْطِ ۗ وَاَقِيْمُوْا وُجُوْهَكُمْ عِنْدَ
كُلِّ مَسْجِدٍ وَّادْعُوْهُ مُخْلِصِيْنَ لَهُ الدِّيْنَ ؕ كَمَا
بَدَاَكُمْ تَعُوْدُوْنَ ؕ ﴿29﴾

فَرِيْقًا هَدٰى وَفَرِيْقًا حَقَّ عَلَيْهِمُ الضَّلٰلَةُ ؕ
اِنَّهُمُ اتَّخَذُوا الشَّيٰطِيْنَ اَوْلِيَآءَ مِنْ دُوْنِ اللّٰهِ
وَيَحْسَبُوْنَ اَنَّهُمْ مُّهْتَدُوْنَ ﴿30﴾

(26) ఓ ఆదము సంతానమా! మేము మీపై దుస్తులను అవతరింపజేశాము. అవి మీ మర్మాంగాలను కప్పుతాయి. మీ అలంకరణకు సాధనంగా ఉంటాయి. అయితే భయభక్తుల దుస్తులే మంచి దుస్తులు. ఇది అల్లాహ్ సూచనలలోని ఒక సూచన. ప్రజలు దీనిద్వారా హితబోధను గ్రహిస్తారని! (27) ఓ ఆదము సంతానమా! షైతాను మీ మాతాపితరులను స్వర్గం నుంచి బహిష్కరింపజేసినట్లు వారి మర్మాంగాలు పరస్పరం బహిర్గతం కావటానికి వారి వస్త్రాలను, వారిపైనుండి తొలగింపచేసినట్లు మళ్ళీ మిమ్మల్ని వాడు ఆపదకు గురిచెయ్యటం అనేది జరగకూడదు. వాడూ, వాడి సహచరులూ, మీరు వారిని చూడలేని ప్రదేశం నుండి మిమ్మల్ని చూస్తారు. మేము ఈ షైతానులను విశ్వసించని వారి కొరకు సంరక్షకులుగా చేశాము. (28) ఏదైనా సిగ్గుమాలిన పని చేసినప్పుడు, వీళ్ళు ఏమంటారంటే, "ఈ పద్ధతినే మా తాత ముత్తాతలు అవలంబిస్తూ ఉండగా మేము చూశాము. ఇలా చెయ్యండి అని అల్లాహ్‌యే మమ్మల్ని ఆదేశించాడు." ఇలా అను : "అశ్లీలమైన పనిని అల్లాహ్ ఎన్నడూ ఆదేశించడు. మీకు తెలియని వాటిని గురించి మీరు అల్లాహ్‌కు అంటగడుతున్నారేమిటి? (29) ఇలా అను : "నా ప్రభువు సత్యాన్ని గురించి ఆదేశించాడు. ఇంకా మీరు ప్రతి ఆరాధనలో మీ ముఖాన్ని సరిగ్గా ఉంచుకోండి, ఆయన్నే వేడుకోండి, ధర్మాన్ని ఆయనకే అంకితం చేస్తూ, ఆయన మిమ్మల్ని పుట్టించిన విధంగానే మళ్ళీ మీరు పుట్టించబడతారు. (30) అల్లాహ్ ఒక వర్గానికి రుజుమార్గం ప్రసాదించాడు, ఇంకో వర్గానికి మార్గభ్రష్టత్వం పట్టుకుంది. ఎందుకంటే, వారు అల్లాహ్‌కు బదులుగా షైతానులను తమ సంరక్షకులుగా చేసుకున్నారు. అయినా వారు "మేము రుజుమార్గంలోనే ఉన్నాము" అనే భావిస్తున్నారు.

https://teluguislam.net/quran/

| | |
|---|---|
| (31) ఓ ఆదము సంతానమా! ప్రతి ప్రార్థనా సమయంలో మీ వస్త్రాలంకరణపట్ల శ్రద్ధ వహించండి. తినండి, త్రాగండి, హద్దులు మీరకండి. అల్లాహ్ హద్దులు మీరే వారిని ప్రేమించడు. (32) ఇలా అను : "అల్లాహ్ తన దాసుల కొరకు ప్రభవింపజేసిన సుందరమైన వస్త్రాలను పరిశుద్ధ వస్తువులను నిషేధించినది ఎవరు? ఇలా అను : ఇవన్నీ ఇహపరాల్లో కేవలం విశ్వాసుల కొరకే, ఈ విధంగా మేము మా సూచనలను జ్ఞానం ఉన్న వారికొరకు విశదపరుస్తున్నాము. | يَٰبَنِىٓ ءَادَمَ خُذُوا۟ زِينَتَكُمْ عِندَ كُلِّ مَسْجِدٍ<br>وَكُلُوا۟ وَٱشْرَبُوا۟ وَلَا تُسْرِفُوٓا۟ ۚ إِنَّهُۥ لَا يُحِبُّ<br>ٱلْمُسْرِفِينَ ﴿31﴾<br>قُلْ مَنْ حَرَّمَ زِينَةَ ٱللَّهِ ٱلَّتِىٓ أَخْرَجَ لِعِبَادِهِۦ<br>وَٱلطَّيِّبَٰتِ مِنَ ٱلرِّزْقِ ۚ قُلْ هِىَ لِلَّذِينَ ءَامَنُوا۟ فِى<br>ٱلْحَيَوٰةِ ٱلدُّنْيَا خَالِصَةً يَوْمَ ٱلْقِيَٰمَةِ ۗ كَذَٰلِكَ<br>نُفَصِّلُ ٱلْءَايَٰتِ لِقَوْمٍ يَعْلَمُونَ ﴿32﴾ |

ع 3 6 10

ఆరాఫ్ సూరా 1 – 30 ఆయత్‌ల వివరణ

వ్యాఖ్యానం : సూరె ఆరాఫ్ మక్కాలో అవతరించబడింది. ఇది ఖుర్ఆన్ సూరాల్లో ఏడవది. ఇందులో 206 వాక్యాలు, 24 రుకూలు గలవు. ఆరాఫ్ అంటే ఎత్తయిన ప్రదేశం లేదా కట్టడము అని అర్థం. 47, 146 వాక్యాల్లో ఆరాఫ్‌లో ఉన్న వారి గురించి ప్రస్తావించబడింది. సూరె అన్ ఆమ్ అవతరించబడినపుడే సూరె ఆరాఫ్ కూడా అవతరించబడింది. అయితే ఏది ముందు అవతరించిందనే విషయం మాత్రం చెప్పలేం. కాని పరిశీలిస్తే మాత్రం రెండు ఒకే సమయంలో అవతరించబడ్డాయని తెలుస్తుంది. సూరె అన్ ఆమ్, సూరె ఆరాఫ్ రెండూ వివరణాత్మకమైన సూరాలు, ఇక్కడ మక్కీ సూరాల అవతరణకు కారణాలను ప్రస్తావించటం తప్పనిసరి అనిపిస్తుంది. మదనీ సూరాలు కొంచెం ప్రయత్నిస్తే వాటి అవతరణా కారణాలు, కాలాలు తెలుసుకోవచ్చును.

ఇంకా చాలా సూరాల వివరాలు అయితే ప్రామాణిక హదీసుల్లో చాలా సులభంగా లభిస్తాయి. కాని మక్కీ సూరాల గురించి మన వద్ద పూర్తి వివరాలు లేవు. తెలిసినా అవి చాలా తక్కువ సంఖ్యలో ఉన్నాయి. ఎందుకంటే ఆ కాలం తేదీలు, దినాలు వివరంగా లిఖించబడి లేవు. అందువల్ల మక్కీ సూరాల గురించి చారిత్రక ఆధారాలకన్నా వాటి కారణాల వైపు సూచనలిచ్చే ఆధారాలను మాత్రమే నమ్మవలసివస్తుంది. వీటి ద్వారానే ఒక వాక్యం గురించైనా లేదా ఒక సూరా గురించైనా మనం ఇది ఫలానా తేదీన లేదా, ఫలానా సందర్భంలో లేదా ఫలానా రోజు అవతరించబడింది అని ఖచ్చితంగా చెప్పలేము. సాధ్యమైనంత వరకు ఒక వైపు మక్కీ సూరాల లోపలి ఆధారాలు, మరొకవైపు ప్రవక్త (స) మక్కి జీవితాన్ని ముందు ఉంచి రెంటిపై విచారించి ఏ సూరాకు ఏ కాలంతో సంబంధం ఉంది? అని నిర్ణయిస్తాము. ఇలాంటి ఆలోచనా విధానాన్ని దృష్టిలో ఉంచుకొని ప్రవక్త (స) మక్కీ జీవితాన్ని గురించి ఆలోచిస్తే ఇస్లాం సందేశం రీత్యా మనకు నాలుగు కాలాలు కనబడతాయి. (1) మొదటి కాలం దైవదౌత్యం నుండి దౌత్య ప్రచారం వరకు, సుమారు మూడు సంవత్సరాలు, ఇందులో సందేశ ప్రచారం రహస్యంగా ప్రత్యేక వ్యక్తులకు చేయడం జరిగేది. ఈ విషయం మక్కాలోని సామాన్యులకు తెలిసేది కాదు. (2) రెండవ కాలం దైవదౌత్య ప్రచారం నుండి అత్యాచారాలు, దుర్మార్గాలు, అల్లర్లు ప్రారంభం వరకు – సుమారు రెండు సంవత్సరాల వరకు ఈ కాలంలో మొదట వ్యతిరేకత మొదలయింది. ఆ తరువాత తిరస్కారంగా రూపుదాల్చింది.

క్రమంగా హేళన, ఎగతాళి, అపోహలు, తిట్లు, అబద్ధపు అభాండాలు, ధిక్కారం, బహిష్కరణ వరకు పరిస్థితి వచ్చింది. చివరికి పేద, అనాథ, బలహీనులైన ముస్లింలు హింసకు గురయ్యారు. (3) మూడవ రకం కష్టాలు

ప్రారంభం (దైవదౌత్యం) నుండి అబూతాలిబ్ మరియు ఖదీజా మరణం వరకు (దైవదౌత్యం 10) సుమారు 5 లేక 6 సంవత్సరాలు, ఇందులో వ్యతిరేకత చాలా తీవ్రరూపం దాల్చింది. చాలామంది ముస్లిములు అవిశ్వాసుల అత్యాచారాలను, దుర్మార్గాలను భరించలేక అబిసీనియా (ఇథియోపియా) వైపు వలసపోయారు. ప్రవక్త (స) మరియు ఆయన కుటుంబ సభ్యులతో, ఇతర ముస్లిములతో వారు సామాజిక, ఆర్థిక సంబంధాలను త్రెంచుకున్నారు. (సంఘ బహిష్కరణకు గురిచేశారు). ప్రవక్త (స) తన అనుచరులతో, స్నేహితులతో కలసి షోబె అబీతాలిబ్‌లో (బంధించి) ఉంచబడ్డారు. (4) నాల్గవ రకం (దైవదౌత్యం) 10 నుండి దైవదౌత్యం 13 వరకు, సుమారు మూడు సంవత్సరాలు. ఇది ప్రవక్త (స), ఆయన అనుచరులకు కఠినమైన కష్టకాలంగా పరిణమించింది. మక్కాలో జీవించటం దుర్భరమైపోయింది. తాయిఫ్ వెళ్ళారు. అక్కడ కూడా రక్షణ లభించలేదు. హజ్ కాలంలో ప్రతి తెగవారితో ఇస్లాం స్వీకరించమని మరియు తనకు సహాయం చేయమని ప్రాధేయపడేవారు. కాని అన్ని వైపుల నుండి తిరస్కారమే ఎదురయింది. ఇటు మక్కా అవిశ్వాసులు ప్రవక్త (స)ని చంపటానికి లేదా బంధించటానికి, లేదా ఆయన్ని బహిష్కరించటానికి కుట్రలు పన్నుతున్నారు. చివరికి అల్లాహ్ దయవలన అన్సార్ల హృదయాలు ఇస్లాం కొరకు తెరుచుకున్నాయి. వారి ఆహ్వానంపై ప్రవక్త (స) మదీనా వలసపోయారు. ప్రతికాలంలో అవతరించబడిన సూరాలు అంశాలరీత్యా, వివరించే పద్ధతి రీత్యా, ఇతర సూరాలకన్నా భిన్నంగా ఉంటాయి. వీటిలో చాలా స్థానాల్లో కొన్ని సూచనలు కారణాలను కాలాలను సూచిస్తాయి. ప్రతి కాలం యొక్క ప్రత్యేకతల ప్రభావం ఆ కాలంలో అవతరించబడిన ఆయత్‌లలో చాలా వరకు కనబడుతుంది. ఈ సూరా ప్రధానాంశం దైవదౌత్యం. వెనుకటి సూరాలో ఏకత్వం గురించి చర్చించబడింది. తిరస్కారులను దైవప్రవక్తకు విధేయులయ్యేటట్లు వారిని వత్తిడికి గురిచేయటమే ఇందలి ప్రధానమైన విషయం.

2వ ఆయత్ : ఈ వాక్యం ద్వారా ప్రవక్త (స)ను నిర్భయంగా తన బాధ్యత నిర్వర్తించమని ప్రోత్సహించటం జరిగింది. ఈ కాలంలో అవిశ్వాసులు వ్యతిరేకతను తమ ప్రధాన లక్ష్యంగా చేసుకున్నారు. అవిశ్వాసులు తమకు సాధ్యమైన అన్ని మార్గాలను అవలంబించటానికి సిద్ధమయ్యారు. ఈ గ్రంథం ద్వారా తీర్పుదినం గురించి వివరంగా తెలుపమని, వాళ్ళు విశ్వసిస్తారు, విశ్వసించరు – ఈ విషయం గురించి మిమ్మల్ని ప్రశ్నించటం జరగదని, మీపై కేవలం సందేశాన్ని అందజేయవలసిన బాధ్యత మాత్రమే ఉందని ప్రవక్త (స)కు తెలుపటం జరిగింది.

4, 5వ వాక్యాల్లో అల్లాహ్‌శిక్ష రాత్రి సమయంలోనూ రావచ్చు, పగటి సమయంలోనూ రావచ్చు. ఏ సమయంలో వచ్చినా దాన్ని ఎవరూ ఆపలేరు, దాన్నుండి ఎవరూ తప్పించుకోలేరు. కేవలం అల్లాహ్ రక్షించిన వారే తప్పించుకోగలరు అని ఇక్కడ ఖురైషులను హెచ్చరించటం జరిగింది. ఎన్నో జాతులపై రాత్రి వేళైనా లేదా పగటి వేళైనా అల్లాహ్ ఎప్పుడు తలచుకుంటే అప్పుడే శిక్షను పంపడం జరిగింది. అవి నాశనం చేయబడ్డాయి. వారిలో ఎవరూ అల్లాహ్‌కు ఎదురుగా నిలబడలేకపోయారు. ఇంకా ప్రతి జాతివారు తమ నేరాన్ని ఒప్పుకుంటూ తమ్ము తాము దైవశిక్షకు గురిచేసుకున్నారు. ఉద్దేశం ఏమిటంటే ఒకవేళ మీరు కూడా ఈ అవతరించబడిన దానిని అనుసరించకపోతే మీ పర్యవసానం కూడా ఇదే అవుతుంది అని హెచ్చరించబడింది. 6వ వాక్యంలో ఉమ్మతీలను "మీ వద్దకు ప్రవక్తలు వచ్చారా? వారు మీకు మా సందేశాన్ని అందించారా?" అని ప్రశ్నించబడుతుంది. అక్కడ వాళ్ళు ఇలా సమాధానమిస్తారు: "ఓ అల్లాహ్! నిస్సందేహంగా నీ ప్రవక్తలు మా వద్దకు వచ్చారు కాని మా జాతకం బాగులేక మేము వారిని అనుసరించలేదు." ఇంకా, ప్రవక్తలను ఇలా ప్రశ్నించటం జరుగుతుంది, "మీరు మా సందేశాన్ని మీ ఉమ్మతీలకు అందజేసారా? వారు దాని పట్ల ఏ విధంగా ప్రవర్తించారు?"

ప్రవక్తలు ఆ ప్రశ్నకు సమాధానం ఇస్తారు. 8, 9 వాక్యాలలో సత్కార్యాలను, దుష్కార్యాలను తూచే విషయాన్ని గురించి తెలుపబడింది. ఇది తీర్పుదినంనాడు జరుగుతుంది. దీన్ని గురించి ఖుర్ఆన్‌లో చాలాచోట్ల పేర్కొనడం

జరిగింది. హదీసుల్లో కూడా చాలా చోట్ల దీని ప్రస్తావన వచ్చింది. దీని అర్థం ఏమిటంటే కర్మలు తూనికలో తూయబడతాయి. ఎవరి సత్కార్యాల పళ్ళెం బరువుగాఉంటుందో వారే సాఫల్యం పొందుతారు. ఎవరి సత్కార్యాల పళ్ళెం తేలికగా ఉంటుందో వారు సాఫల్యం పొందరు. ఈ కార్యాలు ఎలా తూయబడతాయి? ఎందుకంటే ఇవి ఘనపదార్థాలు కావు. వాటికి ఆకారం లేదు, ఈ విషయంలో ఒకరి అభిప్రాయం ఏమిటంటే అల్లాహ్ తీర్పుదినం నాడు వాటికి శారీరక ఆకారం కల్పించి వాటిని తూయడం జరుగుతుంది. రెండవ అభిప్రాయం ఏమిటంటే వారి కర్మలు వ్రాయబడి ఉన్న చిట్టాలు తూయబడతాయి. మూడవ అభిప్రాయం ఏమిటంటే ఆ కర్మలు చేసిన వారినే తూయడం జరుగుతుంది. ఈ అభిప్రాయాలన్నింటికీ సహీ హదీసుల్లో సరైన సాక్ష్యాధారాలూ ఉన్నాయి. అందువల్ల ఇమామ్ ఇబ్నె కసీర్ ఈ మూడూ సాధ్యం కావచ్చు అని అభిప్రాయపడుతున్నారు. ఏది ఏమైనా త్రాసు, పాపపుణ్యాలు తూయబడటం అనేది ఖుర్ఆన్ హదీసుల్లో సత్యమని ధృవీకరించబడింది. దీన్ని తిరస్కరించేవారు దీన్ని గురించి కల్పనలు చేసేవారు మార్గభ్రష్టతకు గురవుతారు. అయితే ఈ ఆధునిక యుగంలో దీన్ని ఎంతమాత్రం తిరస్కరించలేము. ఆకారం, ఘనరూపం, బరువులేని వస్తువులను కూడా తూయటం జరుగుతుంది. 10వ వాక్యంలో అల్లాహ్ తన లెక్కలేని అనుగ్రహాలను గుర్తుచేసి తన దాసులను తన ఆజ్ఞాపాలన చేయాలని, నిషిద్ధాలకు దూరంగా ఉండాలని ఉపదేశించాడు. సృష్టికర్త మానవుల కొరకు భూమిని శాంతి భద్రతల నిలయంగా చేసాడు. దానిపై పర్వతాలను నియమించాడు. నదులను ప్రవహింపజేశాడు. సుందరమైన భవనాలు నిర్మించటం నేర్పాడు. భూమిపై ఉండే వస్తువుల, జంతువుల వినియోగాన్ని ధర్మసమ్మతం చేసాడు. ఆహార పానీయాల ఏర్పాటు చేసాడు. వీటిని అనుభవిస్తూ మానవుడు అల్లాహ్‌కు కృతజ్ఞతలు తెలపాలి. ఇంకా అతన్ని అధికంగా ప్రార్థిస్తూ ఉండాలి. కాని వాస్తవమేమిటంటే, చాలామంది మానవులు చాలా స్వల్పంగా కృతజ్ఞతలు తెలుపుతున్నారు.

11వ వాక్యంలో అల్లాహ్ ఆదమ్ (అ) గౌరవాన్ని ఉన్నత స్థానాన్ని, ప్రత్యేకతలను పేర్కొన్న తరువాత సర్వ మానవాళిని ఇబ్లీసు వారి బద్ధశత్రువు అని హెచ్చరించటం జరిగింది. ఇబ్లీసు ఆదమ్(అ) కాలం నుండే వారి, వారి సంతానం పట్ల ఈర్ష్యా భావం కలిగి ఉన్నాడు. ఇంకా వారిని ఇహపరాల రీత్యా నష్టపరిచే ప్రయత్నం చేస్తున్నాడు. అందువల్ల వాడినుండి తమ్ము తాము కాపాడుకోవడం తప్పనిసరి, వాక్యంలో (ఖలఖ్‌నాకుమ్) అని బహువచనాన్ని ఉపయోగించటం జరిగింది. కాని ఆదమ్(అ)ని ఉద్దేశించి ఉంది. అంటే ఆదమ్ (అ), మానవులందరికీ తండ్రివంటివారు. అల్లాహ్ ఆదమ్ (అ)ని మట్టితో తన చేతులతో సృష్టించి మానవ రూపం ప్రసాదించిన తరువాత ఆయనలో ఆత్మను ఊదాడు. ఆ తరువాత దైవదూతలందరినీ ఆయనకు సాష్టాంగ ప్రణామం చేయమని ఆదేశించాడు. వెంటనే దైవదూతలందరూ సాష్టాంగ ప్రణామం చేసారు. కాని ఇబ్లీసు సాష్టాంగ ప్రణామం చేయడానికి తిరస్కరించాడు. అప్పుడు అల్లాహ్ "నేను సజ్దా చేయమని ఆదేశించినా నిన్ను సజ్దా చేయకుండా ఆపిందెవరు?" అని ప్రశ్నించాడు. అప్పుడు ఇబ్లీసు ఇలా అన్నాడు, "నేను అతనికన్నా గొప్పవాడిని, నన్ను నువ్వు అగ్నితో సృష్టించావు. అగ్ని మట్టికన్నా ఉన్నతమైనది." ఆలోచించవలసిన విషయం ఏమిటంటే, ఇబ్లీసు అగ్ని మరియు మట్టి యొక్క ధర్మాలపై తన దృష్టిని కేంద్రీకరించాడు. అతన్ని అల్లాహ్ సృష్టించాడనీ, ఇంకా అతనిలో ఆత్మను ఊదాడని మరచిపోయాడు. మీరందరూ అతనికి సాష్టాంగ ప్రణామం చేయండి అనే ఆదేశాన్ని తన వృధా కల్పనల ద్వారా తిరస్కరించాడు. ఈవిధంగా దైవకారుణ్యానికి దూరమయ్యాడు.

"అగ్ని మట్టికన్నా గొప్పది" అనే వాడి వాదన కూడా సరైనది కాదు. ఎందుకంటే మట్టిలో నమ్రత, వివేకం, ఆలోచనా మరియు నిలకడ లాంటి స్వభావాలు ఉన్నాయి. మట్టిలో అనేక రకాల మొక్కలు, చెట్లు పండుతాయి. ఇందులో మానవుల, జంతువుల ఆహారం ఉంది. దీనికి విరుద్ధంగా అగ్ని వస్తువులను నాశనం చేస్తుంది. ఇంకా

అందులో ఆగ్రహం, ఆవేశం, వేగం మొదలైన స్వభావాలు ఉన్నాయి. ఈ కారణంగానే ఇబ్లీసు అగ్ని వల్ల మోసపోయాడు. ఆదమ్ (అ) మట్టితో సృష్టించబడినందువల్ల ఆయన అల్లాహ్ ముందు వినయవిధేయతలో ప్రవర్తించాడు. తన అపరాధాన్ని అంగీకరించి మన్నించమని వేడుకున్నాడు.

13వ వాక్యంలో ఇబ్లీసు ఇలా అన్నాడు, "ఓ ప్రభూ! ఆదమ్ మరియు అతని సంతానం సజీవం చేయబడే తీర్పు దినం వరకు నాకు వ్యవధి నివ్వు." అల్లాహ్ వాడికిప్రళయం వరకు గడువు ఇచ్చాడు. సూరతుల్ హిజ్ర్ (37, 38)లో ఇలా ఉంది : "వ ఇలా యౌమిల్ వఖ్తిల్ మఆలూమ్". ఇక్కడ నిర్ణీత సమయం అంటే ప్రళయం అని అర్థం. ఇబ్లీసు ఉద్దేశం ఆదమ్ సంతానంలోని అధికులను మార్గభ్రష్టులుగా చేయుట మాత్రమే. ఈవిధంగా ఆదమ్‌తో ప్రతీకారం తీర్చుకున్నట్లు అవుతుంది. ఆదమ్ వల్లే ఇబ్లీస్ దైవకారుణ్యానికి దూరమయ్యాడు. ఎప్పుడైతే అల్లాహ్ ఇబ్లీస్ కోరికను సరేనన్నాడో గర్వంగా ముందుకు వచ్చి ఇలా అన్నాడు – నీవు నన్ను మార్గభ్రష్టుడ్ని చేసి వేసావు, సరే, నేను మానవులను శాంతంగా బ్రతకనివ్వను. వారిని పీడిస్తాను. వారిని నీ మార్గానికి దూరంచేసివేస్తాను. వారిని అన్ని వైపుల నుండి చుట్టుముడుతాను, సత్కార్యాల నుండి ఆపుతాను, చెడును ఆకర్షణీయంగా చేసి వారి ముందుంచుతాను. దీనివల్ల వారు అహంభావానికి గురవుతారు. వారిలో చాలామంది కృతఘ్నుతకు పాల్పడతారు. నిన్ను ప్రార్థించరు. ఏకత్వం (తౌహీద్)పై నిలకడగా ఉండరు.

దైవలీల చూడండి, ఇబ్లీస్ యొక్క ఈ అనుమానం ఈ వాదన వాస్తవమే అనిపిస్తుంది. చాలామంది మానవులు ఇబ్లీస్‌ను అనుసరించారు. అల్లాహ్ సూరె సబా (20)లో ఇలా ఉపదేశించాడు : "ఇంకా ఇబ్లీసు ఆదమ్ సంతానం పట్ల తన అనుమానాన్ని నిజం చేసి చూపించాడు. విశ్వాసుల్లోని ఒక వర్గం తప్ప అందరూ అతన్ని అనుసరించారు. అందువల్లే అంతిమ దైవప్రవక్త (స) షైతాన్ బారినుండి అన్ని విధాలా అల్లాహ్ శరణు వేడుకుంటూ ఉండేవారు. అహ్మద్, అబూదావూద్, నసాయి, ఇబ్నెమాజా, ఇబ్నె హిబ్బాన్ మొదలైన వారు అబ్దుల్లాహ్ బిన్ ఉమర్ (ర) నుండి ఇలా ఉల్లేఖించారు : "ప్రవక్త (స) ఉదయం, సాయంత్రం ఎప్పుడూ దీన్ని విడిచిపెట్టేవారు కారు. "అల్లాహుమ్మ ఇన్నీ అస్అలుకల్ అఫ్వ వల్ ఆఫియత ఫీ దీని వ దున్యా.... (సహీహ్ అబూదావూద్ : హ.నెం. 5074) లో ప్రవక్త (స) షైతానుల చెడు నుండి అల్లాహ్ శరణు కోరడం జరిగింది.

18వ వాక్యంలో అల్లాహ్ షైతాన్‌ని శపిస్తూ దైవకారుణ్యం నుండి దూరం చేస్తూ మరోసారి "నీవు ఇక్కడ నుండి పరాభవము చెంది, నీచుడవై వెళ్ళిపో." అయితే నువ్వు నీ అనుచరులు దీన్నిమాత్రం గుర్తుంచుకోండి. "వాళ్ళు నిన్ను అనుసరిస్తే నేను మీ అందర్నీ నరకంలో పడవేస్తాను" అని అన్నాడు.

20వ వాక్యంలోని ఆదమ్, హవ్వాల వృత్తాంతం అంతా సూరెబఖరాలో పేర్కొనబడింది. ఖుర్ఆన్ 23 సం.లలో అవతరించబడింది. ఈ కాలంలో చుట్టుప్రక్కల ప్రాంతాలనుండి వివిధ జాతుల వారు వస్తుండేవారు. అందువల్లనే ఖుర్ఆన్‌లో ఒకే సంఘటనను అనేకసార్లు వివిధ రూపాల్లో వివరించడం జరిగింది. వినేవారు దాన్నుండి హితబోధ గ్రహించాలని, అల్లాహ్ ఇబ్లీస్‌ని దైవదూతల వర్గం నుండి బహిష్కరించాడు. ఇంకా ఆదమ్ అతని భార్య హవ్వాల కొరకు స్వర్గంలోని అనుగ్రహాలను, ఫలాలను ధర్మసమ్మతం చేసాడు. కేవలం ఒక్క వృక్షం నుండి తినరాదని వారిని వారించటం జరిగింది. ఇంకా "చూడండి, ఒకవేళ మీరు దీని దరిదాపులకు పోయినా మీపై మీరు అన్యాయం చేసుకున్నవారిలా అయిపోతారు" అని హెచ్చరించటం జరిగింది. షైతాన్ వారిని స్వర్గంలో చూసిన వెంటనే వారిపై అతని ఈర్ష్య కట్టలు త్రెంచుకుంది.

వారిని ఎలాగైనా మోసగించాలని నిర్ణయించుకున్నాడు. దీని ద్వారా వాళ్ళు అనుభవిస్తున్న అనుగ్రహాల నుండి వారు ధరించిన రమణీయమైన దుస్తులను వారు పోగొట్టుకోవాలని కుట్రపన్నాడు. దీనికిగాను షైతాను వారితో

అల్లాహ్‌పై అబద్ధాలు పలుకుతూ “మీ ప్రభువు మిమ్మల్ని ఈ చెట్టు దరిదాపులకు పోకూడదని ఎందుకు వారించాడంటే, ఒకవేళ మీరు దాన్ని తింటే దైవదూతలైపోతారు. లేదా అమరులైపోతారు. మీరు స్వర్గంలో నిరంతరం ఉంటారు” అని అన్నాడు. ఇబ్లీసు తన మాట ధృవీకరణకు అల్లాహ్‌పై ప్రమాణం చేసి నేను మీ శ్రేయోభిలాషిని అని, అందువల్లే ఈ రహస్యాన్ని మీకు చెప్తున్నాను” అని అన్నాడు.

22వ వాక్యంలో షైతాన్ వారిద్దరినీ ఉన్నత స్థానం నుండి నీచ స్థానానికి దిగజార్చాడు. దీన్ని గురించి ఈ విధంగా కూడా వ్యాఖ్యానించటం జరిగింది. “షైతాన్ వారిద్దరినీ పాపకార్యం చేయమని ప్రోత్సహించాడు. వారు షైతాన్ మోసానికి గురై నిషేధించబడిన వృక్షం నుండి తిన్నారు. వెంటనే దైవ అవిధేయతకు తగిన ప్రతిఫలం వారి ముందుకు రానే వచ్చింది. వారి దుస్తులు వారి శరీరాల నుండి అదృశ్యమైనాయి. వారికి వారి మర్మాంగాలు కనబడ్డాయి. వెంటనే వారు ఆకులతో తమ శరీరాలను కప్పుకోసాగారు. అప్పుడు అల్లాహ్ ఆగ్రహిస్తూ ఇలా అన్నాడు : “నేను మిమ్మల్ని ఆ చెట్టు వద్దకు పోవద్దని వారించలేదా? ఇంకా షైతాన్ మీ బద్ధశత్రువని అనలేదా?” అప్పుడు వారిద్దరూ తమ తప్పును ఒప్పుకున్నారు. అల్లాహ్ వారిని తమ పొరపాటు క్షమాపణ కొరకు ఈ దుఆ పఠించమని నేర్పాడు.

కొందరు వ్యాఖ్యానకర్తలు ఆదమ్ (అ)లో అయిదు మంచిగుణాలు ఉండేవని, అవి ఆదమ్ (అ) తన తప్పును అంగీకరించారని, దానిపై పశ్చాత్తాపపడ్డారని, తన్ను తాను నిందించుకున్నారని, వెంటనే క్షమాపణ వేడుకున్నారని, దైవకారుణ్యం నుండి నిరాశ చెందలేదని. అలాగే ఇబ్లీసులో అయిదు చెడుగులు ఉండేవి. వాడు తన తప్పును అంగీకరించలేదు, దానిపై పశ్చాత్తాపపడలేదు, తన్ను తాను నిందించుకోలేదు, తన ప్రభువుకే అభ్యంతరం తెలిపాడు. ఇంకా క్షమాపణ వేడుకోలేదు. దైవ కారుణ్యం నుండి నిరాశ చెందాడు.

24వ వాక్యంలో ఆదమ్ మరియు హవ్వాలను అల్లాహ్ క్షమించాడు. కాని వారు అవిధేయతకు పాల్పడినందుకు స్వర్గంలో చోటు లేదని, ఇబ్లీసు సాష్టాంగ ప్రణామం చేయడాన్ని తిరస్కరించాడని మీరిద్దరూ నిషిద్ధ వృక్షం నుండి తిని అవిధేయతకు పాల్పడ్డారని, అందువల్ల మీ నివాసం భూమి మాత్రమేనని, ప్రపంచం ఉన్నంత వరకు మీకు మీ సంతానానికి మరియు ఇబ్లీసు – వారి సంతానానికి మధ్య శత్రుత్వం ఉంటుందని, మీరందరూ భూమిపైనే ఉంటారని, మరియు ప్రపంచంలో స్వల్ప కాలిక అనుగ్రహాలను చావు వచ్చేవరకు లాభం పొందుతారని, అక్కడే సజీవంగా ఉంటారని, అక్కడే చనిపోతారని, తీర్పుదినం నాడు అక్కడే లేపబడతారని ఆదేశించాడు. హాఫిజ్ ఇబ్నె కసీర్ ఇలా అన్నారు : వ్యాఖ్యానకర్తలు అసత్యమైన ఇస్రాయీలీ ఉల్లేఖనాలను కూడా పేర్కొంటూ ఆదమ్, హవ్వా, ఇబ్లీస్ మొదలైన వారు దిగిన ప్రదేశాలను కూడా సూచించారు. ఒకవేళ వాటిని పేర్కొనడంలో ఏమాత్రం లాభం ఉన్నా, వాటిని అల్లాహ్ తన గ్రంథంలో లేదా ప్రవక్త (స) వివరించేవారే.

26వ వాక్యంలో అల్లాహ్ మానవునికి భూమిపై నివసించటానికి నివాసం ఏర్పాటు చేసాడని, అన్నపానీయాల కొరకు అనేక రకాల వస్తువులను ప్రసాదించాడని, స్వర్గం దుస్తులు కోల్పోయిన తరువాత దుస్తులను ప్రసాదించాడని, దాని ద్వారా మానవుడు శరీరాన్ని కప్పుకుంటాడని ఇంకా అందాన్ని, అలంకరణని సమకూర్చుకుంటాడని ఉంది. వీటన్నిటినీ అనుభవించి కృతజ్ఞుడై అల్లాహ్‌ని విశ్వసించాలి. షిర్క్ మరియు పాపాల నుండి పశ్చాత్తాపపడాలి. రుజుమార్గాన్ని అవలంబించాలి. అందువల్లే అల్లాహ్ దీని తర్వాత దైవభీతి గల దుస్తులు ధరించాలనీ, అంటే విశ్వసించి సత్కార్యాలు చేస్తూ జీవితం గడపాలనీ, ఎల్లప్పుడూ అల్లాహ్‌కు భయపడుతూ గడిపితే చాలా మంచిదని ఆదేశించాడు.

27వ వాక్యంలో అల్లాహ్‌తఆలా మరోసారి మానవులనుద్దేశించి వారిని షైతాన్ చెడు నుండి హెచ్చరించాలనీ, వాడి కుట్రలకు గురికాకుండా కాపాడుకోవాలని ఆదేశించాడు. ఆ తరువాత అల్లాహ్ ఇబ్లీసు గురించి ఈ విధంగా తెలిపాడు, “ఇబ్లీసు మరియు వాడి సైన్యం మిమ్మల్ని చూస్తున్నారు. కాని మీరు మాత్రం వారిని చూడలేరు.” దీని

ఉద్దేశం మానవులను హెచ్చరించటమే. ఎందుకంటే వారికి కనబడని శత్రువు వారికోసం పొంచి ఉన్నాడు. ఇలాంటి శత్రువు చాలా ప్రమాదకరమైనవాడు. ఇలాంటి వారి నుండి రక్షించుకోవటం చాలా కష్టమైన పని. మాలిక్ బిన్ దీనార్ ఇలా అనేవారు, "మీకు కనబడకుండా మిమ్మల్ని చూస్తున్నవాడు బద్ధ శత్రువు అవుతాడు. ఇలాంటి వారిని ఎదుర్కోవడం చాలా కష్టమైన పని. ఎవర్ని అల్లాహ్ రక్షిస్తాడో వారే వీరి అల్లర్ల నుండి రక్షించబడతారు. దీని ఆధారంగా కొందరు షైతాన్‌ని ఎవరూ చూడలేరు అని వాదిస్తారు. కాని సత్యమైన హదీసుల ఆధారంగా మానవుడు షైతాన్‌ని కూడా చూడగలడని రుజువవుతుంది. కొన్ని సమయాల్లో షైతాన్ మానవుణ్ణి చూస్తాడు. కాని మానవుడు షైతాన్‌ని చూడలేడు. దీని తరువాత అల్లాహ్ మరోసారి హెచ్చరిస్తూ అల్లాహ్ అవిశ్వాసులపై షైతానులను నియమిస్తాడని, వారు వారి మనసుల్లో ఉన్న విశ్వాసం వెలుగును హరిస్తారని, ఇంకా వారిని అల్లర్లకు ఉపద్రవాలకు గురిచేస్తారని, వారి కళ్ళకు గంతలు కట్టడం జరుగుతుంది. అప్పుడు వారికి సత్కార్యాల పట్ల భయం, దుష్కార్యాల పట్ల ఆసక్తి అధికమవుతుంది. వాళ్ళు షైతాన్ ప్రాణ స్నేహితుల్లా మారిపోతారు.

28వ వాక్యంలో అరబ్ ముష్రికుల్లో నీచమైన దురాచారం ఒకటి ఉండేది. అది ఏమిటంటే ఖురైషులు తప్ప ఇతర ముష్రికులందరూ (స్త్రీలు, పురుషులు) బైతుల్లాహ్ చుట్టూ నగ్నంగా తవాఫ్ చేసేవారు. అల్లాహ్ దాస్యంలో ఇతరులను భాగస్వాములుగా నిలబెట్టేవారు. ఇంకా ఇతర పాపాలు కూడా చేసేవారు. ఇంకా మా తాతముత్తాతలను ఇలాగే చేస్తూ ఉండగా చూసాము. అల్లాహ్ మాకు ఇలాగే చేయమని ఆజ్ఞాపించాడు. ఒకవేళ అల్లాహ్‌కు మా ఈ పనులు ఇష్టం లేకపోతే మా మనసుల నుండి వాటిపట్ల గల శ్రద్ధ, ఆసక్తులను మాయం చేసేవాడు అని చెప్పేవారు. ముష్రికుల ఈ రెండు సాక్ష్యాలు కూడా సరైనవి కావు. అందువల్ల మొదటి సాక్ష్యం అజ్ఞానులను అనుసరించటం అవుతుంది. జ్ఞానవంతులు ఎన్నడూ, అంధానుసరణకు పాల్పడరు. ఇంకా రెండవది; అల్లాహ్‌పై అబద్ధాలు కల్పించటం, అందువల్లే అల్లాహ్ దీన్ని ఖండిస్తూ అల్లాహ్ ఏనాడూ దుష్కార్యాలను గురించి ఆదేశించడు. ఆయన కేవలం సద్గుణాల గురించి ఆదేశిస్తాడని చెప్పడం జరిగింది. ఈ వాక్యంలో రుజుమార్గాన్ని వదలి తాతముత్తాతలను అనుసరించేవాళ్ళను కఠినంగా హెచ్చరించబడింది. ఎందుకంటే ఇది సత్యవంతుల అనుసరణ కాదు, ఇది అవిశ్వాసుల అనుసరణ అవుతుంది. ఎందుకంటే అవిశ్వాసులు మాత్రమే ఇలా అనేవారు అని ఇమామ్ షౌకానీ (ర) అభిప్రాయపడ్డారు. "నిస్సందేహంగా మేము మా తాతముత్తాతలను ఈ పద్ధతినే అనుసరిస్తూ ఉండగా చూసాము. మేము వారి అడుగుజాడల్లోనే నడుస్తాం." (జుఖ్‌రుఫ్ : 22) ఇంకా "మేము మా తాతముత్తాతలను ఈ పద్ధతినే అనుసరిస్తూ ఉండగా చూసాము. అల్లాహ్ కూడా మమ్మల్ని ఈ మార్గం గురించే ఆదేశించాడు." (అల్ ఆరాఫ్ : 28). అనుసరించేవాడు కూడా మా తాతముత్తాతలు ఈ పద్ధతినే అనుసరించేవారు ఇంకా, అల్లాహ్ దీన్ని గురించే ఆదేశించాడు అనే చెడు ఆలోచన లేకపోతే దాన్ని అనుసరించడు. ఈ చెడుగుణం వల్లనే యూదులు తమ పద్ధతినీ, క్రైస్తవులు తమ పద్ధతిని, బిద్అతీలు తమ కల్పనలను అనుసరిస్తున్నారు. ఇంతకంటే మార్గభ్రష్టత్వం ఏముంటుంది? ఈ అనుచరులు దైవగ్రంథం ప్రవక్త సాంప్రదాయం ఉండగా ఇతరుల మాటలను, ఉద్దేశాలనూ అనుసరిస్తున్నారు.

29వ వాక్యంలో హాఫిజ్ ఇబ్నె కసీర్ "కమా బదాఅకుమ్ తవూదూన్" అనే వాక్యం గురించి అనేక అర్థాలు నిర్వచించారు. చివరగా ఇబ్నె అబ్బాస్ (ర) వ్యాఖ్యానానికి ప్రాధాన్యత ఇవ్వడం జరిగింది. ఎలాగైతే అల్లాహ్ ఆదమ్ సంతానాన్ని విశ్వాసి, అవిశ్వాసిగా సృష్టించాడో, అలాగే. ఇంకోచోట ఇలా ఉంది : "హువల్లజీ ఖలఖకుమ్ ఫమిన్‌కుమ్ కాఫిరన్ వ్వ మిన్‌కుమ్ మూమిన్." – ఆయనే మిమ్మల్ని సృష్టించాడు, మీలో విశ్వాసులూ ఉన్నారు, అవిశ్వాసులూ ఉన్నారు.(అత్తగాబున్). ఇదేవిధంగా తీర్పుదినం నాడు వారిని విశ్వాసులుగా, అవిశ్వాసులుగా లేపుతాడు. ఈ వ్యాఖ్యానాన్ని సమర్థిస్తూ అనేక హదీసులు ఉన్నాయి. వాటి భావం ఏమిటంటే, అల్లాహ్ మానవుణ్ణి ప్రారంభంలోనే స్వర్గవాసి లేదా నరకవాసిగా సృష్టిస్తాడు. అతని జాతకంలో ఉన్నట్లుగానే అతని మరణం సంభవిస్తుంది. అదేవిధంగా తీర్పుదినం

قُلْ إِنَّمَا حَرَّمَ رَبِّيَ الْفَوَاحِشَ مَا ظَهَرَ مِنْهَا وَمَا بَطَنَ وَالْإِثْمَ وَالْبَغْيَ بِغَيْرِ الْحَقِّ وَأَنْ تُشْرِكُوا بِاللَّهِ مَا لَمْ يُنَزِّلْ بِهِ سُلْطَانًا وَأَنْ تَقُولُوا عَلَى اللَّهِ مَا لَا تَعْلَمُونَ ﴿33﴾

وَلِكُلِّ أُمَّةٍ أَجَلٌ ۖ فَإِذَا جَاءَ أَجَلُهُمْ لَا يَسْتَأْخِرُونَ سَاعَةً ۖ وَلَا يَسْتَقْدِمُونَ ﴿34﴾

يَا بَنِي آدَمَ إِمَّا يَأْتِيَنَّكُمْ رُسُلٌ مِنْكُمْ يَقُصُّونَ عَلَيْكُمْ آيَاتِي ۙ فَمَنِ اتَّقَىٰ وَأَصْلَحَ فَلَا خَوْفٌ عَلَيْهِمْ وَلَا هُمْ يَحْزَنُونَ ﴿35﴾

وَالَّذِينَ كَذَّبُوا بِآيَاتِنَا وَاسْتَكْبَرُوا عَنْهَا أُولَٰئِكَ أَصْحَابُ النَّارِ ۖ هُمْ فِيهَا خَالِدُونَ ﴿36﴾

فَمَنْ أَظْلَمُ مِمَّنِ افْتَرَىٰ عَلَى اللَّهِ كَذِبًا أَوْ كَذَّبَ بِآيَاتِهِ ۚ أُولَٰئِكَ يَنَالُهُمْ نَصِيبُهُمْ مِنَ الْكِتَابِ ۖ حَتَّىٰ إِذَا جَاءَتْهُمْ رُسُلُنَا يَتَوَفَّوْنَهُمْ ۙ قَالُوا أَيْنَ مَا كُنْتُمْ تَدْعُونَ مِنْ دُونِ اللَّهِ ۖ قَالُوا ضَلُّوا عَنَّا وَشَهِدُوا عَلَىٰ أَنْفُسِهِمْ أَنَّهُمْ كَانُوا كَافِرِينَ ﴿37﴾

(33) ఇలా అను : “నా ప్రభువు నిషేధించినవి : కేవలం సిగ్గుమాలిన పనులు - అవి బహిర్గతమైనవైనా, గుప్తమైనవైనా. దుష్కార్యాలు, సత్యధిక్కారం, ఎటువంటి ప్రమాణం లేకుండా ఇతరులను అల్లాహ్‌కు సాటి కల్పించుట, మీకు తెలియని విషయాన్ని గురించి మీరు అల్లాహ్‌పై అభాండాలు వేయటం. (34) ప్రతి జాతికి ఒక గడువు నిర్ణయించబడి ఉంది. వారి గడువు పూర్తి అవగానే, ఒక్క గడియ కూడా వెనకా ముందూ అవటం అసంభవం. (35) ఓ ఆదము సంతానమా! గుర్తుంచుకోండి, ఒకవేళ మీవద్దకు మీనుండే నా వాక్యాలను బోధించే ప్రవక్తలు వచ్చినప్పుడు, అవిధేయతకు దూరంగా ఉంటూ తనను తాను సంస్కరించుకునే వానికి భయంకానీ దుఃఖంకానీ కలగదు. (36) మా వాక్యాలను ధిక్కరించి వాటిపట్ల తలబిరుసుతనంగా ప్రదర్శించే వారే నరక వాసులు అవుతారు. వారు అక్కడే శాశ్వతంగా ఉంటారు. (37) అల్లాహ్‌పై అసత్యపు అభాండాలు వేసేవానికంటే లేదా అతని వాక్యాలను తిరస్కరించేవాని కంటే పరమ దుర్మార్గుడెవడు? ఇటువంటి వారు తమ విధివ్రాత ప్రకారం తమ భాగాన్ని పొందుతారు, చివరికి వారి ఆత్మలను తీయుటకు మా దైవదూతలు వచ్చి ఇలా అంటారు, :“మీరు అల్లాహ్‌కు బదులుగా వేడుకునే ఆ ఆరాధ్య దైవాలు ఎక్కడున్నారు?” వారు ఇలా అంటారు : “వారంతా మా నుండి తప్పిపోయారు.” ఇంకా వారు “మేము నిజంగానే సత్యతిరస్కారులం” అని తమకు వ్యతిరేకంగా తామే సాక్ష్యం ఇస్తారు.

నాడు మళ్ళీ సజీవం చేయబడతాడు. కాని బుఖారీ, ముస్లిం హదీసులు ఇలా తెలుపుతున్నాయి : శిశువు తన ప్రకృతి ఆధారంగా జన్మించును. తరువాత వారి తల్లిదండ్రులు అతన్ని యూదుడు లేదా క్రైస్తవునిగా లేదా నాస్తికునిగా చేసివేస్తారు. ఈ వాక్యాలను హదీసులను ఒకచోట చేర్చి అల్లాహ్ మానవులందరినీ ఒకేవిధంగా సృష్టించాడు. ప్రతి మానవునిలో “అల్లాహ్ తప్ప వేరే ఆరాధ్యుడు లేడనే” విషయం దృఢంగా నిలిచి ఉంది. కాని దానికి తోడు మానవుల్లో

https://teluguislam.net/quran/

قَالَ ادْخُلُوْا فِيْٓ اُمَمٍ قَدْ خَلَتْ مِنْ قَبْلِكُمْ مِّنَ
الْجِنِّ وَالْاِنْسِ فِي النَّارِ ؕ كُلَّمَا دَخَلَتْ اُمَّةٌ
لَّعَنَتْ اُخْتَهَا ؕ حَتّٰٓى اِذَا ادَّارَكُوْا فِيْهَا جَمِيْعًا ۙ
قَالَتْ اُخْرٰىهُمْ لِاُوْلٰىهُمْ رَبَّنَا هٰٓؤُلَآءِ اَضَلُّوْنَا
فَاٰتِهِمْ عَذَابًا ضِعْفًا مِّنَ النَّارِ ۬ؕ قَالَ لِكُلٍّ
ضِعْفٌ وَّلٰكِنْ لَّا تَعْلَمُوْنَ ﴿38﴾
وَقَالَتْ اُوْلٰىهُمْ لِاُخْرٰىهُمْ فَمَا كَانَ لَكُمْ
عَلَيْنَا مِنْ فَضْلٍ فَذُوْقُوا الْعَذَابَ بِمَا كُنْتُمْ
تَكْسِبُوْنَ ۧ ﴿39﴾ ع 4 8 11
اِنَّ الَّذِيْنَ كَذَّبُوْا بِاٰيٰتِنَا وَاسْتَكْبَرُوْا عَنْهَا لَا
تُفَتَّحُ لَهُمْ اَبْوَابُ السَّمَآءِ وَلَا يَدْخُلُوْنَ الْجَنَّةَ
حَتّٰى يَلِجَ الْجَمَلُ فِيْ سَمِّ الْخِيَاطِ ؕ وَكَذٰلِكَ نَجْزِي
الْمُجْرِمِيْنَ ﴿40﴾
لَهُمْ مِّنْ جَهَنَّمَ مِهَادٌ وَّمِنْ فَوْقِهِمْ غَوَاشٍ ؕ
وَكَذٰلِكَ نَجْزِي الظّٰلِمِيْنَ ﴿41﴾
وَالَّذِيْنَ اٰمَنُوْا وَعَمِلُوا الصّٰلِحٰتِ لَا نُكَلِّفُ
نَفْسًا اِلَّا وُسْعَهَآ ۙ اُولٰٓئِكَ اَصْحٰبُ الْجَنَّةِ ۚ هُمْ
فِيْهَا خٰلِدُوْنَ ﴿42﴾

(38) అల్లాహ్ ఇలా సెలవిస్తాడు : "మీకు పూర్వం గతించిన జిన్నాతుల, మానవుల వర్గాలు పోయి చేరిన ఆ నరకానికే మీరూ పోండి." ప్రతి వర్గమూ, నరకంలో ప్రవేశించేటప్పుడు తన పూర్వపు వర్గాన్ని శపిస్తుంది. చివరకు వారంతా అక్కడకు చేరినవెంటనే, తరువాత వచ్చిన ప్రతివర్గమూ తన పూర్వపు వర్గాన్ని గురించి ఇలా అంటుంది : "ఓ మా ప్రభూ! మమ్మల్ని మార్గభ్రష్టత్వానికి గురి చేసినవారు వీరే. కనుక వీరికి రెట్టింపు అగ్ని శిక్ష విధించు." ఇలా సమాధానం ఇవ్వబడుతుంది. : ప్రతి ఒక్కరికి రెట్టింపు శిక్షే పడుతుంది. కాని దాన్ని మీరు గ్రహించలేరు." (39) మొదటివర్గం రెండో వర్గంతో ఇలా అంటుంది – "మీరు మాత్రం మాకంటే ఏం బాగున్నారు, మీరు మీ సంపాదనకు ఫలితంగా శిక్షను అనుభవించండి." (40) మా వాక్యాలను తిరస్కరించినవారి కొరకూ వాటిపట్ల అహంకారంగా ప్రవర్తించిన వారికొరకూ ఆకాశద్వారాలు ఎంతమాత్రం తెరువబడవు. సూది రంధ్రంగుండా ఒంటె పోవటం ఎంత అసంభవమో, వారు స్వర్గంలోనికి పోవటం కూడా అంతే అసంభవం. మేము అపరాధులకు ఇటువంటి ప్రతిఫలమే ప్రసాదిస్తాము. (41) నరకమే వారి పాన్పు, నరకమే వారి దుప్పటి అవుతుంది. మేము దుర్మార్గులకు ఇటువంటి ప్రతిఫలమే ప్రసాదిస్తాము. (42) దీనికి భిన్నంగా మా వాక్యాలను విశ్వసించి సత్కార్యాలు చేసేవారు – మేము ప్రతి వ్యక్తికీ అతని శక్తిసామర్థ్యాలకు అనుగుణంగానే బాధ్యతను అప్పగిస్తాము. వారే స్వర్గనివాసులు. అక్కడ వారు శాశ్వతంగా ఉంటారు.

అదృష్టవంతులు, దురదృష్టవంతులు, విశ్వాసులు, అవిశ్వాసులు ఉంటారు. అందువల్లే అల్లాహ్ ఇలా ఆదేశించాడు – "అల్లాహ్ ఒక సమూహానికి రుజుమార్గం చూపాడు. ఇంకో సమూహాన్ని మార్గభ్రష్టులుగా చేసాడు." ఆ తరువాత అల్లాహ్ దానిక్కారణం కూడా తెలిపాడు. ఇలా ఎందుకయ్యిందంటే వాళ్ళు అల్లాహ్‌కు బదులు షైతానులను తమ స్నేహితులుగా, సహచరులుగా చేసుకున్నారు. అయితే తాము సన్మార్గంలోనే ఉన్నామని అనుకునేవారు.

وَنَزَعْنَا مَا فِيْ صُدُوْرِهِمْ مِّنْ غِلٍّ تَجْرِيْ مِنْ
تَحْتِهِمُ الْاَنْهٰرُ ۚ وَقَالُوا الْحَمْدُ لِلّٰهِ الَّذِيْ هَدٰىنَا
لِهٰذَا ۟ وَمَا كُنَّا لِنَهْتَدِيَ لَوْلَاۤ اَنْ هَدٰىنَا اللّٰهُ ۚ
لَقَدْ جَآءَتْ رُسُلُ رَبِّنَا بِالْحَقِّ ؕ وَنُوْدُوْۤا اَنْ
تِلْكُمُ الْجَنَّةُ اُوْرِثْتُمُوْهَا بِمَا كُنْتُمْ
تَعْمَلُوْنَ ﴿43﴾

(43) వారి మనస్సులలో పరస్పరం ఏకాస్త 'కినుక' ఉన్నా దాన్ని మేము తొలగిస్తాము. వారి క్రింద సెలయేరులు ప్రవహిస్తూ ఉంటాయి. వారు ఇలా అంటారు : "మమ్మల్ని ఈ మార్గం చూపిన అల్లాహ్‌కే స్తోత్రాలు. ఆయన మాకు మార్గం చూపి ఉండకపోతే మేము మార్గం పొంది ఉండేవారము కాము. వాస్తవంగా మా ప్రభువు తరఫు నుండి పంపబడిన ప్రవక్తలు సత్యాన్నే తీసుకువచ్చారు." అప్పుడు వారికి దైవవాణి వినబడుతుంది : "మీరు వారసులైన ఈ స్వర్గం మీరు చేస్తూ ఉన్న సత్కార్యాలకు ప్రతిఫలంగా మీకు లభించింది."

وَنَادٰۤى اَصْحٰبُ الْجَنَّةِ اَصْحٰبَ النَّارِ اَنْ قَدْ وَجَدْنَا
مَا وَعَدَنَا رَبُّنَا حَقًّا فَهَلْ وَجَدْتُّمْ مَّا وَعَدَ
رَبُّكُمْ حَقًّا ؕ قَالُوْا نَعَمْ ۚ فَاَذَّنَ مُؤَذِّنٌۢ بَيْنَهُمْ
اَنْ لَّعْنَةُ اللّٰهِ عَلَى الظّٰلِمِيْنَ ۙ ﴿44﴾

(44) స్వర్గవాసులు నరకవాసులను పిలిచి ఇలా అంటారు : "మా ప్రభువు మాకు చేసిన వాగ్దానాలను సత్యమైనవిగా పొందాము. మరి మీరు కూడా మీ ప్రభువు చేసిన వాగ్దానాలను సత్యమైనవిగా పొందారా?" వారు సమాధానంగా, "అవును" అని పలుకుతారు. అప్పుడు ప్రకటించే వాడొకడు వారిమధ్య ఇలా ప్రకటిస్తాడు:

الَّذِيْنَ يَصُدُّوْنَ عَنْ سَبِيْلِ اللّٰهِ وَيَبْغُوْنَهَا
عِوَجًا ۚ وَهُمْ بِالْاٰخِرَةِ كٰفِرُوْنَ ﴿45﴾

(45) "ప్రజలను అల్లాహ్ మార్గం నుండి నిరోధించి, దానిని వక్రీకరించే, పరలోకాన్ని తిరస్కరించే దుర్మార్గులపై అల్లాహ్ శాపం అవతరించుగాక!"

وَبَيْنَهُمَا حِجَابٌ ۚ وَعَلَى الْاَعْرَافِ رِجَالٌ
يَّعْرِفُوْنَ كُلًّاۢ بِسِيْمٰىهُمْ ۚ وَنَادَوْا اَصْحٰبَ الْجَنَّةِ
اَنْ سَلٰمٌ عَلَيْكُمْ ۟ لَمْ يَدْخُلُوْهَا وَهُمْ
يَطْمَعُوْنَ ﴿46﴾

(46) ఇరువర్గాల మధ్య ఒక తెర అడ్డుగా నిలుస్తుంది. ఎత్తైన ప్రదేశాలపై కొంతమంది ప్రజలు ఉంటారు. వారు ప్రతి ఒక్కరినీ వారి చిహ్నాల ద్వారా గుర్తుపడతారు. స్వర్గవాసులను పిలిచి, "మీపై శాంతి కురియుగాక" అని దీవిస్తారు. వారు స్వర్గంలోకి ప్రవేశించనేలేదు. కాని దానిని ఆశిస్తున్నారు.

وَاِذَا صُرِفَتْ اَبْصَارُهُمْ تِلْقَآءَ اَصْحٰبِ النَّارِ ۙ
قَالُوْا رَبَّنَا لَا تَجْعَلْنَا مَعَ الْقَوْمِ الظّٰلِمِيْنَ ﴿47﴾ ع 5 8 12

(47) వారి దృష్టి నరకవాసుల వైపునకు మళ్ళినప్పుడు ఇలా అంటారు : "ఓ మా ప్రభూ! మమ్మల్ని మటుకు ఈ దుర్మార్గులలో చేర్చకు."

وَنَادَىٰٓ أَصۡحَٰبُ ٱلۡأَعۡرَافِ رِجَالٗا يَعۡرِفُونَهُم
بِسِيمَىٰهُمۡ قَالُواْ مَآ أَغۡنَىٰ عَنكُمۡ جَمۡعُكُمۡ وَمَا
كُنتُمۡ تَسۡتَكۡبِرُونَ ﴿48﴾
أَهَٰٓؤُلَآءِ ٱلَّذِينَ أَقۡسَمۡتُمۡ لَا يَنَالُهُمُ ٱللَّهُ
بِرَحۡمَةٍۚ ٱدۡخُلُواْ ٱلۡجَنَّةَ لَا خَوۡفٌ عَلَيۡكُمۡ وَلَآ
أَنتُمۡ تَحۡزَنُونَ ﴿49﴾
وَنَادَىٰٓ أَصۡحَٰبُ ٱلنَّارِ أَصۡحَٰبَ ٱلۡجَنَّةِ أَنۡ أَفِيضُواْ
عَلَيۡنَا مِنَ ٱلۡمَآءِ أَوۡ مِمَّا رَزَقَكُمُ ٱللَّهُۚ قَالُوٓاْ إِنَّ
ٱللَّهَ حَرَّمَهُمَا عَلَى ٱلۡكَٰفِرِينَ ﴿50﴾
ٱلَّذِينَ ٱتَّخَذُواْ دِينَهُمۡ لَهۡوٗا وَلَعِبٗا وَغَرَّتۡهُمُ
ٱلۡحَيَوٰةُ ٱلدُّنۡيَاۚ فَٱلۡيَوۡمَ نَنسَىٰهُمۡ كَمَا نَسُواْ
لِقَآءَ يَوۡمِهِمۡ هَٰذَا وَمَا كَانُواْ بِـَٔايَٰتِنَا
يَجۡحَدُونَ ﴿51﴾

(48) ఎత్తైన ప్రదేశాలపై ఉన్న ఈ ప్రజలు నరకంలో ఉన్న కొందరు వ్యక్తులను వారి చిహ్నాల ద్వారా గుర్తుపట్టి ఇలా అంటారు : “చూశారా మీ అనుచరవర్గాలు గానీ, మీరు గొప్పగా భావించినవి గానీ, మీకు ఏవిధంగానూ పనికిరాలేదుగా! (49) ‘వీరికి అల్లాహ్ తన కారుణ్యాన్ని ఏమాత్రం ప్రసాదించడు’ అని మీరు ప్రమాణాలు చేసి అంటూ ఉండినవారు వీరే కదా. ఈ రోజు ‘స్వర్గంలో ప్రవేశించండి. మీకు భయంగాని దుఃఖంగాని లేదు’ అని వారితో అనటం జరుగుతుంది. (50) నరకవాసులు స్వర్గవాసులతో : “దయచేసి మాపై కొంచెం నీళ్ళు పోయండి, లేదా అల్లాహ్ మీకు ప్రసాదించిన ఆహారంలో నుంచైనా కొంత ఇవ్వండి.” అని మొరపెట్టుకుంటారు. ఇలా సమాధానం వస్తుంది : “నిస్సందేహంగా అల్లాహ్ ఈ రెంటినీ తిరస్కారులకు నిషేధించాడు.” (51) వారు తమ ధర్మాన్ని ఒక ఆటగా, ఒక కాలక్షేపంగా చేసుకున్నారు. ఇంకా వారిని ఇహలోక జీవితం మోసగించింది.” అల్లాహ్ ఇలా సెలవిస్తాడు : “వారు ఈనాటి సమావేశాన్ని మరచినట్లుగానే మా వాక్యాలను తిరస్కరించిన విధంగానే మేమూ ఈనాడు వారిని మరచిపోతాము.”

31 – 51 వాక్యాల వివరణ :

ఆయత్‌ల మధ్య సంబంధం : వెనుకటి వాక్యాల్లో ఆదమ్ వృత్తాంతం, అతనిపైగల అల్లాహ్ అనుగ్రహాల గురించి పేర్కొనబడింది. ఇప్పుడు ఈ వాక్యాల్లో అల్లాహ్ దాసులు మంచి దుస్తులు ధరించాలని, నమాజ్ సమయాలలో పరిశుభ్రమైన వస్త్రాలు ధరించి పరిశుభ్రంగా ఉండాలని ఆదేశించబడింది. ఎందుకంటే అరబ్ ప్రజలు నగ్నంగా కాబతుల్లాహ్ తవాఫ్ చేసేవారు. ఈ వాక్యాల్లో ఇంకా తీర్పుదినం గురించి, పుణ్యాత్ములు స్వర్గంలో ప్రవేశిస్తారని, పాపాత్ములు నరకంలో ప్రవేశిస్తారని తెలుపబడింది.

‘ఆరాఫ్’ అనేది ఒక ప్రదేశం. అక్కడి ప్రజల పాపాలు, పుణ్యాలు సమానంగా ఉంటాయి. తరువాత వారందరినీ అల్లాహ్ కరుణించి స్వర్గంలో పంపించడం జరుగుతుంది.

31వ వాక్యంలో నగ్నంగా “బైతుల్లాహ్” ప్రదక్షిణ చేసే విగ్రహారాధకుల చర్యను ఖండించడం జరిగింది. ఇబ్నె అబ్బాస్ (రజి) ఇలా ఉల్లేఖిస్తున్నారు : “పురుషులు, స్త్రీలు అందరూ నగ్నంగా బైతుల్లాహ్” ప్రదక్షిణ చేసేవారు.

https://teluguislam.net/quran/

పురుషులు పగలు, స్త్రీలు రాత్రి సమయంలో ప్రదక్షిణలు చేసేవారు. (సహీహ్ ముస్లిం – హ.నెం. 5353) అప్పుడు అల్లాహ్ (త) ఈ వాక్యాన్ని అవతరింపజేసాడు. ఖుర్‌ఆన్ మరియు హదీసుల ఆధారంగా నమాజ్‌లో పరిశుభ్రమైన మంచి దుస్తులు ధరించటం ఉన్నతమైనది. ప్రత్యేకించి జుమా రోజు, పండుగ రోజు సువాసనను పరిమళాలను ఉపయోగించుట అలంకరణలో ఒక భాగమే. మిస్వాక్ చేయటం కూడా ఇందులో ఒక భాగమే. ప్రామాణిక హదీసుల ప్రకారం తెల్లనిదుస్తులు ధరించుట ఉత్తమం.

అల్లాహ్ (త) తన దాసులకు తినే, త్రాగే అనుమతి ఇచ్చాడు. ఎందుకంటే ఇవి లేకుండా జీవించటం అసాధ్యం గనుక, అయితే హద్దు మీరి ప్రవర్తించటాన్ని నిషేధించాడు. ఈ వాక్యంలో "ఇస్రాఫ్" అనగా అధర్మ సంపాదన, దుబారా ఖర్చు చేయుట, ఆహారంలో అజాగ్రత్త అని గుర్తించటం జరిగింది. అనవసరంగా ఖర్చు చేయటం అనేది అల్లాహ్ వద్ద చాలా చెడ్డగుణం, ఇది మానవుణ్ణి పేదరికానికి గురిచేస్తుంది. అజాగ్రత్త అనేది రోగాలకు మూలం. ప్రవక్త (స) ఇలా ఉపదేశించారు : "మనిషి తన పొట్టకన్నా మరే పెద్ద కంచం నింపడు. ఆదమ్ కుమారుడికి కొన్ని ముద్దలు చాలు, అతను ఆరోగ్యంగా ఉండటానికి, ఇంకా అధికంగా తినాలంటే, 1/3వ వంతు ఆహారం, 1/3వ వంతు నీళ్ళు, 1/3వ వంతు ఊపిరి పీల్చుకోవడానికి." (ముస్నద్ అహ్మద్, హ.నెం. 132/4). హారూన్ రషీద్ వద్ద ఒక క్రైస్తవ వైద్యుడు ఉండేవాడు. ఒకసారి అతను జైనుల్ ఆబిదీన్ అలీ బిన్ హుసైన్‌తో ఇలా అన్నాడు : "మీ గ్రంథమైన ఖుర్‌ఆన్‌లో వైద్య శాస్త్రానికి సంబంధించిన ఎలాంటి వివరాలు లేవ"ని. అయితే శాస్త్రాలు రెండు రకాలుగా ఉన్నాయి. అవి ధార్మిక శాస్త్రము, వైద్య శాస్త్రము. అప్పుడు జైనుల్ ఆబిదీన్ ఇలా అన్నారు : "అల్లాహ్ తఆలా వైద్య శాస్త్రాన్నంతా సగం వాక్యంలో చేర్చివేసాడు." అప్పుడతను "అది ఏ వాక్యం" అని అడగగా ఇలా అన్నారు : అల్లాహ్ ఆదేశిస్తున్నాడు : "తినండి, త్రాగండి, మితిమీరకండి."

32వ వాక్యంలో తమ మనోకాంక్షల వల్ల ఆహార పదార్థాలను హలాల్, హరామ్‌గా భావించే ముష్రికుల పోకడను ఖండించడం జరిగింది. ఇబ్నె అబ్బాస్ (రజి) ఇలా ఉల్లేఖిస్తున్నారు : "ఖురైష్ ప్రజలు నగ్నంగా తవాఫ్ (ప్రదక్షిణ) చేసేవారు. ఇంకా కేకలు, ఈలలు, చప్పట్లు కొట్టేవారు. (తబ్‌రాని). అప్పుడు ఈ వాక్యం అవతరించబడింది. ముస్లిమ్‌లు మంచి దుస్తులు ధరించాలని ఆదేశించబడింది. ఈ వాక్యంలో "జీనత్" అంటే మానవుడు తన అలంకరణ కొరకు ఉపయోగించే ధర్మసమ్మతమైన మార్గం అని అర్థం. ఇంకా "తఆమ్" అంటే అల్లాహ్ తన దాసుల కొరకు ధర్మసమ్మతం చేసిన ఆహార పదార్థాలు అని అర్థం. ఇబ్నె జరీర్ తబ్‌రీ ఇలా వ్రాస్తున్నారు, "ఒకవేళ ఎవరైనా దూది, పట్టు దుస్తులను వదలి వెంట్రుకలు, ఉన్ని దుస్తులను ధరించడం ప్రారంభిస్తే అతను చాలా పెద్ద పొరపాటు చేసాడు. ఇంకెవరైనా గోధుమలు వదలి కేవలం కూరగాయలు, పప్పు మొదలైన వాటిని తిన్నా సరే – ఇంకా ఎవరయినా కామవాంఛలకు భయపడి మాంసం తినటం పూర్తిగా మానేసినా అతను తప్పు చేసినట్లే.....

34వ వాక్యంలో మానవులందరి చావు, నాశనమయ్యే సమయం నిర్ణయించబడి ఉందని, ఆ సమయం వస్తే దాన్ని ఎవరూ ఆపలేరని విశదపరచబడింది. కొందరిని అల్లాహ్ శిక్షించి మరీ నాశనం చేస్తాడు. కొందరిని విడిచిపెడతాడు. చివరికి వారు సాధారణ చావుకు గురవుతారు. వారి శిక్షను తీర్పు దినానికి వాయిదా వేయబడుతుంది. ఈ వాక్యంలో ప్రపంచంలో అవిశ్వాసులు, అవిధేయులు వారి దుష్కార్యాల వల్ల నాశనం అవుతారని సూచించబడింది.

35వ వాక్యంలో అల్లాహ్ ప్రారంభంలోనే మానవులందరికీ వారి వద్దకు ప్రవక్తలను పంపించడం జరుగుతుందని, వారు ప్రజలకు అల్లాహ్ ఆదేశాలను వినిపిస్తారని, ఎవరు దైవభీతి, రుజుమార్గాన్ని అవలంబించునో తీర్పుదినం నాడు అతనికి ఎలాంటి భయంగానీ, విచారం గానీ ఉండదని, మరెవరు తిరస్కార భావంతో, అహంకారంతో జీవితం గడుపుతారో వారి నివాసస్థలం నరకం అవుతుందని తెలియపర్చబడింది.

37వ వాక్యంలో అల్లాహ్‌కు అబద్ధాలు ఆపాదించేవారి కన్నా, అతని వాక్యాలను తిరస్కరించేవారి కన్నా పరమ

దుర్మార్గులు ఎవరూ లేరని వివరించడం జరిగింది. అయినా ప్రపంచంలో వారి వయస్సు, ఆహారం, సత్కార్యాలు, దుష్కార్యాలు అన్నీ లిఖించబడి ఉన్నాయి. వాటిని తప్పకుండా వారికి ఇవ్వటం జరుగుతుంది. వారి చావు ఆసన్నమయినపుడు దైవదూతలు వారి ఆత్మలను బంధించి నరకం వైపు తీసుకుని వెళ్ళడం జరుగుతుంది. అప్పుడు దైవదూతలు కోపంగా వారితో, "మీరు ప్రార్థించే ఆ ఆరాధ్యులు ఎక్కడున్నారు? వారు ఈనాడు మిమ్మల్ని నరకశిక్ష నుండి ఎందుకు రక్షించరు?" అని అంటారు. అప్పుడు వారు, "వారు మానుండి అదృశ్యమయ్యారు. ఇప్పుడు వారి నుండి మేము నిరాశ చెంది ఉన్నాము. మేము ప్రపంచంలో నిస్సందేహంగా అవిశ్వాసులమే" అని ఒప్పుకుంటారు.

40వ వాక్యంలో తిరస్కారుల కొరకు ఆకాశ ద్వారాలు తెరువబడవని తెలియపర్చబడింది. కొందరు వ్యాఖ్యానకర్తలు ఇలా అభిప్రాయపడుతున్నారు : వారు మరణించిన తరువాత వారి ఆత్మల కొరకు ఆకాశ ద్వారాలు తెరువబడవు అనేది. ఇబ్నె అబ్బాస్ (ర) ఇలా ఉల్లేఖిస్తున్నారు, "వారి ఏ పుణ్యం కూడా ఆకాశం వైపు వెళ్ళదు. ఇంకా వారి ఏ ప్రార్థన కూడా స్వీకరించబడదు. పాపాత్ముని ఆత్మ కొరకు ఆకాశపు ద్వారాలు తెరువబడవని ప్రామాణిక హదీసుల్లో ఉంది. ఆ తరువాత అల్లాహ్ "ఏవిధంగా ఒంటె సూది రంధ్రంలో నుండి రావడం అసంభవమో అదేవిధంగా తిరస్కారి స్వర్గంలో ప్రవేశించడం కూడా అసంభవమే" అని ఉపదేశించాడు.

42వ వాక్యంలో అల్లాహ్ (త) ఖుర్ఆన్‌లో సాధారణంగా నరకం, నరకవాసుల గురించి ప్రస్తావించిన తరువాత స్వర్గం మరియు స్వర్గవాసుల గురించి ప్రస్తావించటం జరుగుతుంది. అయితే దీనికి వ్యతిరేకంగా కూడా జరుగుతుంది. ఇక్కడ కూడా నరకవాసుల తరువాత స్వర్గవాసుల ప్రస్తావన వచ్చింది. "ఏ వ్యక్తిపై కూడా మేము శక్తికి మించిన భారం వేయము." ఈ వాక్యం ద్వారా అల్లాహ్‌ను విశ్వసించటం జీవితంలో సత్కార్యాలు చేయడం కష్టం కాదని, ఎందుకంటే అల్లాహ్ వ్యవస్థ దాసులను వారి శక్తికి మించి ఆదేశించదు అని పేర్కొన్నాడు.

43వ వాక్యంలో స్వర్గం అనుగ్రహాల్లో ఒక అనుగ్రహం ఏమిటంటే, అల్లాహ్ స్వర్గవాసుల మనసుల నుండి కాపట్యం, ఈర్ష్య, కినుక మొదలైన చెడు గుణాలను తీసివేస్తాడు. అక్కడ స్వర్గవాసులకు పరిపూర్ణ అనుగ్రహాలు ప్రసాదించబడతాయి. స్వర్గవాసులు అల్లాహ్‌కు కృతజ్ఞతలు తెలుపుతూ ఇలా అంటారు, "ఓ అల్లాహ్! నువ్వు మమ్మల్ని అనుగ్రహించావు. మమ్మల్ని విశ్వసించే, సత్కార్యాలు చేసే భాగ్యాన్ని ప్రసాదించావు. ఈ కారణంగా మేము ఈనాడు స్వర్గంలో సుఖాలు అనుభవిస్తున్నాము." మీరాస్" అనే పదం అర్థం ఏమిటంటే, స్వర్గం సత్కార్యాల వల్ల లభించదని, ఏ విధంగా వారసత్వం ఎటువంటి శ్రమలేకుండా కేవలం బంధుత్వం వల్ల లభిస్తుందో స్వర్గం కూడా అదేవిధంగా లభిస్తుందని వివరించబడింది. ఒక ప్రామాణిక హదీసులో కూడా ఇలా ఉల్లేఖించబడింది. (సహీహ్ బుఖారీ : హ.నెం. 5983). ప్రవక్త (స) ఇలా అన్నారు : "ఏ వ్యక్తి అతని సత్కార్యాల వల్ల స్వర్గంలో ప్రవేశించడు."

ఈ ఆయత్‌ను సమర్థిస్తూ ముస్లిమ్‌లో అబూ సయీద్ ఖుద్రీ (రజి), అబూ హురైరా (రజి) ఇలా ఉల్లేఖించారు: "ప్రవక్త(స) ఇలా ఉపదేశించారు – "స్వర్గవాసులు స్వర్గంలో ప్రవేశించిన తరువాత ఒక ప్రకటించేవాడు, "నిస్సందేహంగా మీరు సజీవంగా ఉంటారని, చావు రాదని, ఆరోగ్యంగా ఉంటారనీ, యవ్వనంలో ఉంటారనీ ముసలితనం రాదని, సుఖాలను అనుభవిస్తూ ఉంటారని, ఎన్నడూ కష్టాలకు గురికార"ని ప్రకటిస్తాడు. ఆ తరువాత ఇలా అన్నారు – "ఇదే అల్లాహ్ వాక్కు "వనూదవ్‌న తలకుముల్ జన్నత" (సహీహ్ ముస్లిం – హ.నెం. 5069).

44వ వాక్యంలో స్వర్గవాసులు స్వర్గంలో, నరకవాసులు నరకంలో ప్రవేశించిన తరువాత స్వర్గవాసులు నరకవాసులతో ఎగతాళిగా ఇలా అంటారు, హాఫిజ్ ఇబ్నె కసీర్ ఇలా వ్రాస్తున్నారు, "ప్రవక్త (స) బద్ర్ మైదానంలో అవిశ్వాసుల శవాలనుద్దేశించి ఇలా అన్నారు, ఒక్కొక్కరి పేరు పిలుస్తూ, "మీ ప్రభువు మీతో చేసిన వాగ్దానం మీకు లభించింది. నా ప్రభువు నాతో చేసిన వాగ్దానం నాకు లభించింది. అప్పుడు ఉమర్ (రజి) ఆశ్చర్యం వ్యక్తం చేసారు. అప్పుడు ఆయన (స) ఇలా అన్నారు, "అల్లాహ్ సాక్షి! వారు మీకన్నా బాగా వింటున్నారు. కాని వారు సమాధానం

ఇవ్వలేరు. ఆ తరువాత వారిని అధికంగా శిక్షించటానికి అల్లాహ్ తరఫు నుండి ఒక దైవదూత తమను, ఇతరులను అల్లాహ్ మార్గం నుండి నిరోధించే, కల్పనలు చేసే, తీర్పుదినాన్ని తిరస్కరించే దుర్మార్గులపై అల్లాహ్ శాపం అవతరించుగాక!" అని ప్రకటిస్తాడు. (సహీహ్ బుఖారీ : హ.నెం.3679).

46వ వాక్యంలో స్వర్గనరకాల మధ్య ఒక గోడ ఉందని దాన్ని ఖుర్ఆన్ 'ఆరాఫ్'గా పేర్కొందని, దాని లోపలివైపు దైవకారుణ్యం, స్వర్గం ఉంటుందని, వెలుపలి వైపు నరకం, దాని శిక్ష ఉంటుందని, ఆ గోడనే ఆరాఫ్ అంటారని దాని అర్థం ఎత్తైన ప్రదేశం అని, ఆరాఫ్ అంటే స్వర్గనరకాల మధ్య గోడపై ఎత్తైన భాగం అని అర్థం. ఆరాఫ్ వాసుల గురించి వ్యాఖ్యానకర్తలు, సహాబా తాబియీన్‌ల అభిప్రాయాలను ఇక్కడ పొందుపరిచారు. ఒక అభిప్రాయం ఏమిటంటే, అక్కడ ఉన్నవారి సత్కార్యాలూ, దుష్కార్యాలూ రెండూ సమానంగా ఉంటాయి. ఇబ్నె మస్ఊద్ హుజైఫా బిన్ యమాన్, ఇబ్నె అబ్బాస్‌లు (ర.అ) దీన్నే సమర్థిస్తున్నారు. కొన్ని హదీసులు దీన్ని సమర్థిస్తున్నాయి. విశ్వాసుల్లో ఉన్నతమైన వారు ఉంటారని ఒక అభిప్రాయం. అమరవీరులని ఒక అభిప్రాయం. ప్రవక్తలని, ఒక అభిప్రాయం. భూలోకంలో బాధితులు అని ఒక అభిప్రాయం. వీళ్ళు స్వర్గవాసులను, నరకవాసులను వారి చిహ్నాల ద్వారా గుర్తిస్తారు. వీరు స్వర్గశుభవార్త ఇవ్వబడిన, ఇంకా స్వర్గంలో ప్రవేశించని వారికి సలామ్ చేస్తారు. నరకం వైపు చూసి ప్రపంచంలో తిరస్కారులై, అల్లాహ్‌కు సాటి కల్పిస్తూ అహంకారంగా ఉన్నవారిని గుర్తుపట్టి భయపడుతూ నరకం నుండి అల్లాహ్‌ను శరణు వేడుకుంటూ ఇలా ప్రార్థిస్తారు : "ఓ మా ప్రభూ! మమ్మల్ని దుర్మార్గులతో పాటు నరకంలో పడవేయకు."

48వ వాక్యంలో ఆరాఫ్ వాళ్ళ అవిశ్వాసుల, తిరస్కారుల నాయకులను పిలిచి ఇలా అంటారు, "ఎక్కడుంది మీ వర్గం? మీ కుటుంబం, మీ వంశం, మీ అహంకారం ఎక్కడుంది?" మరల స్వర్గం వైపు చూస్తారు. అక్కడ అవిశ్వాసులు నీచులుగా భావించిన బలహీనులను చూస్తారు. వారినుద్దేశించి, "ఇప్పుడు మీరు స్వర్గంలో ప్రవేశించండి, ఎల్లప్పుడు అక్కడే ఉండండి. మీకు ఎలాంటి భయంకాని దుఃఖంగానీ ఉండదు" అని అంటారు.

50వ వాక్యంలో నరకవాసుల అత్యంత నీచమైన అవమానకరమైన దుస్థితి వివరించబడింది. ప్రపంచంలోనైతే వీళ్ళు ముస్లిములను నీచులుగా చిన్న చూపు చూసేవారు. అల్లాహ్ మమ్మల్ని వదలి వీరిని అనుగ్రహిస్తాడా! అని అనేవారు. కాని ఇప్పుడు పరిస్థితి ఎలాగుందంటే తమ నీచ పరిస్థితిలో స్వర్గవాసులను పిలుస్తారు. వినయ విధేయతలతో ఇలా అంటారు : కొద్దిగా మాకు నీళ్ళు ఇవ్వండి. ఇంకా అల్లాహ్ మీకు ప్రసాదించిన ఆహారం నుండి కొంచెం మాకు ఇవ్వండి. అప్పుడు స్వర్గవాసులు "అల్లాహ్ ఈ రెంటినీ నరకవాసులపై నిషేధించాడు" అని సమాధానం ఇస్తారు. వీళ్ళు అల్లాహ్ ధర్మాన్ని ఆటవస్తువుగా, హేళనగా చేసుకున్నారు. ప్రాపంచిక సౌందర్యంలో ఇరుక్కుపోయారు. తీర్పుదినాన్ని మరచిపోయారు.

ఆ తరువాత అల్లాహ్ ప్రపంచంలో వాళ్ళు మమ్మల్ని మరచిపోయినట్లుగానే ఈనాడు మేము వారిని మరచిపోతాము. వారిని నరకంలో నిత్యం ఉండటానికి వదలివేద్దాము అంటాడు. తిర్మిజిలో అబూ సయీద్, అబూ హురైరా ఇలా ఉల్లేఖిస్తున్నారు : ప్రవక్త (స) ఇలా ఉపదేశించారు : "తీర్పుదినం నాడు ఒక వ్యక్తిని రప్పించడం జరుగుతుంది. అల్లాహ్ అతనితో నేను మీకు చెవులు, కళ్ళు, ధనం, సంతానం ఇవ్వలేదా? నేను మీ కొరకు జంతువులు, పొలాలూ, సిద్ధం చేయలేదా? నేను మీకు అధికారం, పెద్దరికం ప్రసాదించలేదా? తీర్పుదినం రానున్నదని మీరు భావించలేదా? అని అడుగుతాడు. ఆ వ్యక్తి సమాధానంగా, "లేదు" అని అంటాడు. అప్పుడు అల్లాహ్ ఇలా అంటాడు, "మీరు ప్రపంచంలో నన్నెలా విస్మరించారో, నేనూ అలాగే ఈనాడు మిమ్మల్ని విస్మరించాను. " (సహీహ్ ముస్లిం – హ.నెం. 5270)

وَلَقَدْ جِئْنٰهُمْ بِكِتٰبٍ فَصَّلْنٰهُ عَلٰى عِلْمٍ هُدًى
وَّرَحْمَةً لِّقَوْمٍ يُّؤْمِنُوْنَ ﴿52﴾

(52) మేము ఈ ప్రజల వద్దకు ఒక గ్రంథాన్ని తీసుకునివచ్చాము. దానిని మేము జ్ఞానం ఆధారంగా స్పష్టంగా చేశాము. అది విశ్వాసులకు మార్గదర్శకత్వం, కారుణ్యం.

هَلْ يَنْظُرُوْنَ اِلَّا تَاْوِيْلَهٗ ؕ يَوْمَ يَاْتِيْ تَاْوِيْلُهٗ
يَقُوْلُ الَّذِيْنَ نَسُوْهُ مِنْ قَبْلُ قَدْ جَآءَتْ رُسُلُ
رَبِّنَا بِالْحَقِّ ۚ فَهَلْ لَّنَا مِنْ شُفَعَآءَ فَيَشْفَعُوْا
لَنَآ اَوْ نُرَدُّ فَنَعْمَلَ غَيْرَ الَّذِيْ كُنَّا نَعْمَلُ ؕ قَدْ
خَسِرُوْٓا اَنْفُسَهُمْ وَضَلَّ عَنْهُمْ مَّا كَانُوْا
يَفْتَرُوْنَ ۧ ﴿53﴾ ع 6 6 13

(53) వీరు ఈ గ్రంథం తెలిపే ముగింపు కోసం కాక మరే విషయం కొరకు నిరీక్షిస్తున్నారు? ఆ పర్యవసానం వచ్చే రోజున దానిని నిర్లక్ష్యం చేసస్తూ ఉన్నవారే ఇలా అంటారు : “యదార్థంగా మా ప్రభువు పంపిన ప్రవక్తలు సత్యం తీసుకుని వచ్చారు. సిఫారసుదారులెవరైనా మా కొరకు సిఫారసు చెయ్యటానికి లభిస్తారా? లేదా మేము మళ్ళీ తిరిగి పంపబడతామా? పూర్వం చేసిన దానికి బదులు, మరో పని చేయటానికి?” వారు తమ్ము తాము నష్టానికి గురిచేసుకున్నారు. వారు సృష్టించినవన్నీ వారి నుండే తప్పుకున్నాయి.

اِنَّ رَبَّكُمُ اللّٰهُ الَّذِيْ خَلَقَ السَّمٰوٰتِ وَالْاَرْضَ
فِيْ سِتَّةِ اَيَّامٍ ثُمَّ اسْتَوٰى عَلَى الْعَرْشِ ۟ يُغْشِي
الَّيْلَ النَّهَارَ يَطْلُبُهٗ حَثِيْثًا ۙ وَّالشَّمْسَ
وَالْقَمَرَ وَالنُّجُوْمَ مُسَخَّرٰتٍ بِاَمْرِهٖ ؕ اَلَا لَهُ
الْخَلْقُ وَالْاَمْرُ ؕ تَبٰرَكَ اللّٰهُ رَبُّ الْعٰلَمِيْنَ ﴿54﴾
اُدْعُوْا رَبَّكُمْ تَضَرُّعًا وَّخُفْيَةً ؕ اِنَّهٗ لَا يُحِبُّ
الْمُعْتَدِيْنَ ۚ ﴿55﴾

(54) నిస్సందేహంగా మీ ప్రభువు అల్లాహ్‌యే. ఆయనే ఆకాశాలనూ, భూమినీ ఆరుదినాలలో సృష్టించాడు. తరువాత తన సింహాసనాన్ని అలంకరించాడు. రాత్రిని పగటిపై కప్పివేస్తాడు. పగలు రాత్రి వెంట పరుగులు తీస్తుంది. ఇంకా సూర్యుడు, చంద్రుడు, నక్షత్రాలు ఆయన ఆజ్ఞకు కట్టుబడి ఉండేవిధంగా సృష్టించాడు. గుర్తుంచు కోండి, సృష్టి, ఆధిపత్యమూ ఆయనవే. అనంతమైన శుభాలు కలవాడు. అల్లాహ్ సకల లోకాలకు ప్రభువు. (55) మీ ప్రభువును విలపిస్తూనూ, గోప్యంగానూ వేడుకోండి. నిశ్చయంగా ఆయన హద్దుమీరి ప్రవర్తించేవారిని ప్రేమించడు.

وَلَا تُفْسِدُوْا فِي الْاَرْضِ بَعْدَ اِصْلَاحِهَا وَادْعُوْهُ
خَوْفًا وَّطَمَعًا ؕ اِنَّ رَحْمَتَ اللّٰهِ قَرِيْبٌ مِّنَ
الْمُحْسِنِيْنَ ﴿56﴾

(56) భూమిపై సంస్కరణ జరిగిన తరువాత, దానిపై కల్లోలాన్ని సృష్టించకండి. భయపడుతూ, ఆశ పడుతూ ఆయన్ని వేడుకోండి. నిశ్చయంగా అల్లాహ్ కారుణ్యం పుణ్యాత్ములకు సమీపంగానే ఉంది.

وَهُوَالَّذِىْ يُرْسِلُ الرِّيٰحَ بُشْرًاۢ بَيْنَ يَدَىْ
رَحْمَتِهٖ ؕ حَتّٰۤى اِذَاۤ اَقَلَّتْ سَحَابًا ثِقَالًا سُقْنٰهُ
لِبَلَدٍ مَّيِّتٍ فَاَنْزَلْنَا بِهِ الْمَآءَ فَاَخْرَجْنَا بِهٖ مِنْ
كُلِّ الثَّمَرٰتِ ؕ كَذٰلِكَ نُخْرِجُ الْمَوْتٰى لَعَلَّكُمْ
تَذَكَّرُوْنَ ﴿57﴾
وَالْبَلَدُ الطَّيِّبُ يَخْرُجُ نَبَاتُهٗ بِاِذْنِ رَبِّهٖ ۚ
وَالَّذِىْ خَبُثَ لَا يَخْرُجُ اِلَّا نَكِدًا ؕ كَذٰلِكَ
نُصَرِّفُ الْاٰيٰتِ لِقَوْمٍ يَّشْكُرُوْنَ ﴿58﴾ ع 7 5 14
لَقَدْ اَرْسَلْنَا نُوْحًا اِلٰى قَوْمِهٖ فَقَالَ يٰقَوْمِ
اعْبُدُوا اللّٰهَ مَا لَكُمْ مِّنْ اِلٰهٍ غَيْرُهٗ ؕ اِنِّىْۤ اَخَافُ
عَلَيْكُمْ عَذَابَ يَوْمٍ عَظِيْمٍ ﴿59﴾
قَالَ الْمَلَاُ مِنْ قَوْمِهٖۤ اِنَّا لَنَرٰكَ فِىْ ضَلٰلٍ
مُّبِيْنٍ ﴿60﴾
قَالَ يٰقَوْمِ لَيْسَ بِىْ ضَلٰلَةٌ وَّلٰكِنِّىْ رَسُوْلٌ مِّنْ
رَّبِّ الْعٰلَمِيْنَ ﴿61﴾
اُبَلِّغُكُمْ رِسٰلٰتِ رَبِّىْ وَاَنْصَحُ لَكُمْ وَاَعْلَمُ مِنَ
اللّٰهِ مَا لَا تَعْلَمُوْنَ ﴿62﴾
اَوَعَجِبْتُمْ اَنْ جَآءَكُمْ ذِكْرٌ مِّنْ رَّبِّكُمْ عَلٰى
رَجُلٍ مِّنْكُمْ لِيُنْذِرَكُمْ وَلِتَتَّقُوْا وَلَعَلَّكُمْ
تُرْحَمُوْنَ ﴿63﴾

(57) తన కారుణ్యానికి ముందుగా శుభవార్తలను మోసుకువచ్చే వాయువులను పంపేది అల్లాహ్‌యే. తరువాత అవి నీటితో నిండిన మేఘాలను ఎత్తుకునిపోయి వాటిని నిర్జీవంగా పడివున్న ప్రదేశం వైపునకు కదిలిస్తాడు. అక్కడ వర్షం కురిపించి రకరకాల పండ్లను వెలికి తీస్తాడు. ఇదేవిధంగా మేము మృతులను నిర్జీవ స్థితినుండి సజీవం జేస్తాము, మీరు హితబోధ గ్రహించాలనీ. (58) మంచి నేల తన ప్రభువు ఆదేశానుసారం పుష్కలంగా పంటనిస్తుంది. చెడ్డ నేలలో నాసిరకం పంట తప్ప మరేమీ పండదు. కృతజ్ఞతలు తెలుపుకునే వారికొరకు ఈ విధంగా మేము సూచనలను వివరిస్తూ ఉంటాము. (59) మేము నూహ్‌ను అతని జాతివద్దకు పంపాము. అతను ఇలా అన్నాడు : “ఓ నా జాతి ప్రజలారా! అల్లాహ్‌నే ఆరాధించండి. ఆయన తప్ప మీకు మరొక దేవుడు లేడు. మీ విషయంలో ఒక భయంకర దినం నాటి శిక్షను గురించి నేను ఆందోళన చెందుతున్నాను.” (60) ఆయన జాతి నాయకులు ఇలా అన్నారు : “నీవు స్పష్టంగా వక్రమార్గానికి గురిఅయినట్లు మేము చూస్తున్నాం.” (61) నూహ్ ఇలా అన్నాడు : “నా జాతి ప్రజలారా! నేను ఏ వక్రమార్గానికీ గురికాలేదు. నిస్సందేహంగా నేను సర్వ లోక ప్రభువునకు ప్రవక్తను. (62) నా ప్రభువు సందేశాలను మీకు అందజేస్తున్నాను. నేను మీ శ్రేయోభిలాషిని. మీకు తెలియని విషయాలు నాకు అల్లాహ్ తరపు నుండి తెలుసు. (63) మీకు ఆశ్చర్యంగా ఉందా, మీ వద్దకు స్వయంగా మీ జాతికి చెందిన ఒక మనిషి ద్వారా మీ ప్రభువు జ్ఞాపిక వచ్చిందని – మిమ్మల్ని హెచ్చరించటానికి, దైవభీతిపరులుగా ఉండడానికి, మీపై దయచూపటానికి?”

(64) కాని వారు ఆయనను తిరస్కరించారు. చివరకు మేము అతన్నీ, అతని అనుచరులనూ ఒక నావ ద్వారా విముక్తి ప్రసాదించాము. మా వాక్యాలను తిరస్కరించిన వారందరినీ మేము ముంచివేశాము. నిస్సందేహంగా వారు అంధులుగానే ఉండేవారు. (65) మరియు ఆద్ జాతివద్దకు మేము వారి సోదరుడు హూద్‌ను పంపాము. అతను ఇలా అన్నాడు : "ఓ నా జాతి ప్రజలారా! అల్లాహ్‌నే ఆరాధించండి. ఆయన తప్ప మీకు మరో ఆరాధ్యుడు లేడు. మీరు దైవభీతిని అవలంబించరా?" (66) తిరస్కరించిన అతని జాతి నాయకులు ఇలా సమాధానం చెప్పారు : "మేము నిన్ను బుద్ధిహీనునిగా భావిస్తున్నాము. ఇంకా నువ్వు అసత్యం పలికేవాడివని మాకు అనుమానంగా ఉంది." (67) అతను ఇలా అన్నాడు : "నా జాతి ప్రజలారా! నేను బుద్ధిహీనుణ్ని మాత్రం కాను. నేను సమస్త లోకాల ప్రభువునకు ప్రవక్తను. (68) మీకు నా ప్రభువు సందేశాలను అందజేస్తున్నాను. నేను మీ నమ్మదగిన శ్రేయోభిలాషిని. (69) మీ వద్దకు మిమ్మల్ని హెచ్చరించటానికి స్వయంగా మీ జాతికి చెందిన ఒక వ్యక్తి వద్దకు మీ ప్రభువు జ్ఞాపిక వచ్చిందని ఆశ్చర్యంగా ఉందా? గుర్తుంచుకోండి! మీ ప్రభువు నూహ్ జాతి తరువాత మిమ్మల్ని వారసులుగా చేశాడు. మీకు బలాన్ని ప్రసాదించాడు. కనుక అల్లాహ్ అనుగ్రహాలను గుర్తుంచుకోండి. మీరు సాఫల్య భాగ్యం పొందవచ్చు." (70) వారు ఇలా సమాధానం ఇచ్చారు : "మేము ఒక్క అల్లాహ్‌నే ఆరాధించాలనీ, మా తాత ముత్తాతలు ఆరాధిస్తూ వచ్చిన వాటిని విసర్జించాలనీ నీవు మా వద్దకు వచ్చావా? సరే నీవు సత్యవంతుడివే అయితే నీవు మమ్మల్ని హెచ్చరిస్తూ ఉన్న ఆ శిక్షను తీసుకురా."

فَكَذَّبُوْهُ فَاَنْجَيْنٰهُ وَالَّذِيْنَ مَعَهٗ فِى الْفُلْكِ
وَاَغْرَقْنَا الَّذِيْنَ كَذَّبُوْا بِاٰيٰتِنَا ؕ اِنَّهُمْ كَانُوْا
قَوْمًا عَمِيْنَ ۧ ﴿64﴾ ع 8 6 15
وَاِلٰى عَادٍ اَخَاهُمْ هُوْدًا ؕ قَالَ يٰقَوْمِ اعْبُدُوا
اللّٰهَ مَا لَكُمْ مِّنْ اِلٰهٍ غَيْرُهٗ ؕ اَفَلَا تَتَّقُوْنَ ﴿65﴾
قَالَ الْمَلَاُ الَّذِيْنَ كَفَرُوْا مِنْ قَوْمِهٖۤ اِنَّا لَنَرٰىكَ
فِىْ سَفَاهَةٍ وَّاِنَّا لَنَظُنُّكَ مِنَ الْكٰذِبِيْنَ ﴿66﴾
قَالَ يٰقَوْمِ لَيْسَ بِىْ سَفَاهَةٌ وَّلٰكِنِّىْ رَسُوْلٌ مِّنْ
رَّبِّ الْعٰلَمِيْنَ ﴿67﴾
اُبَلِّغُكُمْ رِسٰلٰتِ رَبِّىْ وَاَنَا لَكُمْ نَاصِحٌ اَمِيْنٌ ﴿68﴾
اَوَعَجِبْتُمْ اَنْ جَآءَكُمْ ذِكْرٌ مِّنْ رَّبِّكُمْ عَلٰى
رَجُلٍ مِّنْكُمْ لِيُنْذِرَكُمْ ؕ وَاذْكُرُوْۤا اِذْ
جَعَلَكُمْ خُلَفَآءَ مِنْۢ بَعْدِ قَوْمِ نُوْحٍ وَّزَادَكُمْ
فِى الْخَلْقِ بَصْۜطَةً ۚ فَاذْكُرُوْۤا اٰلَآءَ اللّٰهِ لَعَلَّكُمْ
تُفْلِحُوْنَ ﴿69﴾
قَالُوْۤا اَجِئْتَنَا لِنَعْبُدَ اللّٰهَ وَحْدَهٗ وَنَذَرَ مَا كَانَ
يَعْبُدُ اٰبَآؤُنَا ۚ فَاْتِنَا بِمَا تَعِدُنَاۤ اِنْ كُنْتَ مِنَ
الصّٰدِقِيْنَ ﴿70﴾

قَالَ قَدْ وَقَعَ عَلَيْكُمْ مِّنْ رَّبِّكُمْ رِجْسٌ
وَّغَضَبٌ ۭ اَتُجَادِلُوْنَنِيْ فِيْٓ اَسْمَاۗءٍ سَمَّيْتُمُوْهَآ
اَنْتُمْ وَاٰبَاۗؤُكُمْ مَّا نَزَّلَ اللّٰهُ بِهَا مِنْ سُلْطٰنٍ ۭ
فَانْتَظِرُوْٓا اِنِّىْ مَعَكُمْ مِّنَ الْمُنْتَظِرِيْنَ ﴿71﴾
فَاَنْجَيْنٰهُ وَالَّذِيْنَ مَعَهٗ بِرَحْمَةٍ مِّنَّا وَقَطَعْنَا دَابِرَ
الَّذِيْنَ كَذَّبُوْا بِاٰيٰتِنَا وَمَا كَانُوْا مُؤْمِنِيْنَ ﴿72﴾ ع 9 8 16

(71) అతను ఇలా అన్నాడు : “మీ ప్రభువు శాపం, ఆయన ఆగ్రహం మీపై ఇంతకు ముందే విరుచుకుపడ్డాయి. అల్లాహ్ ఏ సూచననూ పంపనీ, మీరూ మీ తాత ముత్తాతలూ పెట్టుకున్న పేర్ల విషయంలో మీరు నాతో ఘర్షణపడుతున్నారా? సరే, అయితే మీరూ నిరీక్షించండి, మీతోపాటు నేనూ నిరీక్షిస్తాను.” (72) చివరకు మేము మా కారుణ్యంతో హూద్‌నూ, అతని అనుచరులనూ రక్షించాము. మా వాక్యాలను తిరస్కరించిన వారినీ, విశ్వసించనివారినీ మేము సర్వ నాశనం చేశాము.

52 నుండి 72 ఆయత్‌ల వివరణ :

ఆయత్‌ల మధ్య సంబంధం : వెనుకటి ఆయత్‌లలో అవిశ్వాసులు, విగ్రహారాధకులు తీర్పుదినం నాడు నాశనం అవుతారనీ, నరకంలో ప్రవేశిస్తారని పేర్కొనబడింది. ఇప్పుడు ఈ వాక్యాల్లో అల్లాహ్ తన బాధ్యత పూర్తిగా నిర్వర్తించాడు. అల్లాహ్ తన ప్రవక్తల ద్వారా సత్యాన్ని విశదపరిచాడు. ఆకాశాన్నుండి గ్రంథాలను అవతరింపజేసాడు. ఇంకా మానవుడు సత్యాసత్యాలను గ్రహించటానికి మనస్సు, బుద్ధి, కళ్ళూ, చెవులు ప్రసాదించాడు. ఇంత జరిగినా ఎవరు సత్యాన్ని వదలి అసత్యాన్ని రుజుమార్గాన్ని వదలి వక్రమార్గాన్ని అవలంబిస్తారో, వారే నేరస్తులు. అదేవిధంగా ప్రపంచానికి వెలుగు కొరకు సూర్యుణ్ణి సృష్టించాడు. సూర్యుడు ఉదయిస్తే వెలుగు ప్రపంచమంతా వ్యాపిస్తుంది. చూడటానికి కళ్ళు కూడా ప్రసాదించాడు. అయినా ఒక వ్యక్తి వెలుగులో తన కళ్ళతో చూస్తూ నలుపు, తెలుపులో నాకు ఏ విధమైన వ్యత్యాసం కనబడ్డం లేదని, నాకు తెలియదనీ, అంటే అలాంటి వ్యక్తిని మీరు అంధుడే అంటారు. ఖుర్ఆన్ కూడా తిరస్కారులను అంధులనే అంటుంది.

51 : ఒక హదీసులో ఇలా ఉంది – తీర్పుదినం నాడు అల్లాహ్ తన దాసుడితో ఇలా అంటాడు : “నేను నీకు భార్యాబిడ్డలు ప్రసాదించలేదా? నీకు గౌరవమర్యాదలు, అనుగ్రహాలూ ప్రసాదించలేదా? ఒంటెలూ, గుర్రాలూ నీకు మచ్చిక చేయలేదా? పెద్దరికం చెలాయిస్తూ నువ్వు ప్రజల నుండి పన్నులు వసూలు చేయలేదా? అప్పుడు దాసుడు తప్పకుండా ఇవన్నీ నిజమే అని అంటాడు. అప్పుడు అల్లాహ్, నీవు నన్ను కలిసే రోజు వస్తుందని నమ్మేవాడివా? అని ప్రశ్నిస్తాడు. అతను ‘లేదు’ అని సమాధానం ఇస్తాడు. అప్పుడు అల్లాహ్ అంటాడు, “సరే, అప్పుడు నీవు ఎలా మరచిపోయావో ఈనాడు నేను కూడా నిన్ను మరచిపోతాను.” (ముస్లిమ్)

ఈ వాక్యం వల్ల ఇహలోక జీవితంలో మోసపోయిన వారే తమ ధర్మాన్ని క్రీడగా, తమాషాగా భావిస్తారని తెలుస్తుంది. ఇలాంటి మనసుల నుండి తీర్పుదినం ఆలోచన, అల్లాహ్ భీతి అన్నీ తొలగిపోతాయి. అందువల్ల వారు ధర్మంలో తమ ఇష్టం వచ్చినట్లుగా హెచ్చుతగ్గులు చేసుకుంటారు. ధర్మం విషయంలో హెచ్చుతగ్గులు చేయడం చాలా పెద్ద నేరం. దీనివల్ల ధర్మం ఒక ఆట వస్తువుగా అయిపోతుంది. ధార్మిక ఆజ్ఞల ఆదేశాల ప్రాముఖ్యత తరిగిపోతుంది.

54వ వాక్యంలో ఈ ఆరు దినాలు ఆదివారం, సోమవారం, మంగళవారం, బుధవారం, గురువారం, శుక్రవారం. శుక్రవారం నాడు ఆదమ్ (అ)ను సృష్టించటం జరిగింది. శనివారం దేన్ని సృష్టించటం జరగలేదు. అందువల్లే దాన్ని “యౌముస్సబ్త్” అంటారు. సబ్త్ అంటే కోయుట అని అర్థం. ఈ దినం గురించి కేవలం అల్లాహ్‌కే తెలుసు. అంతా

అల్లాహ్ చేతుల్లో ఉంది. అయినా అల్లాహ్ క్రమక్రమంగా సృష్టించాడు. కొందరు విద్వాంసులు ఏ పని చేసినా క్రమక్రమంగా చేయాలని బోధిస్తున్నారు. "ఇస్తివా" అంటే తన స్థానాన్ని అధిష్టించడం. అల్లాహ్ తన సింహాసనాన్ని అధిష్టించాడు. ఎలా, ఏమిటి అనిగాని పోల్చడం మన వల్ల కాని పని. మనకు తగదు కూడా. నయీమ్ బిన్ హమ్మాద్ ఇలా అభిప్రాయపడుతున్నారు : అల్లాహ్‌ను సృష్టితాలతో పోల్చేవారు అవిశ్వాసులు.

55వ వాక్యంలో అల్లాహ్ సర్వశక్తిమంతుడని, విశ్వసృష్టికర్త అని వివేచనాపరుడని, అటువంటప్పుడు ఆయన దాసులు ఆయన్నే ప్రార్థించాలి. ఎల్లప్పుడూ ఆయన్నే వేడుకోవాలి, ఆయన ముందే చేతులు చాచాలని, ఇది వారి బాధ్యత అని విశదపర్చడం జరిగింది. ఈ వాక్యంలో "దుఆ" కు సంబంధించిన రెండు షరతులు పేర్కొనడం జరిగింది. ఒకటి ఏమనగా దాసుడు తన ప్రభువు ముందు వినయవిధేయతలతో, తన నిస్సహాయతను బహిర్గతం చేయాలి. హాఫిజ్ సుయూతీ "అల్ ఇక్‌లీల్" అనే గ్రంథంలో చేతులు చాపడమే నిస్సహాయతను బహిర్గతం చేయడం అని అన్నారు. హాఫిజ్ బజ్జార్ అనస్ (రజి) ద్వారా ఇలా ఉల్లేఖిస్తున్నారు : ప్రవక్త (స) అరఫాత్ మైదానంలో చేతులెత్తి దుఆ చేశారు. (ముస్నదె అహ్మద్ : హ.నెం.7558) ఇంకా రెండవ షరతు ఏమిటంటే ప్రదర్శనాబుద్ధి లేకుండా నిశ్శబ్దంగా దుఆ చేయాలి. బుఖారీ, ముస్లింలో అబూ మూసా అష్అరీ (రజి) ఇలా ఉల్లేఖిస్తున్నారు : "ప్రజలు శబ్దంతో దుఆ చేయసాగారు. అప్పుడు ప్రవక్త (స) ఇలా ఉపదేశించారు, "ప్రజలారా నిశ్శబ్దంగా, వినయంగా దుఆ చేయండి. మీరు మూగవాడిని, చెవిటివాడిని, దూరంగా ఉన్నవాడిని వేడుకోవటం లేదు. మీరు వేడుకుంటున్నది, అందరికంటే అధికంగా వినేవాడూ అందరికంటే దగ్గరగా ఉన్నవాడిని." (సహీహ్ ముస్లిం – హ.నెం. 4873). హసన్ బస్రీ ఇలా అభిప్రాయపడుతున్నారు – పూర్వకాల ముస్లింలు దుఆ గురించి చాలా కష్టపడేవారు. ఏమాత్రం శబ్దం వినిపించేది కాదు. వారు నిశ్శబ్దంగా దుఆ చేసేవారు. అల్లాహ్ ఆదేశం కూడా అదే : "మీ ప్రభువును అణకువతో, రహస్యంగా పిలవండి." ఇంకా జకరియ్యా (అ) గురించి ఇలా ఆదేశించాడు : "అతను తన ప్రభువును మనసులో ప్రార్థించాడు." అందువల్లే వాక్యం చివర్లో "మితిమీరి ప్రవర్తించేవారిని అల్లాహ్ ప్రేమించడు" అని ఆదేశించాడు. అంటే ప్రజలు దుఆలలో వినయవిధేయతలు, నమ్రత అవలంబించడం లేదు. పెద్ద పెద్ద కేకలు వేసి దుఆ చేస్తున్నారు. ఇలాంటి వారిని అల్లాహ్ ప్రేమించడు.

56వ వాక్యంలో 4 విషయాల గురించి ఉపదేశించబడింది. (1) అల్లాహ్‌ను నిశ్శబ్దంగా వేడుకోవాలి. దుఆ చేయాలి. (బుఖారీ, ముస్లిమ్) (2) దుఆలో మితిమీరరాదు అంటే తన స్తోమతకు మించి దుఆ చేయరాదు. (3) సంస్కరణ తర్వాత ఉపద్రవాన్ని కల్లోలాన్ని సృష్టించరాదు. అంటే అవిధేయతకు పాల్పడరాదు. (4) అతని శిక్షకు భయపడుతూ, అతని కారుణ్యాన్ని ఆశిస్తూ ఉండాలి. ఈవిధంగా చేసేవారే అల్లాహ్‌కు విధేయులు, అల్లాహ్ కారుణ్యం వారిపై ఉంటుంది. (తఫ్సీర్ అహ్‌సనుల్ బయాన్)

మరో ఉపమానం ఇది కూడా కావచ్చు : ఉపదేశాలను గ్రహించేవాడిని మంచినేలతో పోల్చటం జరిగింది. ఉపదేశాలను గ్రహించని వాడు బంజరు నేల వంటివాడు. బంజరు నేలలో ఏమీ పండదు. సారవంతమైన నేలపై వర్షం పడితే ఫలితం ఉంటుంది. బంజరు నేలపై వర్షం పడినా, ఫలితం ఉండదు. ఒక హదీసులో ప్రవక్త (స) ఇలా ప్రవచించారు : "అల్లాహ్ నాకు ప్రసాదించిన జ్ఞానం భారీ వర్షం లాంటిది. అది సారవంతమైన భూమిపై పడితే పంట బాగా పండుతుంది. బంజరు భూమిపై పడితే అక్కడ నీరు నిలిచి ఉంటుంది. లోపలికి పోదు. దాని నుండి కూడా ప్రజలు లాభం పొందారు. పొలాల్లోకి పంపారు. వ్యవసాయం చేసారు. ఇంకో భాగం రాళ్ళు రప్పలతో నిండి ఉంది. అక్కడ నీరూ నిలువలేదు, ఏమీ పండలేదు. ఇలాంటి వ్యక్తి దైవధర్మాన్ని గ్రహించాడు. నాకు ఏ ధర్మం ఇచ్చి పంపడం జరిగిందో దాన్నుండి లాభం పొందాడు. తను జ్ఞానం సంపాదించాడు. ఇతరులకు కూడా విద్య నేర్పాడు,

ఇంకో వ్యక్తి విద్య అభ్యసించలేదు. నేను తెచ్చినదాన్ని స్వీకరించనూ లేదు." (బుఖారీ) (అహ్సనుల్ బయాన్)

63వ వాక్యంలో నూహ్ (అ) మరియు ఆదమ్ (అ)కు మధ్య 1000 సంవత్సరాల తేడా ఉందని, నూహ్ (అ)కు కొంత కాలం ముందు వరకు ప్రజలు ఇస్లామ్‌పై నిలకడగా ఉండేవారని పేర్కొనబడింది. ఆ తరువాత మొట్టమొదట దేవుని ఏకత్వాన్ని తిరస్కరించే సమయం ఈవిధంగా వచ్చింది. ఆ జాతిలో మహా పురుషులు మరణించారు. వారి అభిమానులు వారి సమాధులపై కట్టడాలను నిర్మించి వారిని పూజించసాగారు. వారి చిత్ర పటాలు కూడా అక్కడ వ్రేలాడగట్టారు. వారి ఉద్దేశం ఆరాధన సమయాల్లో వారిని కూడా గుర్తుంచుకోవాలని, మరికొంతకాలం గడచిన తరువాత వారి విగ్రహాలను తయారుచేసి ప్రతిష్ఠించారు. మరి కొంతకాలం తరువాత వాటిని పూజించటం ప్రారంభించారు. ఇక వారిని పూజించడం, ఆరాధించడం మొదలయ్యింది. నూహ్ జాతి యొక్క ఈ మహా పురుషులు, వద్, సువా, యఊఖ్, యగూస్, నస్ర్ ఆరాధ్యులైపోయారు. ఈ పరిస్థితుల్లో అల్లాహ్ నూహ్ (అ)ని ప్రవక్తగా పంపించాడు. ఈయన 950 సంవత్సరాల వరకు సందేశ ప్రచారం చేశారు. కొద్దిమంది తప్ప ఇంకెవరూ విశ్వసించలేదు. చివరికి విశ్వాసులను తప్ప మిగతా వారినందరినీ ముంచివేయడం జరిగింది. వారిలో నుండే ఒక వ్యక్తి ప్రవక్తగా వచ్చినందుకు నూహ్ జాతివారు చాలా ఆశ్చర్యపోయారు. అంటే దైవదౌత్యానికి మానవులు యోగ్యులు కారని వారి అభిప్రాయం.

70వ వాక్యంలో : తాత ముత్తాతలను అనుసరించుట ప్రతి యుగంలో మార్గభ్రష్టత్వానికి గురిచేసింది. ఆద్ జాతి కూడా ఇదేవిధంగా వాదించింది. విగ్రహారాధనను వదలి రుజుమార్గాన్ని అవలంబించడానికి ఒప్పుకోలేదు. దురదృష్టవశాత్తు ముస్లిములలో కూడా తాతముత్తాతల అనుసరణ అనే వ్యాధి సామాన్యమైపోయింది. ఈ వర్గానికి చెందినవారికి ధార్మిక వ్యవహారాల్లో కొంతవరకు పట్టు ఉంది. కాని వీరు తమ్ము తాము ఒక ప్రత్యేక వర్గంగా, ఒక ప్రత్యేక వ్యక్తి అభిప్రాయాలకు ప్రాధాన్యతనిస్తారు. వీళ్ళు అనుసరణను తమపై విధించుకున్నారు.

ఇస్లాం మతంలో ఇలాంటి ఏ ఆదేశమూ లేదు. ఈ అనుసరణే అనుచరులను ఎన్నో దైవ ప్రవక్త సాంప్రదాయాలకు దూరంచేసింది. ఎందుకంటే ఆ సాంప్రదాయాలు ఆ ప్రత్యేక వ్యక్తి అభిప్రాయాల్లో లేవు. వాటికి ప్రాధాన్యత ఇవ్వలేదు. గనుక ఇంకోవర్గం ధర్మానికి, దైవాదేశాలకు దూరంగా ఉంది. మూఢాచారాలే వారి మతం. ఈ వర్గం వివాహ సమయాల్లోనూ, మరణ సమయాల్లోనూ, ప్రతి సందర్భంలోనూ అజ్ఞాన మూఢాచారాలను తమపై విధించుకుంటారు. స్వయం కల్పితాలు మూఢాచారాలకు ధార్మిక విధులు, ప్రవక్త సాంప్రదాయాల కన్నా అధికంగా ప్రాధాన్యతనిస్తారు. వీళ్ళు ధార్మిక విధులకు దూరంగా ఉంటారు. బిద్అత్‌లకు, మూఢాచారాలకు కట్టుబడి ఉంటూ వాటికి ప్రాధాన్యతనిస్తారు. వీరి వాదన కూడా వారి లాంటిదే. (తఫ్సీర్ అహ్సనుల్ బయాన్)

71వ వాక్యంలో "రిజ్స్" అంటే వ్యర్థ పదార్థం అని అర్థం. అయితే ఇక్కడ ఇది కోపం, ఆగ్రహం, శిక్ష మొదలైన అర్థాల్లో ఉపయోగించటం జరిగింది.

నూహ్ జాతిలో అయిదు విగ్రహాలుండేవి. వాటి గురించి అల్లాహ్ ఖుర్ఆన్‌లో పేర్కొన్నాడు. ఇదేవిధంగా అరబ్ అవిశ్వాసుల విగ్రహాల పేర్లు లాత్, ఉజ్జా, మనాత్, హుబుల్ మొదలైనవి. లేదా ఈనాడు మూఢనమ్మకాలు గలవారు పెట్టిన పేర్లు గంజ్‌బఖ్ష్, ఖాజా గరీబ్ నవాజ్, బాబా ఫరీద్ షకర్ గంజ్, ముష్కిల్ కుషా మొదలైనవి. వీటి గురించి వీరి వద్ద ఎలాంటి సాక్ష్యాధారాలు లేవు. (అహ్సనుల్ బయాన్).

وَإِلَىٰ ثَمُودَ أَخَاهُمْ صَٰلِحًا ۗ قَالَ يَٰقَوْمِ ٱعْبُدُوا۟
ٱللَّهَ مَا لَكُم مِّنْ إِلَٰهٍ غَيْرُهُۥ ۖ قَدْ جَآءَتْكُم بَيِّنَةٌ
مِّن رَّبِّكُمْ ۖ هَٰذِهِۦ نَاقَةُ ٱللَّهِ لَكُمْ ءَايَةً ۖ فَذَرُوهَا
تَأْكُلْ فِىٓ أَرْضِ ٱللَّهِ ۖ وَلَا تَمَسُّوهَا بِسُوٓءٍ
فَيَأْخُذَكُمْ عَذَابٌ أَلِيمٌ ﴿73﴾
وَٱذْكُرُوٓا۟ إِذْ جَعَلَكُمْ خُلَفَآءَ مِنۢ بَعْدِ عَادٍ
وَبَوَّأَكُمْ فِى ٱلْأَرْضِ تَتَّخِذُونَ مِن سُهُولِهَا
قُصُورًا وَتَنْحِتُونَ ٱلْجِبَالَ بُيُوتًا ۖ فَٱذْكُرُوٓا۟
ءَالَآءَ ٱللَّهِ وَلَا تَعْثَوْا۟ فِى ٱلْأَرْضِ مُفْسِدِينَ ﴿74﴾
قَالَ ٱلْمَلَأُ ٱلَّذِينَ ٱسْتَكْبَرُوا۟ مِن قَوْمِهِۦ لِلَّذِينَ
ٱسْتُضْعِفُوا۟ لِمَنْ ءَامَنَ مِنْهُمْ أَتَعْلَمُونَ أَنَّ
صَٰلِحًا مُّرْسَلٌ مِّن رَّبِّهِۦ ۚ قَالُوٓا۟ إِنَّا بِمَآ أُرْسِلَ بِهِۦ
مُؤْمِنُونَ ﴿75﴾
قَالَ ٱلَّذِينَ ٱسْتَكْبَرُوٓا۟ إِنَّا بِٱلَّذِىٓ ءَامَنتُم بِهِۦ
كَٰفِرُونَ ﴿76﴾
فَعَقَرُوا۟ ٱلنَّاقَةَ وَعَتَوْا۟ عَنْ أَمْرِ رَبِّهِمْ وَقَالُوا۟
يَٰصَٰلِحُ ٱئْتِنَا بِمَا تَعِدُنَآ إِن كُنتَ مِنَ
ٱلْمُرْسَلِينَ ﴿77﴾
فَأَخَذَتْهُمُ ٱلرَّجْفَةُ فَأَصْبَحُوا۟ فِى دَارِهِمْ
جَٰثِمِينَ ﴿78﴾

(73) సమూదు జాతివద్దకు మేము వారి సోదరుడు సాలిహ్‌ను పంపాము. అతను ఇలా అన్నాడు : "ఓ నా జాతి ప్రజలారా! అల్లాహ్‌ను ఆరాధించండి. ఆయన తప్ప మీకు మరో ఆరాధ్యుడు లేడు. మీవద్దకు మీ ప్రభువు యొక్క స్పష్టమైన ప్రమాణం వచ్చింది. అల్లాహ్ యొక్క ఈ ఆడ ఒంటె, మీ కోసం ఒక సూచన వంటిది. అల్లాహ్ భూమిపై అది స్వేచ్ఛగా మేయటానికి దాని జోలికి పోకండి. దురుద్దేశ్యంతో దాన్ని ముట్టుకుంటే, మిమ్మల్ని వ్యధాభరితమైన శిక్ష పట్టుకుంటుంది. (74) ఆ సమయాన్ని గుర్తుకు తెచ్చుకోండి, అల్లాహ్ ఆద్ జాతి తరువాత మిమ్మల్ని వారసులుగా చేశాడు. మిమ్మల్ని భూమిపై నివసింపజేసాడు, మీరు దాని విశాలమైన మైదానాలలో ఉన్నతమైన భవనాలను నిర్మిస్తున్నారు. కొండలను గృహాలుగా చెక్కుతున్నారు. కనుక ఆయన సృష్టి మహిమలను జ్ఞాపకముంచుకోండి. భూమిపై సంక్షోభాన్ని సృష్టించకండి. (75) హూద్ జాతికి చెందిన అవిశ్వాస నాయకులు బలహీనులైన విశ్వాసులతో ఇలా అన్నారు : "సాలిహ్ తన ప్రభువు పంపిన ప్రవక్త అని మీకు నిజంగానే తెలుసా?" వారు ఇలా సమాధానం ఇచ్చారు : "నిస్సందేహంగా అతని ద్వారా పంపబడిన సందేశాన్ని మేము విశ్వసిస్తున్నాము." (76) ఆ జాతి నాయకులు ఇలా అన్నారు : "మీరు విశ్వసించిన దాన్ని మేము తిరస్కరిస్తున్నాము."

(77) ఆ తరువాత ఆ ఆడ ఒంటెను వారు చంపివేశారు. అహంకారంతో తమ ప్రభువు ఆజ్ఞను ఉల్లంఘించారు. ఇలా అన్నారు : "ఓ సాలిహ్! నీవు నిజంగానే ప్రవక్తవయితే మమ్మల్ని హెచ్చరిస్తూ వచ్చిన ఆ శిక్షను తీసుకురా." (78) వెంటనే కుదిపివేసే ఒక భయంకరమైన ఆపద వారిని చుట్టుముట్టింది. వారు తమ ఇళ్ళల్లో బోర్లాపడి, పడినట్లే ఉండిపోయారు.

(79) సాలిహ్ ఈ విధంగా అంటూ అక్కడి నుండి తిరుగు ప్రయాణమయ్యాడు : "ఓ నా జాతి ప్రజలారా! నేను నా ప్రభువు సందేశాన్ని మీకు అందజేశాను. నేను మీ క్షేమాన్నే అభిలషించాను. కాని మీకు శ్రేయోభిలాషులంటేనే గిట్టదు."

(80) లూత్‌ను గుర్తుంచుకో. అతను తన జాతితో ఇలా అన్నాడు : "మరింత అశ్లీలంగా ప్రవర్తిస్తున్నారే!? మీకు పూర్వం ప్రపంచంలో ఎవ్వరూ చెయ్యని సిగ్గుమాలిన చేష్టల్ని చేస్తున్నారు?

(81) మీరు స్త్రీలను వదలి పురుషులతో మీ కామవాంఛ తీర్చుకుంటున్నారా? వాస్తవంగా మీరు పూర్తిగా మితిమీరి ప్రవర్తిస్తున్నారు."

(82) అతని జాతి వారికి ఈ సమాధానం తప్ప మరేమీ తోచలేదు. ఇలా అన్నారు : "గెంటెయ్యండి మీ పట్టణాల నుండి వీళ్ళను, మహా పవిత్రులట."

(83) చివరకు మేము లూత్‌నూ అతని కుటుంబాన్నీ రక్షించాము – అయితే వెనుక ఉండిపోయే వారిలో ఉన్న అతని భార్యను తప్ప.

(84) ఇంకా వారిపై ఒక వర్షాన్ని కురిపించాము. చూడండి, అపరాధుల ముగింపు ఎలా జరిగిందో.

(85) మేము మద్‌యన్ జాతి వారివద్దకు వారి సోదరుడు షుఐబ్‌ను పంపాము. అతను ఇలా అన్నాడు : "ఓ నా జాతి ప్రజలారా! అల్లాహ్‌ను ఆరాధించండి. ఆయన తప్ప మీకు మరో ఆరాధ్యుడు లేడు. మీ వద్దకు మీ ప్రభువు యొక్క స్పష్టమైన సూచన వచ్చింది. కనుక తూకాన్ని, కొలతను పూర్తిగా పాటించండి. ప్రజలకు వారి వస్తువుల విషయంలో నష్టం కలిగించకండి. భూమిలో సంస్కరణజరిగిన తరువాత, అందులో సంక్షోభాన్ని సృష్టించకండి. మీరు విశ్వాసులైతే దీనిలోనే మీ శ్రేయస్సు ఉంది.

فَتَوَلّٰى عَنۡهُمۡ وَقَالَ يٰقَوۡمِ لَقَدۡ اَبۡلَغۡتُكُمۡ رِسَالَةَ
رَبِّىۡ وَنَصَحۡتُ لَـكُمۡ وَلٰـكِنۡ لَّا تُحِبُّوۡنَ
النّٰصِحِيۡنَ ﴿79﴾

وَلُوۡطًا اِذۡ قَالَ لِقَوۡمِهٖۤ اَتَاۡتُوۡنَ الۡفَاحِشَةَ مَا
سَبَقَكُمۡ بِهَا مِنۡ اَحَدٍ مِّنَ الۡعٰلَمِيۡنَ ﴿80﴾

اِنَّكُمۡ لَتَاۡتُوۡنَ الرِّجَالَ شَهۡوَةً مِّنۡ دُوۡنِ
النِّسَآءِ‌ ؕ بَلۡ اَنۡتُمۡ قَوۡمٌ مُّسۡرِفُوۡنَ ﴿81﴾

وَمَا كَانَ جَوَابَ قَوۡمِهٖۤ اِلَّاۤ اَنۡ قَالُوۡۤا اَخۡرِجُوۡهُمۡ
مِّنۡ قَرۡيَتِكُمۡ‌ ۚ اِنَّهُمۡ اُنَاسٌ يَّتَطَهَّرُوۡنَ ﴿82﴾

فَاَنۡجَيۡنٰهُ وَاَهۡلَهٗۤ اِلَّا امۡرَاَتَهٗ ۖ كَانَتۡ مِنَ
الۡغٰبِرِيۡنَ ﴿83﴾

وَاَمۡطَرۡنَا عَلَيۡهِمۡ مَّطَرًا‌ ؕ فَانْظُرۡ كَيۡفَ كَانَ
عَاقِبَةُ الۡمُجۡرِمِيۡنَ ۘ ﴿84﴾ ع 8 7 17

وَاِلٰى مَدۡيَنَ اَخَاهُمۡ شُعَيۡبًا‌ ؕ قَالَ يٰقَوۡمِ اعۡبُدُوا
اللّٰهَ مَا لَـكُمۡ مِّنۡ اِلٰهٍ غَيۡرُهٗ‌ ؕ قَدۡ جَآءَتۡكُمۡ بَيِّنَةٌ
مِّنۡ رَّبِّكُمۡ‌ فَاَوۡفُوا الۡكَيۡلَ وَالۡمِيۡزَانَ وَلَا
تَبۡخَسُوا النَّاسَ اَشۡيَآءَهُمۡ وَلَا تُفۡسِدُوۡا فِى
الۡاَرۡضِ بَعۡدَ اِصۡلَاحِهَا‌ ؕ ذٰ لِكُمۡ خَيۡرٌ لَّـكُمۡ اِنۡ
كُنۡتُمۡ مُّؤۡمِنِيۡنَ‌ ۚ ﴿85﴾

وَلَا تَقْعُدُوا بِكُلِّ صِرَاطٍ تُوعِدُونَ وَتَصُدُّونَ
عَن سَبِيلِ اللَّهِ مَنْ آمَنَ بِهِ وَتَبْغُونَهَا عِوَجًا ۚ
وَاذْكُرُوا إِذْ كُنتُمْ قَلِيلًا فَكَثَّرَكُمْ ۖ وَانظُرُوا
كَيْفَ كَانَ عَاقِبَةُ الْمُفْسِدِينَ ﴿86﴾

وَإِن كَانَ طَائِفَةٌ مِّنكُمْ آمَنُوا بِالَّذِي أُرْسِلْتُ
بِهِ وَطَائِفَةٌ لَّمْ يُؤْمِنُوا فَاصْبِرُوا حَتَّىٰ يَحْكُمَ
اللَّهُ بَيْنَنَا ۚ وَهُوَ خَيْرُ الْحَاكِمِينَ ﴿87﴾

(86) ప్రజలను భయపెట్టటానికీ, విశ్వసించేవారిని అల్లాహ్ మార్గం నుండి నిరోధించటానికీ, రుజుమార్గాన్ని వక్రీకరించటానికి, మార్గాలలో బందిపోటు దొంగల్లా పొంచి కూర్చోకండి. గుర్తుకు తెచ్చుకోండి ఆ కాలాన్ని, అప్పుడు మీరు అల్పసంఖ్యలో ఉండేవారు. అల్లాహ్ మిమ్మల్ని అధికం చేశాడు. కళ్ళు తెరచి చూడండి. కల్లోలం సృష్టించిన వారి పర్యవసానం ఏమయిందో. (87) ఏ మార్గదర్శకత్వాన్ని ఇచ్చి నన్ను పంపటం జరిగిందో దానిని మీలోని ఒక వర్గం విశ్వసించి, మరొక వర్గం విశ్వసించ లేదు. సరే, అల్లాహ్ మన మధ్య తీర్పు చేసేవరకు సహనంతో నిరీక్షించండి. ఆయనే అందరికంటే ఉత్తమంగా తీర్పు చేసేవాడు.

73 – 87 ఆయత్‌ల వివరణ :

ఆయత్‌ల మధ్య సంబంధం : వెనుకటి ఆయత్‌లలో ఆదమ్ (అ) వృత్తాంతం, దాని తరువాత దేవుని ఏకత్వం, ఆరాధ్యుడు ప్రభువు గురించి పేర్కొనడం జరిగింది. దీని తరువాత తీర్పుదినం ఉందని, మరణం తరువాత జీవితం ఉందని, లెక్క తీసుకోవడం జరుగుతుందని, పుణ్యాత్ములు స్వర్గంలో ప్రవేశిస్తారని, పాపాత్ములు నరకంలో ప్రవేశిస్తారని సాక్ష్యాధారాలతో నిరూపించడం జరిగింది.

ఈ వాక్యాల్లో నూహ్, హూద్, షుఐబ్ (అ) మొదలైన ప్రవక్తల గురించి ప్రస్తావిస్తూ వీళ్ళు కూడా వారి జాతులకు దేవుని ఏకత్వం, తీర్పుదినం కొరకు ఏర్పాట్లు చేసుకోవాలని సందేశం ఇచ్చారు. కాని ఆ జాతుల్లో అధికులు వారి ప్రవక్తలను తిరస్కరించారు. ఈ విధంగా వారు దైవశిక్షకు గురయ్యారు.

73 నుండి 87 వాక్యాల వరకు సాలిహ్ ప్రవక్త మరియు అతని సమూద్‌జాతి వృత్తాంతం పేర్కొనబడింది. అరబ్బుల్లోని ఒక వర్గాన్ని సమూద్ జాతి అని అంటారు. వీరు సమూద్ బిన్ ఆమిర్ యొక్క సంతానం. వీరు ఇబ్రాహీమ్ (అ)కు ముందు, ఆద్ జాతి తరువాత కాలానికి చెందినవారు. వీరు హిజాజ్ మరియు సిరియా మధ్య భాగం "ఖురా" ప్రాంతానికి చెందినవారు. వీరు చాలా బలిష్టులుగా ఉండేవారు. వీరు తమ కండబలంతో కొండలను తొలిచి ఇళ్ళు నిర్మించేవారు. ప్రవక్త (స) 9వ హిజ్రీలో తబూక్ వెళ్తూ వీరి పట్టణాల గుండా ప్రయాణం చేసారు. వీటిని మదాయన్ సాలిహ్ అని అంటారు. ముస్నద్ అహ్మద్‌లో అబ్దుల్లాహ్ బిన్ అమ్ర్ (రజి) ఇలా వ్యాఖ్యానిస్తున్నారు : "ప్రవక్త (స) తబూక్ వెళ్తూ సమూద్ జాతి ఇళ్ళ వద్ద ఆగారు. ప్రజలు అక్కడ బావుల్లోని నీళ్ళు త్రాగారు. పిండి కలిపి వంటకాలు తయారు చేయసాగారు. కాని ప్రవక్త(స) వారిని వంటకాల గిన్నెలను తిరగవేయమని, పిండిని ఒంటెలకు పెట్టమని ఆదేశించారు. అక్కడ నుండి నడుస్తూ అల్లాహ్ ఒంటె నీరు త్రాగిన బావి వద్దకు వచ్చారు. ఇంకా ప్రవక్త (స) ప్రజలను సమూద్ జాతి గృహాల్లోకి ప్రవేశించవద్దని వారించారు. ఆపై "అల్లాహ్ శిక్ష ఎక్కడ మిమ్మల్ని ఆవరిస్తుందో అని భయపడుతున్నాను" అని అన్నారు (ముస్నద్ అహ్మద్ – హ.నెం. 117/2). సాలిహ్ (అ) ఈ జాతిలోని ఒక సాంప్రదాయ కుటుంబంలో జన్మించారు. అల్లాహ్ ఆయన్ని తన జాతి మార్గదర్శకత్వానికి

ప్రవక్తగా నియమించాడు. ఆయన తన జాతిని ఇతర ప్రవక్తల వలె ఏకత్వాన్ని గురించి ఉపదేశించారు. కాని చాలా తక్కువమంది, బలహీనమైనవారు ఆయన్ని విశ్వసించారు. సాలిహ్ (అ) వారిని హెచ్చరించి, దైవభీతిని గురించి ఉపదేశించిన తరువాత వారు ఒక సూచన గురించి డిమాండు చేసారు – "కొండ లోపలి నుండి ఒంటె బయటికి రావాలి." అలాగే జరిగింది. కాని మళ్ళీ వారు విశ్వసించలేదు. అధికులు అహంకారంగా, గర్వంగా ప్రవర్తించారు. ఆ ఒంటెను నరికి వేసారు. అప్పుడు సాలిహ్ (అ) ఇలా అన్నారు : "ఇప్పుడు మీరందరూ దైవ శిక్ష కోసం ఎదురు చూడండి. అల్లాహ్ వారికి బుధవారం, గురువారం, శుక్రవారం మూడు రోజులు గడువు ఇచ్చాడు. దీన్ని గురించి సూరె హూద్ 65వ వాక్యంలో పేర్కొనడం జరిగింది. సాలిహ్ (అ) వారితో, మీరు మూడు రోజుల వరకు మీ ఇళ్ళలో లాభం పొందండి. శనివారం నాడు ఉదయం ఒక దైవదూత వారి మధ్య భయంకరమైన కేకవేసాడు. వారిగుండెలు పలిగిపోయాయి. అందరూ చనిపోయారు. ఆ తరువాత సాలిహ్ (అ) శవాల మధ్య నిలబడి ఇలా అన్నారు, "ఓ నా జాతి ప్రజలారా! నేను మీకు దైవ సందేశాన్ని అందజేసాను. మీకు లాభం చేకూర్చడంలో ఎటువంటి లోటూ చేయలేదు. కాని మీరు మీ శ్రేయోభిలాషులంటే అయిష్టంగా ప్రవర్తించారు." ఆ తరువాత అక్కడి నుండి వెళ్ళిపోయారు. ప్రవక్త (స) బద్ర్ యుద్ధం తరువాత బావిలో ఉన్న ఖురైష్ శవాల నుద్దేశించి ఇదేవిధంగా అనడం జరిగింది.

80వ వాక్యంలో లూత్ జాతి యొక్క గర్వం, నీచత్వం గురించి ప్రస్తావించడం జరిగింది. ఈనాడు తూర్పు జోర్డాన్‌గా పిలువబడే ప్రాంతంలో ఈ జాతి నివసించేది. ఈ ప్రాంతం ఇరాక్ మరియు ఫలస్తీన్‌కు మధ్యలోఉంది. బైబిల్‌లో ఈ జాతి ముఖ్య పట్టణం 'సదూమ్'గా పేర్కొనబడింది. ఇదేకాకుండా ఇంకా నాలుగు పట్టణాలు ఉండేవి. ఈ పట్టణాల మధ్య మైళ్ళ తరబడి తోటలుండేవి. లూత్ (అ)కు ఇబ్రాహీమ్ (అ) చిన్నాన్న అవుతారు. చిన్నాన్నతో పాటు ఇరాఖ్ నుండి బయలుదేరి, కొంతకాలం వరకు సిరియా, పలస్తీన్, ఈజిప్టు ప్రాంతాలలో దైవ సందేశ ప్రచారం చేసారు. ఆ తరువాత ప్రవక్త పదవి లభించిన తరువాత మార్గం తప్పిన జాతి సంస్కరణలో నిమగ్నమయిపోయారు. ఖుర్‌ఆన్‌లో చాలా చోట్ల ఈ జాతి నైతిక దురాగతాలను పేర్కొనడం జరిగింది. కాని ఇక్కడ అన్నిటికంటే ఘోరమైన నేరాన్ని మాత్రమే పేర్కొనడం జరిగింది. దీని వల్ల అల్లాహ్ శిక్ష వారిపై అవతరించింది. వీరు స్వలింగ సంపర్కం చేసేవారు. ఇది పెద్ద నేరం, మహా పాపం, ఇది ప్రకృతికి విరుద్ధమైనది. అల్లాహ్ సృష్టిలోని జీవులన్నిటిలో ఆడ, మగ, లింగభేదాలు ఉంచాడు. ఆడ మగ కలిసి తమ సంతానాన్ని వృద్ధి పరుస్తారు. దీన్నే కుటుంబం అంటారు. కాని వీరు సిగ్గుమాలిన పనులకు, హీనచరిత్రకు, దుర్గుణాలకు అనైతికతకు గురయ్యారు. వీరు నీచ దశకు చేరుకున్నారు. వారిని సంస్కరించడం కూడా కష్టంగా కనబడింది. పరిశుద్ధత అనేది వారిలో నామమాత్రంగా కూడా లేకుండా పోయింది.

ఈ స్థితికి చేరిన తరువాత వారిని నాశనం చేయడమే తగిన పరిష్కారంగా నిర్ణయించబడింది. సామాజిక జీవితంలో సౌశీల్యం, పరిశుద్ధత, నైతిక విలువలు లేని సమాజానికి భూమిపై బ్రతికుండే హక్కు ఏమాత్రం లేదు. కుళ్ళిపోయిన పండ్లబుట్టలోని కొన్ని మంచి పండ్లు ఉన్నంత వరకు ఆ బుట్టను ఉంచడం జరుగుతుంది. అవీ కుళ్ళిపోతే ఆ బుట్టను పారవేయడం జరుగుతుంది. కేవలం లూత్ బంధువుల్లోని కొందరు మాత్రమే అతన్ని విశ్వసించారు. ఆ జాతిలోని మిగతా వారందరూ ఈ దురాగతానికి పాల్పడ్డారు. అతని జాతి వారన్నారు, "వీరు మమ్మల్ని అపరిశుభ్రమైన వారు అని అంటున్నారు. మరి చెడ్డవాళ్ళతో మంచి వారికేం పని? వీళ్ళు ఇక్కడ నుండి వెళ్ళిపోవాలి. అసలు వీరు ప్రగల్భాలు, అహంకారం కారణంగా పలుకుతున్నారు. వీరు తమ్ము తాము అధికులుగా భావించినందువల్ల ఇలా అనే ధైర్యం వీరికి వచ్చింది."

ప్రతి చోట బలవంతులు ఇలాగే హేళన చేస్తూ ఉంటారు. మాకు నచ్చనివారు ఇక్కడి నుండి వెళ్ళిపోవాలి

అంటారు. ఫలితం చివరి వాక్యాల్లో వచ్చింది. మేము లూత్‌ని, అతని అనుచరులను రక్షించాము. అతని భార్య వెనుక ఉండిపోయేవారితో ఉండిపోయింది. ఇంకోచోట క్లుప్తంగా ఉంది – లూత్ (అ) భార్య అతని జాతికే చెందినది. కాని ఆమె అవిశ్వాసులనే సమర్థించేది. చివరి వరకు వారి వంతే పాడింది. అందువల్లే శిక్ష అవతరించకముందు లూత్‌ను అతని అనుచరులను వలసపొమ్మని ఆదేశిస్తూ అతని భార్యను వెంట తీసుకువెళ్ళొద్దని ఆదేశించడం జరిగింది. ఆ తరువాత ఆ జాతిపై వర్షం కురిసింది. ఇక్కడ వర్షం అంటే నీళ్ళ వర్షం కాదు. రాళ్ళ వర్షం అని అర్థం. దీని గురించి ఖుర్‌ఆన్‌లో వేరేచోట వివరించడం జరిగింది. ఇదేవిధంగా వాళ్ళ పట్టణాలు తిరగవేయబడ్డాయని, నాశనం చేయబడ్డాయని తెలియజేయటం జరిగింది.

87వ వాక్యంలో షుఐబ్ మరియు అతని జాతి వారిని గురించి ప్రస్తావించడం జరిగింది. మద్‌యన్ అనేది ఒక తెగ పేరు. అంటే మద్‌యన్ బిన్ ఇబ్రాహీమ్ ఖలీల్. షుఐబ్ (అ) ఈ జాతికి చెందినవారే. ఇతని తండ్రి పేరు మేకీల్. వీరి పట్టణం హిజాజ్ మార్గంలో "మఆన్"కు సమీపంగా ఉండేది. ఇబ్నె కసీర్ (రహ్మ) వీరినే ఖుర్‌ఆన్‌లో "అయ్‌కా" వారు అని అనడం జరిగిందని వ్యాఖ్యానించారు. కాని ఇక్రమా మరియు సుదీ షుఐబ్‌ని రెండు జాతుల వైపు పంపడం జరిగిందని వ్యాఖ్యానించారు. మద్‌యన్ వారిని నిప్పురవ్వలు గల ఒక మేఘం ద్వారా నాశనం చేయడం జరిగింది. ఈ జాతి అల్లాహ్‌కు సాటి కల్పించడంతో పాటు ఇతర సామాజిక రుగ్మతల్లో చిక్కుకుంది. వీరు తూనికల్లో, కొలతల్లో మోసం చేసేవారు. మార్గాల్లో ప్రజలను భయపెట్టి వారి ధనాన్ని దోచుకునేవారు. వారి నుండి బలవంతంగా పన్ను వసూలుచేసేవారు. షుఐబ్ (అ) బోధనలను వినగోరే వారిని అడ్డగించి అనేక విధాలుగా హింసించేవారు. షుఐబ్ (అ) వారిని దేవుని ఏకత్వం గురించి బోధించారు. షిర్క్ నుండి వారించారు. వారిలో అనేక సామాజిక నైతిక బలహీనతలు, దురలవాట్లు ఉండేవి. వారి తప్పులు వారికి తెలియపర్చి వాటిని పరిత్యజించాలని ప్రోత్సహించటం జరిగింది. వారికి అల్లాహ్ అనుగ్రహాల్ని గుర్తుచేయటం జరిగింది. వారి సంఖ్య చాలా తక్కువగా ఉండేది. అల్లాహ్ వారి సంతతిని వృద్ధిచేసి అధికంగా చేయడాన్ని గుర్తు చేయడం జరిగింది.

قَالَ الْمَلَاُ الَّذِیْنَ اسْتَكْبَرُوْا مِنْ قَوْمِهٖ
لَنُخْرِجَنَّكَ یٰشُعَیْبُ وَالَّذِیْنَ اٰمَنُوْا مَعَكَ مِنْ
قَرْیَتِنَاۤ اَوْ لَتَعُوْدُنَّ فِیْ مِلَّتِنَا ؕ قَالَ اَوَلَوْ كُنَّا
كٰرِهِیْنَ ﴿88﴾
قَدِ افْتَرَیْنَا عَلَی اللّٰهِ كَذِبًا اِنْ عُدْنَا فِیْ مِلَّتِكُمْ
بَعْدَ اِذْ نَجّٰىنَا اللّٰهُ مِنْهَا ؕ وَمَا یَكُوْنُ لَنَاۤ اَنْ
نَّعُوْدَ فِیْهَاۤ اِلَّاۤ اَنْ یَّشَآءَ اللّٰهُ رَبُّنَا ؕ وَسِعَ رَبُّنَا
كُلَّ شَیْءٍ عِلْمًا ؕ عَلَی اللّٰهِ تَوَكَّلْنَا ؕ رَبَّنَا افْتَحْ
بَیْنَنَا وَبَیْنَ قَوْمِنَا بِالْحَقِّ وَاَنْتَ خَیْرُ
الْفٰتِحِیْنَ ﴿89﴾
وَقَالَ الْمَلَاُ الَّذِیْنَ كَفَرُوْا مِنْ قَوْمِهٖ لَىِٕنِ
اتَّبَعْتُمْ شُعَیْبًا اِنَّكُمْ اِذًا لَّخٰسِرُوْنَ ﴿90﴾

(88) దురహంకారులైన అతని జాతి నాయకులు అతనితో ఇలా అన్నారు : “ఓ షుఐబ్, మేము నిన్నూ, నీతోపాటు విశ్వసించిన వారినీ మా పట్టణం నుండి బహిష్కరిస్తాము, లేదా మీరు మా సంఘంలో చేరవలసి ఉంటుంది.” షుఐబ్ ఇలా సమాధానం ఇచ్చారు : “ఏమిటీ, మాకు ఇష్టం లేకపోయినా చేరవలసిందేనా? (89) అల్లాహ్ మాకు మీ వర్గం నుండి విముక్తి కలిగించిన తరువాత కూడా ఒకవేళ మళ్ళీ మేము దానిలో చేరితే మేము అల్లాహ్‌పై అసత్యాలు అంటగట్టిన వాళ్ళం అవుతాము. దానివైపు మళ్ళటం అనేది ఎంతమాత్రం మాకు సాధ్యం కాదు. మా ప్రభువైన అల్లాహ్ సంకల్పిస్తే తప్ప. మా ప్రభువు జ్ఞానం ప్రతి వస్తువునూ ఆవరించి ఉంది. ఆయననే మేము నమ్ముకున్నాము. మా ప్రభూ! మాకూ – మా జాతికీ మధ్య సరియైన తీర్పు చెయ్యి. నీవే ఉత్తమ న్యాయనిర్ణేతవు.” (90) అతన్ని తిరస్కరించిన అతని జాతి నాయకులు పరస్పరం ఇలా మాట్లాడుకున్నారు : “మీరు ఒకవేళ షుఐబ్‌ను అనుసరిస్తే నాశనం అవుతారు.

فَاَخَذَتْهُمُ الرَّجْفَةُ فَاَصْبَحُوْا فِیْ دَارِهِمْ
جٰثِمِیْنَ ۚۖ ﴿91﴾
الَّذِیْنَ كَذَّبُوْا شُعَیْبًا كَاَنْ لَّمْ یَغْنَوْا فِیْهَا ۛۚ
اَلَّذِیْنَ كَذَّبُوْا شُعَیْبًا كَانُوْا هُمُ الْخٰسِرِیْنَ ﴿92﴾

(91) ఆ వెంటనే ఊపివేసే ఒక పెద్ద ఆపద వారిని పట్టుకుంది. వారు తమ గృహాలలో బోర్లాపడి, పడినట్లే ఉండిపోయారు. (92) షుఐబ్‌ను తిరస్కరించిన వారు ఆ గృహాలలో ఎన్నడూ నివసించని విధంగా తుడుచుకుపోయారు. షుఐబ్‌ను తిరస్కరించినవారే చివరకు నామరూపాల్లేకుండా పోయారు.

فَتَوَلّٰی عَنْهُمْ وَقَالَ یٰقَوْمِ لَقَدْ اَبْلَغْتُكُمْ
رِسٰلٰتِ رَبِّیْ وَنَصَحْتُ لَكُمْ ۚ فَكَیْفَ اٰسٰی عَلٰی
قَوْمٍ كٰفِرِیْنَ ۧ ﴿93﴾ ع 11 9 1

(93) షుఐబ్ ఇలా అంటూ వారి పట్టణాల నుండి నిష్క్రమించాడు : “నా జాతి ప్రజలారా! నేను నా ప్రభువు సందేశాలను మీకు అందజేశాను. మీ శ్రేయోభిలాషిగా నేను శాయశక్తులా ప్రయత్నిం చాను. సత్య తిరస్కారులైన జాతి కొరకు నేనెందుకు బాధపడాలి?”

సూరతుల్ ఆరాఫ్ 88 – 93 ఆయత్‌ల వివరణ:

ఆయత్‌ల మధ్య సంబంధం : వెనుకటి వాక్యాల్లో ప్రవక్తలందరూ దేవుని ఏకత్వాన్ని గురించి సందేశ ప్రచారం చేసారని పేర్కొనబడింది. ఈ వాక్యాల్లో ఏకత్వాన్ని తిరస్కరించేవారు దైవశిక్షకు గురవుతారని, శిక్ష నుండి తప్పించుకోవాలనుకుంటే సాటి కల్పించటాన్ని మానుకుని ఏకత్వం మార్గాన్ని అవలంబించాలని పేర్కొనబడింది.

వ్యాఖ్యానం :

88వ వాక్యంలో షుఐబ్ (అ) ఇబ్రాహీమ్ (అ) మరియు మద్‌యన్ సంతతికి చెందినవారని, ఇంకా లూత్‌తో బంధుత్వం ఉందని పేర్కొనబడింది. మద్‌యన్ సంతతి మద్‌యన్ జాతిగా ప్రఖ్యాతి గాంచింది. వారు నివసించే పట్టణాన్ని కూడా “మద్” అని అనేవారు. ఈ పట్టణం ఈనాడు కూడా తూర్పు జోర్డాన్ నౌకాశ్రయం “మఆన్”కు దగ్గరలో ఉంది. షుఐబ్ (అ)ను పంపించబడిన జాతి గురించి ఖుర్‌ఆన్‌లో ఒకచోట “మద్‌యన్‌వారు”గా, ఇంకోచోట “అయ్‌కవారు” గా పేర్కొనడం జరిగింది. “అయ్‌క” అంటే అరణ్యము అని అర్థము.

కొందరు వ్యాఖ్యానకర్తలు ఈ రెండూ వేర్వేరు జాతులని, ఆ రెంటి పట్టణాలు కూడా వేరుగా ఉండేవని అభిప్రాయపడ్డారు. షుఐబ్ (అ) ముందు “మద్‌యన్‌వారి” వైపు పంపబడ్డారు. వారిని నాశనం చేసిన తరువాత “అయ్‌క” వారి వైపు పంపబడ్డారు. రెండు జాతులపై వచ్చిన శిక్ష కూడా వేర్వేరుగా ఉంది. “మద్‌యన్” వారు భయంకరమైన శబ్దం ద్వారా నాశనం చేయబడ్డారు. “అయ్‌క” వారిని భూకంపం ద్వారా నాశనం చేయటం జరిగింది. కొన్ని రోజులు వీరి పట్టణంలో ఉష్ణోగ్రత తీవ్రతరం చేయబడింది. ఆ ఎండకు తట్టుకోలేక ప్రజలు విలవిలలాడారు. వీరికి సమీపంగా అరణ్యంలో దట్టమైన మేఘం వచ్చింది.

అక్కడ దాని నీడ పడింది. చల్లని గాలులు వీయటం ప్రారంభించాయి. ఇది చూసి ప్రజలంతా దాని నీడలో గుమిగూడారు. అప్పుడు మేఘం నుండి అగ్ని వర్షం కురిసింది. భూకంపం కూడా వచ్చింది. ఈ విధంగా ఆ జాతి వారందరూ నాశనమయ్యారని వ్యాఖ్యానించారు. మరికొందరు వ్యాఖ్యానకర్తలు “మద్‌యన్” వారు – అయ్‌కవారు ఒకటే అని, ఆ మూడు రకాల శిక్షలూ వీరిపై పంపడం జరిగిందని, మొదట మేఘం నుండి అగ్ని వర్షం కురిసిందని, ఆ తరువాత భయంకరమైన కేక వినిపించిందని, ఆ తరువాత భూకంపం వచ్చిందని వ్యాఖ్యానించారు. ఏది ఏమైనా ఈ జాతులు ఒకటైనా, రెండైనా, ప్రవక్తను తిరస్కరించిన కారణంగా దైవశిక్ష అవతరించింది. అందువల్ల మనం అల్లాహ్ మరియు ఆయన ప్రవక్త ఆదేశాలను శిరసావహించాలి, తిరస్కరించకూడదు.

షుఐబ్ (అ)ని విశ్వసించిన వారు మొదట వారి మతాన్నే అనుసరించేవారు. తరువాత షుఐబ్ (అ) సందేశం విని ముస్లిములయ్యారు. అయితే షుఐబ్ (అ) మాత్రం ఒక్కరోజు కూడా వారి మతాన్ని అనుసరించలేదు. కాని వారి జాతివారు మాత్రం ఆయన్ని దైవదౌత్యానికి ముందు తమ మతాన్ని అనుసరిస్తున్నాడనే అనుకునేవారు. అందువల్లే మళ్ళీ తమ మతంలోనికి రమ్మని అన్నారు.

9వ వాక్యంలో మద్‌యన్ నాయకులు పరస్పరం సంప్రదింపులు చేయసాగారని, ఒకవేళ మనం షుఐబ్‌ని అనుసరిస్తే మన వ్యాపారం నిలిచిపోతుంది. సత్యమార్గాన్ని అనుసరిస్తే, బాటసారులను దోచుకోవటం మానివేస్తే మన పరిస్థితి, మన అధికారం, మన వైభవం అన్నీ మంట గలిసిపోతాయని, ఇతర జాతులపై మనకున్న ప్రాబల్యం ఉండకుండా పోతుందని ఆలోచించసాగారు.

وَمَآ اَرۡسَلۡنَا فِىۡ قَرۡيَةٍ مِّنۡ نَّبِىٍّ اِلَّاۤ اَخَذۡنَاۤ اَهۡلَهَا
بِالۡبَاۡسَآءِ وَالضَّرَّآءِ لَعَلَّهُمۡ يَضَّرَّعُوۡنَ ﴿94﴾
ثُمَّ بَدَّلۡنَا مَكَانَ السَّيِّئَةِ الۡحَسَنَةَ حَتّٰى عَفَوْا
وَّقَالُوۡا قَدۡ مَسَّ اٰبَآءَنَا الضَّرَّآءُ وَالسَّرَّآءُ
فَاَخَذۡنٰهُمۡ بَغۡتَةً وَّهُمۡ لَا يَشۡعُرُوۡنَ ﴿95﴾
وَلَوۡ اَنَّ اَهۡلَ الۡقُرٰٓى اٰمَنُوۡا وَاتَّقَوۡا لَفَتَحۡنَا
عَلَيۡهِمۡ بَرَكٰتٍ مِّنَ السَّمَآءِ وَالۡاَرۡضِ وَلٰـكِنۡ
كَذَّبُوۡا فَاَخَذۡنٰهُمۡ بِمَا كَانُوۡا يَكۡسِبُوۡنَ ﴿96﴾
اَفَاَمِنَ اَهۡلُ الۡقُرٰٓى اَنۡ يَّاۡتِيَهُمۡ بَاۡسُنَا بَيَاتًا
وَّهُمۡ نَآٮِٕمُوۡنَ ؕ ﴿97﴾
اَوَاَمِنَ اَهۡلُ الۡقُرٰٓى اَنۡ يَّاۡتِيَهُمۡ بَاۡسُنَا ضُحًى
وَّهُمۡ يَلۡعَبُوۡنَ ﴿98﴾
اَفَاَمِنُوۡا مَكۡرَ اللّٰهِ ۚ فَلَا يَاۡمَنُ مَكۡرَ اللّٰهِ اِلَّا
الۡقَوۡمُ الۡخٰسِرُوۡنَ ﴿99﴾ ع 12 6 2
اَوَلَمۡ يَهۡدِ لِلَّذِيۡنَ يَرِثُوۡنَ الۡاَرۡضَ مِنۡۢ بَعۡدِ
اَهۡلِهَاۤ اَنۡ لَّوۡ نَشَآءُ اَصَبۡنٰهُمۡ بِذُنُوۡبِهِمۡ ۚ وَنَطۡبَعُ
عَلٰى قُلُوۡبِهِمۡ فَهُمۡ لَا يَسۡمَعُوۡنَ ﴿100﴾
تِلۡكَ الۡقُرٰى نَقُصُّ عَلَيۡكَ مِنۡ اَنۡۢبَآٮِٕهَا ۚ وَلَقَدۡ
جَآءَتۡهُمۡ رُسُلُهُمۡ بِالۡبَيِّنٰتِ ۚ فَمَا كَانُوۡا
لِيُؤۡمِنُوۡا بِمَا كَذَّبُوۡا مِنۡ قَبۡلُ ؕ كَذٰلِكَ يَطۡبَعُ
اللّٰهُ عَلٰى قُلُوۡبِ الۡكٰفِرِيۡنَ ﴿101﴾

(94) మేము ఏ పట్టణానికి ప్రవక్తను పంపినా ఆ పట్టణ ప్రజలను మొదట లేమికీ, కష్టాలకూ గురిచెయ్యకుండా ఉండటం జరగలేదు, మా ఉద్దేశం వారు వినమ్రులు కావాలనే. (95) తరువాత మేము వారి చెడు స్థితిని మంచి స్థితిగా మార్చాము. చివరకు వారు ఇలా అన్నారు : “మంచిరోజులు చెడ్డరోజులు అనేవి మా పూర్వీకులకు కూడా వచ్చేవి. తుదకు వారికి ఏమాత్రం తెలియని స్థితిలో మేము వారిని అకస్మాత్తుగా పట్టుకున్నాము. (96) నగర ప్రజలు విశ్వసించి, భయభక్తులను అవలంబించి ఉన్నట్లయితే మేము వారికొరకు భూమ్యాకాశాల్లోని శుభాల ద్వారాలను తెరచి ఉండేవారము. కాని వారు తిరస్కరించారు, కనుక మేము వారిని వారి సంపాదన కారణంగా పట్టుకున్నాము. (97) మా శిక్ష రాత్రి సమయంలో వారు గాఢనిద్రలో ఉన్నప్పుడు వారిపై అకస్మాత్తుగా వచ్చి పడదని, నగర ప్రజలు నిర్భయంగా ఉన్నారా? (98) లేదా కఠినమైన మా శిక్ష పగటివేళ వారు ఆడుకుంటున్నప్పుడు వారిపై హఠాత్తుగా పడదనే ధీమాలో ఉన్నారా వారు? (99) వీరికి అల్లాహ్ ఎత్తుగడ అంటే భయం లేదా? వాస్తవానికి నాశనం కాబోయే జాతి మాత్రమే అల్లాహ్ ఎత్తుగడ అంటే నిర్భయంగా ఉంటుంది.

(100) పూర్వపు జాతుల తరువాత భూమికి వారసులయ్యే ప్రజలను మేము కోరితే వారి నేరాలకుగాను వారిని పట్టుకోగలం. ఇంకా వారి హృదయాలపై ముద్ర వేయగలం, దానివల్ల వారు వినలేరనే యదార్థం ఏ గుణపాఠాన్నీ నేర్పలేదా? (101) ఎవరి గాథలను మేము మీకు వినిపిస్తున్నామో ఆ జాతుల వారి వద్దకు వారి ప్రవక్తలు స్పష్టమైన సూచనలను తీసుకువచ్చారు. కాని వారు ఒకసారి తిరస్కరించినదానిని మళ్ళీ అంగీకరించేవారు కారు. ఈ విధంగానే మేము తిరస్కారుల హృదయాలపై ముద్ర వేస్తాము.

وَمَا وَجَدْنَا لِاَكْثَرِهِمْ مِّنْ عَهْدٍ ۚ وَاِنْ وَّجَدْنَآ
اَكْثَرَهُمْ لَفٰسِقِيْنَ ﴿102﴾
ثُمَّ بَعَثْنَا مِنْۢ بَعْدِهِمْ مُّوْسٰى بِاٰيٰتِنَآ اِلٰى
فِرْعَوْنَ وَمَلَا۟ئِهٖ فَظَلَمُوْا بِهَا ۚ فَانْظُرْ كَيْفَ
كَانَ عَاقِبَةُ الْمُفْسِدِيْنَ ﴿103﴾
وَقَالَ مُوْسٰى يٰفِرْعَوْنُ اِنِّيْ رَسُوْلٌ مِّنْ رَّبِّ
الْعٰلَمِيْنَ ۙ ﴿104﴾
حَقِيْقٌ عَلٰٓى اَنْ لَّآ اَقُوْلَ عَلَى اللّٰهِ اِلَّا الْحَقَّ ؕ قَدْ
جِئْتُكُمْ بِبَيِّنَةٍ مِّنْ رَّبِّكُمْ فَاَرْسِلْ مَعِيَ بَنِيْٓ
اِسْرَآءِيْلَ ؕ ﴿105﴾
قَالَ اِنْ كُنْتَ جِئْتَ بِاٰيَةٍ فَاْتِ بِهَآ اِنْ كُنْتَ
مِنَ الصّٰدِقِيْنَ ﴿106﴾
فَاَلْقٰى عَصَاهُ فَاِذَا هِيَ ثُعْبَانٌ مُّبِيْنٌ ۚ ﴿107﴾
وَّنَزَعَ يَدَهٗ فَاِذَا هِيَ بَيْضَآءُ لِلنّٰظِرِيْنَ ۚ ﴿108﴾ ع 13 9 3
قَالَ الْمَلَاُ مِنْ قَوْمِ فِرْعَوْنَ اِنَّ هٰذَا لَسٰحِرٌ
عَلِيْمٌ ۙ ﴿109﴾
يُّرِيْدُ اَنْ يُّخْرِجَكُمْ مِّنْ اَرْضِكُمْ ۚ فَمَاذَا
تَاْمُرُوْنَ ﴿110﴾
قَالُوْٓا اَرْجِهْ وَاَخَاهُ وَاَرْسِلْ فِى الْمَدَآئِنِ
حٰشِرِيْنَ ۙ ﴿111﴾ يَاْتُوْكَ بِكُلِّ سٰحِرٍ عَلِيْمٍ ﴿112﴾
وَجَآءَ السَّحَرَةُ فِرْعَوْنَ قَالُوْٓا اِنَّ لَنَا لَاَجْرًا اِنْ
كُنَّا نَحْنُ الْغٰلِبِيْنَ ﴿113﴾

(102) మేము వారిలో చాలామందిని తమ
వాగ్దానాలను పూర్తిచేసేవారుగా చూడలేదు.
నిస్సందేహంగా వారిలో చాలామందిని దుర్మార్గులు
గానే చూసాము. (103) వీరి తరువాత మేము
మూసాను మా సూచనలతో ఫిరౌను, అతని జాతి
నాయకుల వద్దకూ పంపాము. కాని వారు మా
సూచనలపట్ల దుర్మార్గంగా ప్రవర్తించారు. చూడండి,
ఆ దుర్మార్గుల గతి ఏమయిందో!

(104) మూసా ఇలా అన్నాడు : "ఓ ఫిరౌన్! నేను
విశ్వప్రభువు పంపగా వచ్చాను. (105) నా బాధ్యత
కేవలం అల్లాహ్ పేరుతో సత్యం తప్ప మరేదీ
పలకకుండా ఉండటం, నేను మీ వద్దకు మీ ప్రభువు
తరఫు నుండి స్పష్టమైన నిదర్శనం తీసుకొని
వచ్చాను. కనుక నీవు ఇస్రాయీలు సంతానాన్ని నా
వెంట పంపు." (106) ఫిరౌన్ ఇలా అన్నాడు :
"ఒకవేళ నీవు ఏదైనా సూచనను తెస్తే దాన్ని తీసుకు
రా, నీవు సత్యవంతుడివే అయితే. (107) మూసా
తన చేతికర్రను విసిరాడు. అకస్మాత్తుగా అది ఒక
మహా సర్పంగా మారిపోయింది. (108) అతను
తన జేబులో నుండి చేతిని పైకి తీసాడు.
ప్రేక్షకులందరి ముందూ అది మెరవసాగింది.
(109) అప్పుడు ఫిరౌన్ జాతి నాయకులు పరస్పరం
ఇలా అన్నారు : "నిస్సందేహంగా ఈ వ్యక్తి నిపుణత
గల మాంత్రికుడే. (110) మిమ్మల్ని మీ భూమి నుండి
వెళ్ళగొట్టగోరుతున్నాడు. ఇప్పుడేం చేయాలో
చెప్పండి?" (111) వాళ్ళంతా ఫిరౌన్‌కు ఇలా సలహా
ఇచ్చారు : "అతన్నీ, అతని సోదరున్నీ ఆపి ఉంచండి.
పట్టణాలకు వేగుల వాళ్ళను పంపండి.

(112) నిపుణులైన మాంత్రికులందరినీ మీ వద్దకు
తీసుకు రావటానికి," (113) ఈ విధంగా
మాంత్రికులు ఫిరౌన్ వద్దకు వచ్చారు. వారు ఇలా
అన్నారు : "మేము ఒకవేళ గెలిస్తే మాకు దీని
ప్రతిఫలం లభిస్తుందా?"

(114) ఫిరౌన్ ఇలా సమాధానం ఇచ్చాడు, “తప్పకుండా, మీరు మా సాన్నిధ్యానికి చేరువవుతారు.” (115) వారు మూసాతో ఇలా అన్నారు, “నీవు ముందు విసురుతావా లేదా మమ్మల్ని విసరమంటావా? (116) మూసా “సరే మీరే విసరండి” అని అన్నాడు. వారు తమ పాచికలను విసిరి చూపరులను మంత్రముగ్ధుల్ని చేస్తూ హృదయాలను భయకంపితులుగా చేసారు. గొప్ప మాయాజాలాన్ని సృష్టించారు. (117) మేము మూసాకు “నీ చేతి కర్రను పారవెయ్యి” అని సూచించాము. అతను పారవెయ్యగానే క్షణంలో అది వారి కల్పిత మాయాజాలాన్ని మింగివేసింది. (118) ఈ విధంగా సత్యం నిరూపించబడింది. వారు కల్పించిన అసత్యం అసత్యంగా మిగిలిపోయింది. (119) ఫిరౌను, అతని సహచరులు పోటీలో పరాజితులయ్యారు. అంతా తలక్రిందులై, అవమానం పాలయ్యారు. (120) ఇక మాంత్రికుల మాయాజాలం వారిని సాష్టాంగపడేలా చేసింది. (121) వెంటనే వారు ఇలా అన్నారు, “మేము సకల లోకాల ప్రభువును విశ్వసించాము.” ఇంకా (122) మూసా, హారూన్‌ల ప్రభువును. (123) ఫిరౌను ఇలా అన్నాడు, “మీకు నేను అనుమతించకముందే మీరు అతన్ని విశ్వసించారా? నిస్సందేహంగా ఈ నగరం నుండి ప్రజలను తొలగించటానికి మీరంతా కలసి పన్నిన కుట్ర ఇది. అయితే సరే, దీని ఫలితం మీకే తెలుస్తుంది. (124) నేను మీ చేతులనూ, కాళ్ళనూ వ్యతిరేక దిశలో నరికివేస్తాను. తరువాత మీ అందరినీ శిలువనెక్కిస్తాను.

(125) వారు ఇలా సమాధానమిచ్చారు : “నిస్సందేహంగా మేము మరలవలసింది మా ప్రభువు వైపునకే.

قَالَ نَعَمْ وَاِنَّكُمْ لَمِنَ الْمُقَرَّبِيْنَ ﴿114﴾

قَالُوْا يٰمُوْسٰۤى اِمَّاۤ اَنْ تُلْقِيَ وَاِمَّاۤ اَنْ نَّكُوْنَ نَحْنُ الْمُلْقِيْنَ ﴿115﴾

قَالَ اَلْقُوْا ۚ فَلَمَّاۤ اَلْقَوْا سَحَرُوْۤا اَعْيُنَ النَّاسِ وَاسْتَرْهَبُوْهُمْ وَجَآءُوْ بِسِحْرٍ عَظِيْمٍ ﴿116﴾

وَاَوْحَيْنَاۤ اِلٰى مُوْسٰۤى اَنْ اَلْقِ عَصَاكَ ۚ فَاِذَا هِيَ تَلْقَفُ مَا يَاْفِكُوْنَ ۚ ﴿117﴾

فَوَقَعَ الْحَقُّ وَبَطَلَ مَا كَانُوْا يَعْمَلُوْنَ ۚ ﴿118﴾

فَغُلِبُوْا هُنَالِكَ وَانْقَلَبُوْا صٰغِرِيْنَ ۚ ﴿119﴾

وَاُلْقِيَ السَّحَرَةُ سٰجِدِيْنَ ۩ ﴿120﴾

قَالُوْۤا اٰمَنَّا بِرَبِّ الْعٰلَمِيْنَ ۙ ﴿121﴾

رَبِّ مُوْسٰى وَهٰرُوْنَ ﴿122﴾

قَالَ فِرْعَوْنُ اٰمَنْتُمْ بِهٖ قَبْلَ اَنْ اٰذَنَ لَكُمْ ۚ اِنَّ هٰذَا لَمَكْرٌ مَّكَرْتُمُوْهُ فِي الْمَدِيْنَةِ لِتُخْرِجُوْا مِنْهَاۤ اَهْلَهَا ۚ فَسَوْفَ تَعْلَمُوْنَ ﴿123﴾

لَاُقَطِّعَنَّ اَيْدِيَكُمْ وَاَرْجُلَكُمْ مِّنْ خِلَافٍ ثُمَّ لَاُصَلِّبَنَّكُمْ اَجْمَعِيْنَ ﴿124﴾

قَالُوْۤا اِنَّاۤ اِلٰى رَبِّنَا مُنْقَلِبُوْنَ ۚ ﴿125﴾

وَمَا تَنۡقِمُ مِنَّاۤ اِلَّاۤ اَنۡ اٰمَنَّا بِاٰيٰتِ رَبِّنَا لَمَّا
جَآءَتۡنَا ؕ رَبَّنَاۤ اَفۡرِغۡ عَلَيۡنَا صَبۡرًا وَّتَوَفَّنَا
مُسۡلِمِيۡنَ ۧ ﴿126﴾ ع 14 18 4

وَقَالَ الۡمَلَاُ مِنۡ قَوۡمِ فِرۡعَوۡنَ اَتَذَرُ مُوۡسٰى
وَقَوۡمَهٗ لِيُفۡسِدُوۡا فِى الۡاَرۡضِ وَيَذَرَكَ
وَاٰلِهَتَكَ ؕ قَالَ سَنُقَتِّلُ اَبۡنَآءَهُمۡ وَنَسۡتَحۡىٖ
نِسَآءَهُمۡ ۚ وَاِنَّا فَوۡقَهُمۡ قٰهِرُوۡنَ ﴿127﴾

قَالَ مُوۡسٰى لِقَوۡمِهِ اسۡتَعِيۡنُوۡا بِاللّٰهِ وَاصۡبِرُوۡا ۚ
اِنَّ الۡاَرۡضَ لِلّٰهِ ۙ يُوۡرِثُهَا مَنۡ يَّشَآءُ مِنۡ عِبَادِهٖ ؕ
وَالۡعَاقِبَةُ لِلۡمُتَّقِيۡنَ ﴿128﴾

قَالُوۡۤا اُوۡذِيۡنَا مِنۡ قَبۡلِ اَنۡ تَاۡتِيَنَا وَمِنۡۢ بَعۡدِ مَا
جِئۡتَنَا ؕ قَالَ عَسٰى رَبُّكُمۡ اَنۡ يُّهۡلِكَ عَدُوَّكُمۡ
وَيَسۡتَخۡلِفَكُمۡ فِى الۡاَرۡضِ فَيَنۡظُرَ كَيۡفَ
تَعۡمَلُوۡنَ ۧ ﴿129﴾ ع 15 3 5

(126) నీవు కేవలం ఈ విషయంపై పగతీర్చుకోదలిచావు – అది మా ప్రభువు సూచనలు మా ముందుకు వచ్చినపుడు మేము వాటిని విశ్వసించామనేది మాత్రమే. మా ప్రభూ! మాకు సహనం అధికంగా ప్రసాదించు. ఇంకా మమ్మల్ని ముస్లిములుగా ఉన్న స్థితిలోనే మరణం ప్రసాదించు. (127) ఫిరౌనుతో అతని జాతి నాయకులు ఇలా అన్నారు, “మూసాను అతని జాతి వారినీ రాజ్యంలో కల్లోలం వ్యాపింపజేయటానికి, నీ దాస్యాన్నీ, నీ దేవతల దాస్యాన్నీ విడిచిపెట్టటానికీ నీవు స్వేచ్ఛగా వదలి పెడతావా?” ఫిరౌన్ ఇలా అన్నాడు, “నేను వారి కుమారులను చంపివేస్తాను. వారి కుమార్తెలను వదలి పెడతాను. వారిపై మాకు పటిష్ఠమైన అధికారం ఉంది.” (128) మూసా తన జాతి వారితో ఇలా అన్నాడు : “సహాయం కొరకు అల్లాహ్‌ను అర్థించండి, ఓర్పు వహించండి. నిస్సందేహంగా భూమి అల్లాహ్‌దే, తన దాసులలో తాను కోరిన వారిని దానికి వారసులుగా చేస్తాడు. అంతిమ సాఫల్యం దైవభీతి గలవారి కొరకే. (129) వారు ఇలా అన్నారు, “నీవు రాకముందు కూడా మేము హింసించబడ్డాము. ఇప్పుడు నీవు వచ్చిన తర్వాత కూడా.” అప్పుడు మూసా ఇలా పలికాడు, “మీ ప్రభువు మీ శత్రువులను నాశనం చేసి మిమ్మల్ని భూమిలో ప్రతినిధులుగా నియమించే సమయం దగ్గరలోనే ఉంది. మీరెలా ప్రవర్తిస్తారో ఆయన చూస్తాడు.”

94 – 129 ఆయత్‌ల వివరణ : వెనుకటి ఆయత్‌లలో నూహ్, హూద్, సాలిహ్, లూత్ మరియు షుఐబ్ ప్రవక్తల జాతుల పతనం గురించి ప్రస్తావించబడింది. ఎందుకంటే వారు తమ తమ ప్రవక్తలను తిరస్కరించారు.

ఇప్పుడు ఇక్కడ అల్లాహ్ శిక్షించే చట్టాన్ని గురించి వివరిస్తున్నాడు. ఒకజాతి సత్యాన్ని తిరస్కరిస్తే, వారిని హెచ్చరిస్తూ స్వల్పమైన శిక్షలకు గురిచేస్తాను. వాటివల్ల లాభం లేకపోతే వారికి సిరిసంపదలు, అనుగ్రహాలు, పుష్కలంగా ప్రసాదిస్తాను. వారి ధన సంపదల్లో, సంతానంలో అభివృద్ధి ఇస్తాను. భోగవిలాసాల్లో వారు నాకు కృతజ్ఞతలు

https://teluguislam.net/quran/

తెలుపటానికి బదులు వాటిలో మునిగి తేలుతూ తిరస్కారానికి గురవుతారు. అప్పుడు నేను కఠినమైన శిక్షను అవతరింపజేసి వారిని సర్వనాశనం చేసివేస్తాను.

94వ వాక్యంలో ఒక్కొక్క ప్రవక్త గురించి, ఒక్కొక్క జాతి గురించి ప్రత్యేకంగా పేర్కొన్న తర్వాత ఇప్పుడు పూర్తి నియమావళిని పేర్కొనడం జరిగింది. దీన్ని ప్రతీ యుగంలో అల్లాహ్ ప్రవక్తలను పంపించే సమయంలో వీటిని అవలంబిస్తాడు. ఒక ప్రవక్తను ఒక జాతి వైపు పంపించినపుడు మొదట ఆ జాతిని కష్టనష్టాలకు గురిచేయడం జరుగుతుంది. కరువు, దారిద్ర్యం, వ్యాధులు, వ్యాపార నష్టాలు, యుద్ధాల్లో ఓటమి మొదలైన వాటికి గురిచేయటం జరుగుతుంది. దానివల్ల వారు సున్నిత మనస్కులు అవుతారు. దీనివల్ల ఆ జాతి అహంకారం, గర్వం మొదలైనవి తగ్గుతాయి. దాని అహంకారం, శక్తి, మత్తు, ధన సంపదల మత్తు విరిగిపోతుంది. దీనివల్ల తమపై ఒక శక్తి ఉందనీ, అతని చేతుల్లోనే తమ జాతక చక్రం ఉందనీ తెలుసుకోవాలి. తద్వారా వారు హితోపదేశాలు వినడానికి తల ఒగ్గుతారు. తమ ప్రభువు ముందు వినయవిధేయతలతో తల వంచటానికి సిద్ధమౌతారు. ఒకవేళ ఈ అనువైన వాతావరణంలో కూడా వారి మనస్సు సత్యాన్ని స్వీకరించకపోతే ఆ జాతిని ధన సంపదల వ్యామోహానికి గురిచేయటం జరుగుతుంది. ఇక్కడ్నుండి ఆ జాతి వినాశనం మొదలవుతుంది. ఆ జాతి అనుగ్రహాలన్నింటినీ పొంది తన చెడ్డ రోజులను మరచిపోతుంది. ఆ జాతి నాయకులు తమ జాతిని కష్టనష్టాలు ఇవన్నీ అదృష్టం దురదృష్టం కావనీ, ఇవన్నీ వస్తూపోతూ ఉంటాయనే భావనకు గురిచేస్తారు. అందువల్ల కష్టాలు, ఆపదల వల్ల నైతికంగా గుణపాఠం నేర్చుకోవడం, శ్రేయోభిలాషి నుండి బోధనలను గ్రహించి దైవం ముందు తమ నిస్సహాయతను ప్రదర్శించటం ఒక విధమైన బలహీనతగా భావిస్తారు.

ఈ వాక్యాల్లో ఏ నియమాలను గూర్చి పేర్కొనడం జరిగిందో సరిగ్గా ఇవే నియమాలు ముహమ్మద్ ప్రవక్త (స)ను పంపినపుడు కూడా అవలంబించబడ్డాయి. పూర్వ జాతులు ఎలా తమ ప్రవక్తల పట్ల వ్యవహరించారో సూరె ఆరాఫ్ అవతరించబడినప్పుడు ఖురైషులలో ఇలాంటి గుణాలే బహిర్గతం కాసాగాయి. మహాప్రవక్త (స) దైవదౌత్యం తరువాత ఖురైషులు ప్రవక్త (స)కు వ్యతిరేకంగా కఠినంగా వ్యవహరించడం ప్రారంభించారు.

అప్పుడు ముహమ్మద్ ప్రవక్త (స) “ఓ అల్లాహ్! యూసుఫ్ (అ) కాలంలో ఏ విధంగా 7 సంవత్సరాలు కరువు వచ్చిందో అలాంటి కరువుతోనే వీరికి వ్యతిరేకంగా నాకు సహాయపడు” అని ప్రార్థించారు. అల్లాహ్ ఖురైషులను కఠిన దారిద్ర్యానికి గురిచేసాడు. చివరికి పరిస్థితి ఎంతవరకు దిగజారిందంటే ప్రజలు చచ్చిన జంతువులను సయితం తినసాగారు. చర్మాలు, ఎముకలు, ఉన్నిని తినసాగారు. చివరికి మక్కా ప్రజలతో పాటు అబూ సుఫియాన్ కూడా వచ్చి ప్రవక్త (స)తో “మా గురించి అల్లాహ్‌తో దుఆ చేయండి” అని అన్నారు. ప్రవక్త (స) దుఆ వల్ల అల్లాహ్ ఆ గడ్డు దినాలను మంచి దినాలుగా మార్చిన తరువాత వారి గర్వం, తిరస్కారం మునుపటికన్నా అధికం అయిపోయింది. (సహీహ్ బుఖారీ – హ.నెం.4447). సున్నిత మనస్కులుగా మారిపోయిన వారిని కూడా అల్లరి మూకలు, దుర్మార్గులు కష్టనష్టాలు రావటం సహజం అని, ఇవన్నీ కాలం ఎత్తుపల్లాలని పలుకుతూ విశ్వాసుల్ని అడ్డగించడం ప్రారంభించారు. ఇవన్నీ క్రొత్త విషయాలేవీ కావని, వీటికి భయపడి, మోసానికి గురై ప్రవక్త (స) వలలో చిక్కి పోకూడదని ప్రగల్భాలు పలకసాగారు. (వివరాలకు యూనుస్ –21, నహ్ల్ – 112, అల్ మూమినూన్ – 76, అద్దుఖాన్ – 9, 16 ఆయత్‌లను చూడండి).

96వ వాక్యంలో ఇక్కడ అహ్‌లుల్ ఖురా అంటే వెనుకటి వాక్యాల్లో పేర్కొనబడిన తిరస్కారానికి గురైన జాతులుగా విశదపర్చబడింది. ఒకవేళ వారు విశ్వసించి రుజుమార్గాన్ని అవలంబిస్తే అల్లాహ్ వారితో ఈ విధంగా ప్రవర్తించేవాడు కాదు. ఒకసారి అవకాశం ఇచ్చిన తరువాత వారిని శిక్షించడం జరిగేది కాదు. దీనికి విరుద్ధంగా

వారికోసం భూమ్యాకాశాల నుండి అనేక అనుగ్రహాల ద్వారాలను తెరిచేవాడు. ఈ రెండు వాస్తవాలను గురించే విశదపరచబడింది. మొదటిది : ఒక జాతికి వ్యవధిగా ధన సంపదలు ప్రాప్తించబడతాయి. అవి అల్లాహ్ కరుణాకటాక్షాలు కాకుండా వాటిద్వారా పరీక్షించడం జరుగుతుంది. రెండవది : విశ్వాసం మరియు దైవభీతి వల్ల తీర్పుదినం నాడు సాఫల్యం ఎలా లభిస్తుందో అదేవిధంగా ఇహలోకంలో ఒక జాతి వాటిని అవలంబిస్తే వారికి భూమ్యాకాశాల అనుగ్రహాలన్నీ లభిస్తాయి.

99వ వాక్యంలో "మక్ర్" అనే పదం ప్రయోగించబడింది. అంటే కుట్ర అని అర్థం. ఒక వ్యక్తికి తెలియకుండా అతనికి వ్యతిరేకంగా అతన్ని నష్టపరిచే నిర్ణయాన్ని మక్ర్ అంటారు. అందువల్లే అల్లాహ్ గురించి చాలాచోట్ల "ఖైరుల్ మాకిరీన్" అంటే సరైన ఉపాయం చేసుకునేవాడు అని అనడం జరిగింది. అంటే ఈ ఉపాయం సత్కార్యాలకు వర్తిస్తుంది, పాపకార్యాలకూ వర్తిస్తుంది. ఈ వాక్యంలో "అహ్లలుల్ ఖురా"ను ప్రస్తావించి మక్కావారిని వాళ్ళు అల్లాహ్ శిక్ష నుండి తమ్ము తాము రక్షించుకోలేకపోయారని అల్లాహ్ శిక్ష వారిపై రాత్రి సమయంలో కూడా వచ్చింది. పగటివేళ వారు తమ కార్యాల్లో నిమగ్నమయి ఉన్నప్పుడు కూడా వచ్చింది. అల్లాహ్ శిక్ష నుండి తప్పించుకోవటం ఎవరి తరమూ కాదని హెచ్చరించబడింది. అందువల్ల ఎల్లప్పుడూ అల్లాహ్‌కు భయపడుతూ, ఆయన్ని ధ్యానిస్తూ జీవించాలి. దైవశిక్షకు గురికానున్న వాళ్ళే దాన్ని గురించి ఎటువంటి ఆలోచనా, ధ్యాస లేకుండా జీవితం గడుపుతారు.

100వ వాక్యంలో పూర్వపు నాశనమైన జాతిలో ప్రస్తుతం ఉన్న జాతికి ఎన్నో గుణపాఠాలు ఉన్నాయి. ఈ జాతి వివేకంగా ఆలోచిస్తే ఎన్నో విషయాలను గ్రహించగలదు. కొంతకాలం క్రితం తన స్థానంలో సుఖభోగాలలో ఉన్న జాతి నాశనమయ్యిందంటే దానికి కారణమేమిటి? అల్లాహ్ వారిని ఎందుకు శిక్షించాడు? వాటి కారణాలు తెలిసిన తరువాత అలాంటి కార్యాలకు పాల్పడకుండా అల్లాహ్ మరియు అతని ప్రవక్తకు విధేయులై ఉంటే ఇలాంటి జాతి తప్పకుండా సాఫల్యం పొందుతుంది. ఒకవేళ ఆ జాతి చారిత్రక సాక్ష్యాల వల్ల గుణ పాఠం నేర్చుకోకపోతే, తన్ను తాను మరచిపోతే అలాంటి జాతికి ఆలోచించే, ఉపదేశాలను గ్రహించే భాగ్యం కలుగదు. అల్లాహ్ చట్టంలో కళ్ళు మూసుకున్న వాడికి బలవంతంగా వెలుగును చూపించడం జరగదు.

101వ వాక్యంలో "బయ్యినాత్' అంటే సాక్ష్యాధారాలు, జ్ఞాపికలు, మహిమలు, సూచనలు అని అర్థం. అంటే మేము ప్రవక్తల ద్వారా సర్వవిధాలా వారిని ఉపదేశించిన తరువాతే వారిని నాశనం చేయడం జరిగింది. బనీ ఇస్రాయీల్ 15వ వాక్యంలో 'మేము ప్రవక్తను పంపనంత వరకు, వారిని శిక్షించము' అని అనబడింది. (తఫ్సీర్ అహ్సనుల్ బయాన్). వారి హృదయాలపై సీలు వేయడం అంటే, ప్రవక్త వారి వద్దకు వచ్చినపుడు వారు వారిని విశ్వసించలేదు. ఎందుకంటే అంతకుముందు వారు సత్యాన్ని తిరస్కరించి ఉన్నారు. అంటే ముందు చేసిన పాపం కారణంగా వారికి విశ్వసించే భాగ్యం కలుగలేదు. దాన్నే తరువాతి వాక్యంలో సీలు వేయడంగా గుర్తించబడింది. ఇంకా సూర అన్ ఆమ్ 110వ వాక్యంలో "వీరు ఎలాంటి నీచులో మీకు తెలుసా? వారి వద్దకు సూచనలు వచ్చినప్పటికీ వారు విశ్వసించరు. మేము వారి హృదయాలనూ, కళ్ళను త్రిప్పివేస్తాము. మొదటిసారి కూడా వారు విశ్వసించలేదు." (తఫ్సీర్ అహ్సనుల్ బయాన్)

102వ వాక్యంలో కొందరు ఆత్మలు చేసిన ప్రమాణం అనీ, మరికొందరు శిక్ష నుండి తప్పించుకోవటానికి ప్రవక్తలతో చేసిన ప్రమాణాలు అని, మరికొందరు సామాన్యంగా పరస్పరం చేసే ప్రమాణాలు అని భావిస్తున్నారు. వాగ్దాన భంగం ఎవరితో చేసినాసరే పాపకార్యమే. (తఫ్సీర్ అహ్సనుల్ బయాన్)

103వ వాక్యంలో వెనుకటి వాక్యంలో నూహ్ (అ), హూద్ (అ), సాలిహ్ (అ), లూత్ (అ), మరియు షుఐబ్ (అ) మొదలైన ప్రవక్తల, వారి జాతుల గురించి ప్రస్తావించిన తరువాత మూసా (అ) వృత్తాంతాన్ని ఇతర ప్రవక్తల

కన్నా వివరంగా పేర్కొనడం జరిగింది. ఎందుకంటే ఆయనకు ఇవ్వబడిన మహిమలు ఇతరులకన్నా అధికంగానూ, దృఢంగానూ ఉన్నాయి. ఇదేవిధంగా బనీ ఇస్రాయీల్‌లో అజ్ఞానం, ధిక్కారం కూడా ఇతరుల కన్నా అధికంగానే ఉండేది. ఖురైషీలను హెచ్చరించడానికే పూర్వ ప్రవక్తల గురించి ప్రస్తావించడం జరిగింది. ఏ గీటురాయి ద్వారా వారిని పరీక్షించడం జరిగిందో ఆ గీటురాయే మీ ముందు ఉంది. ఒకవేళ మీరు కూడా తమ ప్రవక్తను తిరస్కరిస్తే ఆ పర్యవసానాన్నే మీరూ రుచి చూడవలసి ఉంటుంది.

105వ వాక్యంలో మూసా (అ) ఫిరౌన్‌తో “నేను విశ్వప్రభువు ప్రవక్తనని, ఇంకా నాకు అల్లాహ్‌పై అసత్యపు అభాండాలు వేసే హక్కు లేదని, సత్య సందేశం ఇవ్వబడిన ప్రవక్తలందరూ అమానతుదారుగా వ్యవహరిస్తారని, ఇందులో హెచ్చుతగ్గులు చేయడం మోసం అవుతుందని, ఇంకా ప్రవక్తలందరూ పాపాలకు అతీతులని” చెప్పారు. అందువల్ల మీరందరూ నన్ను విశ్వసించాలి. సత్యం మీ ముందుంది. నేను ఏనాడూ అబద్ధం పలకలేదు, ఏనాడూ మోసం చేయలేదు. దీనికి తోడు నా వాదనను ఈ మహిమలు సమర్థిస్తున్నాయి. అందువల్ల మీరందరూ నా మాట నమ్మాలి, నన్ను విశ్వసించాలి. మూసా (అ) రెండు విషయాల గురించి ప్రచారం చేసారు. మొదటిది : అల్లాహ్‌నే ఆరాధించాలి. విగ్రహాల్ని తిరస్కరించాలి. రెండవది : ముస్లిములైన ఇస్రాయీల్ జాతి వారిని బానిసత్వం నుండి విడుదల చేసి నాతో పంపాలి.

107 – 112 వాక్యాల్లో మూసా (అ) రెండు మహిమలను ప్రదర్శించారు. వాటిని 107 – 112 వాక్యాల్లో ప్రస్తావించటం జరిగింది. ఎందుకంటే మూసా (అ) కాలంలో మంత్రవిద్య, మాయాజాలం, కనికట్టు మొదలైనవి ప్రాముఖ్యాన్ని పొందాయి. వీటికే ఫిరౌన్ అతని మంత్రులు ప్రాధాన్యతనిచ్చేవారు.

ఈ రెండు సంఘటనల్ని కూడా వారు మంత్ర విద్యగానే భావించి మంత్రగాళ్ళ ద్వారా మూసా (అ)ను ఓడించటానికి కుట్రపన్నారు. సూరె తాహా 57 – 59 వాక్యాల్లో అల్లాహ్ ఇలా ఆదేశించాడు : ఫిరౌన్ అతని సభికులు ఇలా అన్నారు : “ఓ మూసా! నీవు నీ మంత్రవిద్య ద్వారా మమ్మల్ని మా భూమి నుండి వెళ్ళగొట్టాలనుకుంటున్నావా? మేము కూడా దీనికి సమాధానంగా మంత్రవిద్యను తీసుకువస్తాము. స్థానం సమయం నిర్ణయం కావాలి. మనమందరం దీనికి కట్టుబడి ఉండాలి.” మూసా (అ) దినాన్ని, సమయాన్ని నిర్ణయించారు. ఈ విధంగా ప్రజలు అక్కడ వేల సంఖ్యలో హాజరయ్యారు. (తఫ్సీర్ అహ్సనుల్ బయాన్)

113వ వాక్యంలో – మాంత్రికులు సుఖాలను కోరేవారు. తమ సుఖాల కోసమే మంత్ర తంత్ర విద్యలు చేసేవారు. వారు ఈ అవకాశాన్ని చూసి, ఇప్పుడు రారాజుకు మన అవసరం ఉంది. దీనివల్ల మనం ఎలాగైనా లాభం పొందాలి. వెంటనే వారు తమ కష్టానికి ప్రతిఫలం కోరారు. దీనిపై ఫిరౌన్, ప్రతిఫలమే కాదు, మీకు నా కొలువులో ప్రత్యేక స్థానాన్ని ఇస్తానని అన్నాడు. మంత్ర విద్య, మహిమలో చాలా తేడా ఉంది. మాంత్రికులు మంత్ర విద్య ప్రదర్శించినందుకు ప్రతిఫలం కోరుతారు.

కాని ప్రవక్తలు మహిమలు ప్రదర్శించి ప్రతిఫలాన్ని ఆశించరు. వారు మహిమలు ప్రదర్శించినా, సందేశ ప్రచారం చేసినా దానికి ఎలాంటి ప్రతిఫలాన్ని కోరరు. ఇంకా దాన్ని వ్యతిరేకిస్తూ, వీటికి ప్రతిఫలంగా మేము మీతో ఏదీ కోరడం లేదని అంటారు. (సూరె సాద్ – 86)

114 – 126 వాక్యాల వ్యాఖ్యానం : ఈ మాంత్రికులకు – యూదుల మాంత్రికులకూ వ్యత్యాసం ఉండేది. వీరు కేవలం తమ సంపాదన కోసం మంత్రతంత్రాలను ప్రదర్శించేవారు. రాజు కొలువులో ప్రవేశపంచినపుడు ఈనాడు ఒక గొప్ప ప్రవక్తతో పోటీ ఉందని వీరికి మాత్రం తెలియదు. ఒక క్రొత్త మాంత్రికుడు వచ్చాడని, అతను తన చేతి కర్రను విసిరితే పాముగా అయిపోతుందని, చంకలో నుండి చేయి తీస్తే అది మెరుస్తుందని వారికి

وَلَقَدْ اَخَذْنَاۤ اٰلَ فِرْعَوْنَ بِالسِّنِيْنَ وَنَقْصٍ مِّنَ
الثَّمَرٰتِ لَعَلَّهُمْ يَذَّكَّرُوْنَ﴿130﴾
فَاِذَا جَآءَتْهُمُ الْحَسَنَةُ قَالُوْا لَنَا هٰذِهٖ ۚ وَاِنْ
تُصِبْهُمْ سَيِّئَةٌ يَّطَّيَّرُوْا بِمُوْسٰى وَمَنْ مَّعَهٗ ؕ اَلَاۤ
اِنَّمَا طٰٓئِرُهُمْ عِنْدَ اللّٰهِ وَلٰكِنَّ اَكْثَرَهُمْ لَا
يَعْلَمُوْنَ﴿131﴾

(130) మేము ఫిరౌన్ జాతిని ఎన్నో సంవత్సరాల వరకు కరువుకూ, పంటల నష్టాలకూ గురిచేసాము. వారు గ్రహించాలనీ (131) కాని వారి స్థితి ఎలా ఉండేదంటే, మంచిరోజులు వచ్చినపుడు వారు, "దీనికే మేము అర్హులం" అని అనేవారు. గడ్డురోజులు వచ్చినపుడు వారు మూసాను, అతని అనుచరులనూ తమకు అపశకునంగా భావించేవారు. వాస్తవానికి వారి అపశకునం అల్లాహ్ చేతుల్లోనే ఉంది. కాని వారిలో చాలామంది జ్ఞానానికి దూరంగా ఉన్నారు.

తెలియజేయబడింది. వీరందరూ ఈ ప్రదర్శనల కొరకు సిద్ధమై వచ్చారు. వీరకి తమ సామర్థ్యంపై గర్వం ఉండేది. అందువల్లే వారు మూసా (అ)తో, ముందు నువ్వు విసురుతావా లేక మేము విసరాలా? అని ఛాలెంజి చేసారు. అయితే వారే ముందు విసరాలని, దానికి సమాధానంగా మూసా (అ) తన బాధ్యతను నిర్వర్తించాలనీ అల్లాహ్ నిర్ణయించాడు. అందువల్ల అల్లాహ్ ఆజ్ఞ ప్రకారం "ముందు మీరే విసరండని" మూసా (అ) అన్నారు. చూస్తూ ఉండగానే మాంత్రికులు తమ సామర్థ్యాన్ని ప్రదర్శించారు. త్రాళ్ళు, చేతికర్రలూ విసిరారు. అకస్మాత్తుగా అవి పాముల్లా మారి నిండు సభలో బుసలు కొట్టసాగాయి. వాస్తవంగా అవి పాములు కావు. కాని ప్రజల కళ్ళకు అవి పాముల్లా కనబడసాగాయి. అప్పుడు అల్లాహ్ మూసాతో తన చేతి కర్రను విసరమని ఆదేశించాడు. అకస్మాత్తుగా అతని చేతి కర్ర మహా సర్పంగా మారి, మాంత్రికుల పాములన్నింటినీ మ్రింగసాగింది. మాంత్రికుల శ్రమంతా వృథా అయ్యింది. అప్పుడు మాంత్రికులంతా మూసాది మంత్రం కాదని, మూసా (అ) ప్రవక్త అనీ, మూసా (అ) సందేశ ప్రచారం సత్యమని ఒప్పుకున్నారు. సత్యం వారి ముందు బహిర్గతం కాగానే వారందరూ వెంటనే సాష్టాంగప్రణామం చేసి తాము ముస్లిములమని ప్రకటించారు. ఫిరౌన్, అతని సభికులు తాము పన్నిన పన్నాగం తమపైనే పడిందని ఊహించి మాంత్రికులకు హెచ్చరికలు చేయడం, భయభ్రాంతులు చేయడం ప్రారంభించారు. కాని అప్పటికే మాంత్రికులు విశ్వాసంతో తమ హృదయాలు నింపుకొని ఉన్నారు. ఈ కారణంగా వారు కష్టనష్టాలు భరించటానికి సిద్ధమయ్యారు. కాని ఇస్లాంను విడువడానికి మాత్రం సంసిద్ధత వ్యక్తం చేయలేదు.

127వ వాక్యంలో ప్రతి యుగంలో పాపాత్ములు కల్లోలాలు సృష్టిస్తూ పుణ్యాత్ములను కల్లోలాలను సృష్టించేవారుగా, ఉపద్రవాలను ప్రోత్సహించేవారుగా, రుజుమార్గాన్ని ఏకత్వాన్ని భ్రష్టత్వంగా పేర్కొంటారు. కుమారులను నరికివేసే ఆలోచన ఎందుకంటే వారి సంతతి అభివృద్ధి చెందకూడదని. వారి కుమార్తెలను విడిచిపెట్టడం ఎందుకంటే స్త్రీలు పురుషులను ఎదుర్కోలేరని. వీరిని తమ దాసీలుగా చేసి హింసించవచ్చుని. (అహ్సనుల్ బయాన్)

128వ వాక్యంలో మూసాకు ముందు మరియు మూసా కాలంలో, ఇంకా మాంత్రికులు ఇస్లాం స్వీకరించిన తర్వాత వారిపై జరిగిన అత్యాచారాలను, హింసలను సూచించడం జరిగింది.

129వ వాక్యంలో మూసా (అ) వారితో భయం, విచారం చెందవద్దని, అతి త్వరలో మీ శత్రువు నాశనం అవుతాడని, మీకు అధికారం ప్రసాదిస్తాడని అక్కడి నుండి మిమ్మల్ని పరీక్షించడం ప్రారంభం అవుతుందని, ఇప్పుడు మీకు కష్టనష్టాల ద్వారా పరీక్షించడం జరుగుతుందని, తరువాత అనుగ్రహాలన్నిటినీ ప్రసాదించి అధికారం, ప్రభుత్వం ఇచ్చి పరీక్షించడం జరుగుతుందని బోధించారు. (తఫ్సీర్ అహ్సనుల్ బయాన్)

https://teluguislam.net/quran/

وَقَالُوْا مَهْمَا تَأْتِنَا بِهٖ مِنْ اٰيَةٍ لِّتَسْحَرَنَا بِهَا ۙ فَمَا
نَحْنُ لَكَ بِمُؤْمِنِيْنَ ﴿132﴾
فَاَرْسَلْنَا عَلَيْهِمُ الطُّوْفَانَ وَالْجَرَادَ وَالْقُمَّلَ
وَالضَّفَادِعَ وَالدَّمَ اٰيٰتٍ مُّفَصَّلٰتٍ ۫
فَاسْتَكْبَرُوْا وَكَانُوْا قَوْمًا مُّجْرِمِيْنَ ﴿133﴾

(132) వారు మూసాతో ఇలా అన్నారు, “నీవు మమ్మల్ని మంత్రాలకు గురిచేయటానికి ఏ మంత్రం ప్రదర్శించినా మేము నిన్ను విశ్వసించేవాళ్ళం మాత్రం కాము.” (133) మేము వారిపైకి తుఫానును పంపాము, మిడతల దండును, పేలును, కప్పలను, రక్తాన్ని ప్రయోగించాము. ఈ సూచనలన్నిటినీ ప్రత్యేకంగా ప్రయోగించాము. కాని వారు అహంకారంగానే ప్రవర్తించారు. వారు మహా నేరస్తులు.

وَلَمَّا وَقَعَ عَلَيْهِمُ الرِّجْزُ قَالُوْا يٰمُوْسَى ادْعُ لَنَا
رَبَّكَ بِمَا عَهِدَ عِنْدَكَ ۚ لَئِنْ كَشَفْتَ عَنَّا
الرِّجْزَ لَنُؤْمِنَنَّ لَكَ وَلَنُرْسِلَنَّ مَعَكَ بَنِيْٓ
اِسْرَآءِيْلَ ۚ ﴿134﴾
فَلَمَّا كَشَفْنَا عَنْهُمُ الرِّجْزَ اِلٰٓى اَجَلٍ هُمْ بٰلِغُوْهُ
اِذَا هُمْ يَنْكُثُوْنَ ﴿135﴾

(134) ఆపద వారిపై అవతరించిన ప్రతిసారీ ఇలా అనేవారు : “ఓ మూసా! నీకు నీ ప్రభువు తరపు నుండి లభించిన వాగ్దానం ఆధారంగా మా కొరకు ప్రార్థించు. నీవు మా నుండి ఈ ఆపదను తొలగిస్తే మేము నిన్ను విశ్వసిస్తాము. ఇంకా ఇస్రాయీలు సంతానాన్ని నీ వెంట పంపుతాము.” (135) కాని మేము మా శిక్షను వారి నుండి ఒక నిర్ణీత కాలం వరకు తొలగించినప్పుడల్లా వారు తప్పకుండా దాన్ని చేరుకోవలసిన వారు తమ వాగ్దానాన్ని భంగం చేసేవారు.

فَانْتَقَمْنَا مِنْهُمْ فَاَغْرَقْنٰهُمْ فِى الْيَمِّ بِاَنَّهُمْ
كَذَّبُوْا بِاٰيٰتِنَا وَكَانُوْا عَنْهَا غٰفِلِيْنَ ﴿136﴾

(136) అప్పుడు మేము వారిపై ప్రతీకారం తీర్చుకున్నాము. వారిని సముద్రంలో ముంచివేసాము. ఎందుకంటే వారు మా సూచనలను తిరస్కరించారు. ఇంకా వాటి పట్ల అలక్ష్యంగా ప్రవర్తించారు.

وَاَوْرَثْنَا الْقَوْمَ الَّذِيْنَ كَانُوْا يُسْتَضْعَفُوْنَ
مَشَارِقَ الْاَرْضِ وَمَغَارِبَهَا الَّتِيْ بٰرَكْنَا فِيْهَا ۗ
وَتَمَّتْ كَلِمَتُ رَبِّكَ الْحُسْنٰى عَلٰى بَنِيْٓ
اِسْرَآءِيْلَ ۙ بِمَا صَبَرُوْا ۗ وَدَمَّرْنَا مَا كَانَ يَصْنَعُ
فِرْعَوْنُ وَقَوْمُهٗ وَمَا كَانُوْا يَعْرِشُوْنَ ﴿137﴾

(137) వారి స్థానంలో బలహీనులైన వారందరినీ మేము తూర్పు పడమరలకు వారసులుగా చేశాము. అందులో మేము శుభాలను నింపాము. ఈ విధంగా నీ ప్రభువు ఇస్రాయీలు సంతతికి చేసిన వాగ్దానం నెరవేరింది. ఎందుకంటే వారు సహనం వహించారు. ఇంకా ఫిరౌన్, అతని జాతి చేసిన నిర్మాణాలన్నింటినీ మేము నేలమట్టం చేసాము.

وَجٰوَزْنَا بِبَنِيْٓ اِسْرَآءِيْلَ الْبَحْرَ فَاَتَوْا عَلٰى قَوْمٍ يَّعْكُفُوْنَ عَلٰٓى اَصْنَامٍ لَّهُمْ ۚ قَالُوْا يٰمُوْسَى اجْعَلْ لَّنَآ اِلٰهًا كَمَا لَهُمْ اٰلِهَةٌ ۭ قَالَ اِنَّكُمْ قَوْمٌ تَجْهَلُوْنَ ﴿138﴾

(138) మేము ఇస్రాయీలు సంతతిని సముద్రాన్ని దాటించాము. తరువాత వారు ఒక జాతి ప్రజల వద్దకు రావటం జరిగింది. ఆ జాతివారు తమ విగ్రహాల ఆరాధనలో నిమగ్నమయి ఉన్నారు. వారు ఇలా అన్నారు : “ఓ మూసా! వాళ్ళలాంటి ఆరాధ్యుడ్ని మా కోసం కూడా తయారు చేయి.” మూసా (అ) ఇలా అన్నాడు, “నిస్సందేహంగా మీరు అజ్ఞానులే

اِنَّ هٰٓؤُلَاۗءِ مُتَبَّرٌ مَّا هُمْ فِيْهِ وَبٰطِلٌ مَّا كَانُوْا يَعْمَلُوْنَ ﴿139﴾

(139) వీరు అవలంబిస్తున్న విధానం నాశనం అయ్యేదే, వారు చేస్తూ ఉన్న పని కూడా అసత్యమైనదే.

قَالَ اَغَيْرَ اللّٰهِ اَبْغِيْكُمْ اِلٰهًا وَّهُوَ فَضَّلَكُمْ عَلَى الْعٰلَمِيْنَ ﴿140﴾

(140) మూసా ఇలా అన్నాడు : “నేను అల్లాహ్‌ను కాదని ఇంకో దైవాన్ని మీ కొరకు అన్వేషించాలా? వాస్తవంగా అల్లాహ్‌యే ప్రపంచంలోని ఇతర జాతుల కంటే మీకు ప్రాముఖ్యాన్ని ప్రసాదించాడు.

وَاِذْ اَنْجَيْنٰكُمْ مِّنْ اٰلِ فِرْعَوْنَ يَسُوْمُوْنَكُمْ سُوْۗءَ الْعَذَابِ ۚ يُقَتِّلُوْنَ اَبْنَاۗءَكُمْ وَيَسْتَحْيُوْنَ نِسَاۗءَكُمْ ۭ وَفِيْ ذٰلِكُمْ بَلَاۗءٌ مِّنْ رَّبِّكُمْ عَظِيْمٌ ﴿141﴾ ۧ

16 ع 12 6

(141) అల్లాహ్ ఇలా సెలవిస్తున్నాడు : “మేము మీకు ఫిరౌన్ ప్రజల బారి నుండి విముక్తి ప్రసాదించిన సందర్భాన్ని గుర్తుకు తెచ్చుకోండి. వారు మిమ్మల్ని ఘోర హింసకు గురిచేసేవారు. మీ కుమారులను వధించేవారు. మీ స్త్రీలను మాత్రం విడిచిపెట్టేవారు. ఇందులో మీ ప్రభువు తరఫు నుండి ఒక కఠిన పరీక్ష ఉండేది.

وَوٰعَدْنَا مُوْسٰى ثَلٰثِيْنَ لَيْلَةً وَّاَتْمَمْنٰهَا بِعَشْرٍ فَتَمَّ مِيْقَاتُ رَبِّهٖٓ اَرْبَعِيْنَ لَيْلَةً ۚ وَقَالَ مُوْسٰى لِاَخِيْهِ هٰرُوْنَ اخْلُفْنِيْ فِيْ قَوْمِيْ وَاَصْلِحْ وَلَا تَتَّبِعْ سَبِيْلَ الْمُفْسِدِيْنَ ﴿142﴾

(142) మేము మూసాకు ముప్పది రాత్రుల వాగ్దానం చేశాము. తరువాత పది రాత్రులు పొడిగించాము. ఈ విధంగా అతని ప్రభువు నిర్ణీత గడువు నలభై రాత్రులు అయింది. మూసా తన సోదరుడైన హారూన్‌తో ఇలా అన్నాడు – “నా తరువాత నీవు నా జాతి వారికి నాయకత్వం వహించు. సరిగ్గా వ్యవహరించు. విచ్ఛిన్నకారుల మార్గాన్ని అవలంబించకు.”

وَلَمَّا جَآءَ مُوسٰى لِمِيْقَاتِنَا وَكَلَّمَهٗ رَبُّهٗ ۙ قَالَ
رَبِّ اَرِنِيْۤ اَنْظُرْ اِلَيْكَ ؕ قَالَ لَنْ تَرٰىنِيْ وَلٰكِنِ
انْظُرْ اِلَى الْجَبَلِ فَاِنِ اسْتَقَرَّ مَكَانَهٗ فَسَوْفَ
تَرٰىنِيْ ۚ فَلَمَّا تَجَلّٰى رَبُّهٗ لِلْجَبَلِ جَعَلَهٗ دَكًّا وَّخَرَّ
مُوسٰى صَعِقًا ۚ فَلَمَّاۤ اَفَاقَ قَالَ سُبْحٰنَكَ تُبْتُ
اِلَيْكَ وَاَنَا اَوَّلُ الْمُؤْمِنِيْنَ ﴿143﴾

قَالَ يٰمُوسٰۤى اِنِّى اصْطَفَيْتُكَ عَلَى النَّاسِ
بِرِسٰلٰتِىْ وَبِكَلَامِىْ ۖ فَخُذْ مَاۤ اٰتَيْتُكَ وَكُنْ مِّنَ
الشّٰكِرِيْنَ ﴿144﴾

وَكَتَبْنَا لَهٗ فِى الْاَلْوَاحِ مِنْ كُلِّ شَىْءٍ مَّوْعِظَةً
وَّتَفْصِيْلًا لِّكُلِّ شَىْءٍ ۚ فَخُذْهَا بِقُوَّةٍ وَّاْمُرْ
قَوْمَكَ يَاْخُذُوْا بِاَحْسَنِهَا ؕ سَاُورِيْكُمْ دَارَ
الْفٰسِقِيْنَ ﴿145﴾

سَاَصْرِفُ عَنْ اٰيٰتِىَ الَّذِيْنَ يَتَكَبَّرُوْنَ فِى
الْاَرْضِ بِغَيْرِ الْحَقِّ ؕ وَاِنْ يَّرَوْا كُلَّ اٰيَةٍ لَّا
يُؤْمِنُوْا بِهَا ۚ وَاِنْ يَّرَوْا سَبِيْلَ الرُّشْدِ لَا
يَتَّخِذُوْهُ سَبِيْلًا ۚ وَاِنْ يَّرَوْا سَبِيْلَ الْغَىِّ
يَتَّخِذُوْهُ سَبِيْلًا ؕ ذٰلِكَ بِاَنَّهُمْ كَذَّبُوْا بِاٰيٰتِنَا
وَكَانُوْا عَنْهَا غٰفِلِيْنَ ﴿146﴾

(143) మేము నిర్ధారించిన గడువు ప్రకారం మూసా (అ) చేరినప్పుడు అతని ప్రభువు అతనితో సంభాషించాడు. అప్పుడు ఇలా మనవి చేసుకున్నాడు : “నా ప్రభూ! నిన్ను చూసే భాగ్యాన్ని ప్రసాదించు.” ఇలా సెలవిచ్చాడు : “నీవు నన్ను చూడలేవు. కాస్త ఆ కొండ వైపుచూడు. అది తన స్థానంలో స్థిరంగా ఉంటే నీవు నన్ను చూడగలవు. ఈ విధంగా అతని ప్రభువు ఆ కొండపై తన తేజస్సును ప్రసరింపజేసి దానిని భస్మం చేసేసాడు. మూసా స్పృహ తప్పిపోయాడు. తెలివి వచ్చిన తర్వాత ఇలా అన్నాడు : “నీవు పరిశుద్ధుడవు, నేను నీ సన్నిధిలో పశ్చాత్తాపం చెందుతున్నాను. ఇంకా అందరికంటే మొదటి విశ్వాసిని నేనే.” (144) అల్లాహ్ ఇలా సెలవిచ్చాడు – “ఓ మూసా! నా సందేశ ప్రచారం చేయటానికి, నాతో సంభాషించటానికి ప్రజలందరికంటే నీకే ప్రాధాన్యత ఇచ్చి నేను నిన్నే ఎన్నుకున్నాను. కనుక నేనిచ్చిన దాన్ని తీసుకో. కృతజ్ఞుడవై ఉండు.

(145) తరువాత మేము ప్రతి రంగానికి చెందిన హితబోధనూ, స్పష్టమైన మార్గదర్శకత్వాన్నీ శిలాఫలకాలపై వ్రాసి మూసాకు ఇచ్చాము. అతనితో ఇలా అన్నాము – “ఈ ఉపదేశాలను దృఢంగా పట్టుకో మరియు వాటి ఉత్తమ భావాలను అనుసరించండని నీ జాతి వారిని ఆజ్ఞాపించు. త్వరలోనే నేను నీకు దుర్మార్గుల గృహాలను చూపిస్తాను. (146) అన్యాయంగా భూమిపై అహంకారంగా ప్రవర్తించిన వారి దృష్టిని నేను నా సూచనల నుండి మరలిస్తాను. వారు సూచనలన్నీ చూసినా వాటిని ఎన్నటికీ విశ్వసించరు. ఒకవేళ ఋజుమార్గాన్ని పొందినా వారు దాన్ని అవలంబించలేరు. వక్రమార్గం కనిపిస్తే వెంటనే ఆ మార్గాన్ని అవలంబిస్తారు. ఇలా ఎందుకు జరిగిందంటే వారు మా సూచనలను తిరస్కరించారు. ఇంకా వాటిపట్ల నిర్లక్ష్యంగా వ్యవహరించారు.

وَالَّذِيْنَ كَذَّبُوْا بِاٰيٰتِنَا وَلِقَآءِ الْاٰخِرَةِ حَبِطَتْ
اَعْمَالُهُمْ ؕ هَلْ يُجْزَوْنَ اِلَّا مَا كَانُوْا
يَعْمَلُوْنَ ﴿147﴾ 17 ع 6 7
وَاتَّخَذَ قَوْمُ مُوْسٰى مِنْۢ بَعْدِهٖ مِنْ حُلِيِّهِمْ عِجْلًا
جَسَدًا لَّهٗ خُوَارٌ ؕ اَلَمْ يَرَوْا اَنَّهٗ لَا يُكَلِّمُهُمْ وَلَا
يَهْدِيْهِمْ سَبِيْلًا ۘ اِتَّخَذُوْهُ وَكَانُوْا ظٰلِمِيْنَ ﴿148﴾
وَلَمَّا سُقِطَ فِيْۤ اَيْدِيْهِمْ وَرَاَوْا اَنَّهُمْ قَدْ ضَلُّوْا ۙ
قَالُوْا لَئِنْ لَّمْ يَرْحَمْنَا رَبُّنَا وَيَغْفِرْ لَنَا لَنَكُوْنَنَّ
مِنَ الْخٰسِرِيْنَ ﴿149﴾

(147) మా సూచనలను, పరలోక సమావేశాన్ని తిరస్కరించిన వారి కర్మలన్నీ వ్యర్థమైపోతాయి. వారు చేసింది తప్ప మరేదైనా ప్రతిఫలం పొందగలరా? (148) మూసా తరువాత అతని జాతి వారు తమ ఆభరణాలతో ఒక ఆవుదూడ విగ్రహాన్ని తయారు చేసారు. దాని నుండి ఒక రకమైన ధ్వని వచ్చేది. అది వారితో మాట్లాడలేదనీ, మార్గదర్శకత్వం చేయలేదనీ వారికి తెలియదా? అయినప్పటికీ వారు దాన్ని ఆరాధ్య దైవంగా భావించుకున్నారు. వారు పరమ దుర్మార్గులు. (149) వారి అంధకారపు తెరలు తొలగిపోయినప్పుడు, తాము వాస్తవానికి మార్గం తప్పామని గ్రహించారు. అప్పుడు ఇలా అన్నారు – “మా ప్రభువు గనుక మాపై దయ చూపకపోతే, మమ్మల్ని మన్నించకపోతే మేము ఘోరంగా నష్టపోతాము.”

130 – 149 ఆయత్‌ల వివరణ :

ఆయత్‌ల మధ్య సంబంధం : వెనుకటి వాక్యాల్లో ముస్లిం పిల్లలు వధింపబడేవారని, అమ్మాయిలను విడిచిపెట్టడం జరిగేదని తెలియజేయబడింది. మూసా జాతి వారు మూసాతో తమరి రాక ముందు కూడా మేము హింసకు గురయ్యేవారం. ఇప్పుడు తమరు ప్రవక్తగా వచ్చిన తరువాత కూడా హింసా దౌర్జన్యాలను భరించాల్సి వస్తుంది అని విన్నవించుకున్నారు. అప్పుడు మూసా (అ), త్వరలో అల్లాహ్ మీ శత్రువును నాశనం చేస్తాడని, మీకు గౌరవం, అధికారం ప్రసాదిస్తాడని ఓదార్చారు. ఇప్పుడు ఈ వాక్యాల్లో అల్లాహ్ ఇస్రాయీల్ సంతతి కొరకు సముద్రంలో మార్గం సృష్టించాడని వారు క్షేమంగా దాన్ని దాటి అవతలి ఒడ్డుకు చేరుతున్నారని, ఫిరౌన్‌ని, అతని సైన్యాన్ని సముద్రం మధ్యలో ముంచి నాశనం చేసాడని, ఈ విధంగా ఆ కాలం ముస్లిములకు విజయాన్ని, సాఫల్యాన్ని అల్లాహ్ ప్రసాదించాడని పేర్కొనబడింది.

130వ వాక్యంలో “ఆలె ఫిరౌన్” అంటే ఫిరౌన్ జాతివారు. “సినీన్” అంటే కరువు కాటకాలు వర్షాలు లేక వృక్షాలు, చెట్లు, పొలాలు చీడ పురుగులకు గురయి పంటలు లేకపోవుట. వారు అత్యాచారాలను, అహంకారాన్ని, తిరస్కార మార్గాన్ని, అజ్ఞానాన్ని వదలి రుజుమార్గం అవలంబిస్తారని ఈ విధంగా వారిని పరీక్షించడం జరిగింది.

131 – 132 వాక్యాల్లో ‘హసనతున్’ అంటే మంచి అంటే పప్పు ధాన్యాలు, పళ్ళు, పంటలూ పుష్కలంగా పండుట. “సయ్యిఅతున్” అంటే చెడు కరువు. దారిద్ర్యం, పంటలు లేకపోవటం. ఫిరౌన్ జాతి వారు తమకు మంచి జరిగితే మా శ్రమకు తగ్గ ప్రతిఫలం అని అంటున్నారు. చెడు జరిగితే ఇదంతా మూసా (అ), అతని అనుచరుల అపశకునం వల్ల జరిగిందని భావిస్తున్నారు. (తఫ్సీర్ అహ్‌సనుల్ బయాన్).

132వ వాక్యంలో వారు సత్య తిరస్కారానికి గురయ్యారని, దైవాదేశాలనూ, మహిమలను కూడా మంత్ర విద్యగానే భావించారని పేర్కొనబడింది.

తుఫాను అంటే వరదలు, అధిక వర్షపాతం. వీటివల్ల ప్రతి వస్తువూ మునిగిపోతుంది. లేదా అధికంగా మరణాలు సంభవించడం. దీనివల్ల ప్రతి ఇంట్లో విచారకరమైన పరిస్థితి ఏర్పడుతుంది. పేను, మిడతలు వారి ధాన్యాల, పళ్ల తోటలను పొలాలను నాశనం చేసేవి. మానవుని శరీరంపై, వెంట్రుకలు లేదా చీడ పురుగులు ఇవి ఆహార ధాన్యాల్లో ఏర్పడి సర్వనాశనం చేస్తాయి. మానవుడు పేళ్ళంటే అసహ్యించుకుంటాడు. వాటి ఆధిక్యత వల్ల అశాంతికి గురవుతాడు. వీటిని దైవ శిక్ష రూపంలో ప్రయోగిస్తే మరీ అంతులేని బాధకు గురవుతాడు. ఇదేవిధంగా చీడ పురుగులు కూడా ఆర్థిక స్థితిని ఛిన్నాభిన్నం చేయటానికి తక్కువేమీ కావు. ఇదేవిధంగా కప్పలు వంటకాల్లో, పడకల్లో, ధాన్యాల్లో ప్రతి చోట కప్పలమయం అయితే మానవుని జీవితం దుర్భరం అయిపోతుంది. రక్తం అంటే త్రాగే ప్రతీ వస్తువూ రక్తంగా మారిపోయేది. ఇవన్నీ దైవ శిక్షల రూపంలో వీరిపై ప్రయోగించడం జరిగింది. (అహ్సనుల్ బయాన్)

135వ వాక్యంలో దైవశిక్ష అవతరించినప్పుడల్లా వారు మూసా (అ) వద్దకు వస్తారు. తమ గురించి దుఆ చేయమని ప్రాధేయపడతారు. ఇంకా విశ్వసిస్తామని, బనీ ఇస్రాయీల్‌కు స్వాతంత్ర్యం ఇస్తామని వాగ్దానాలు చేస్తారు. కాని మూసా (అ) దుఆ ప్రభావం వల్ల శిక్ష దూరం కాగానే వాగ్దానాన్ని భంగం చేసేవారు. స్పష్టమైన సూచనలు వారిముందు పెట్టినమా విశ్వసించని దురదృష్టవంతులుగానే మిగిలారు.

137వ వాక్యంలో ఫిరౌన్ బనీ ఇస్రాయీల్ జాతి వారిని బానిసలుగా చేసుకున్నాడు. దీనికి తోడు వారిపై అత్యాచారాలు చేస్తూ ఉండేవాడు. అందువల్ల ఈజిప్టులో వీరు వెనుకబడిన బలహీనులుగా పరిగణింపబడేవారు. కాని ఇలాంటి వెనుకబడిన వారినీ, బలహీనుల్నీ అల్లాహ్ ప్రభువులుగా అధికారులుగా, నాయకులుగా చేసివేసాడు. వారి భూమి అంటే పాలస్తీనా అని అర్థం. అక్కడ అల్లాహ్ బనీ ఇస్రాయీల్ జాతి వారికి ఆధిక్యతను ప్రసాదించాడు. ఈ విధంగా అల్లాహ్ తన దాసులతో చేసిన వాగ్దానాన్ని పూర్తిచేసి చూపాడు. ఇది సూరె ఖసస్‌లో ఉంది.

138 – 141 వ్యాఖ్యానం ఈ వాక్యంలో బనీ ఇస్రాయీల్ జాతి అజ్ఞానాన్ని, అమాయకత్వాన్నీ, పేర్కొనడం జరిగింది. ఏ అల్లాహ్ అయితే వారిని ఫిరౌన్ నుండి కాపాడి, వారి కళ్ళ ముందే ఫిరౌన్‌ని, అతని సైన్యాన్నీ ముంచివేసి వారిని తన మహిమతో సముద్రం దాటించాడో, సముద్రం దాటిన తరువాత ఆ అల్లాహ్‌నే వదలి తమ స్వహస్తాలతో చెక్కిన విగ్రహాన్ని ఆరాధ్యునిగా ఏర్పాటు చేయాలని విన్నవించుకున్నారు. మూసా (అ) వారి అజ్ఞానానికి సమాధానమిస్తూ ఆ విగ్రహాలు, పూజారులు మిమ్మల్ని మోసానికి గురి చేసాయని, వారి పర్యవసానం, వారి కర్మలూ నాశనం, నష్టం అనీ హెచ్చరించాడు. అల్లాహ్ మీకు ఇన్ని అనుగ్రహాలు ప్రసాదించాడనీ, మీకు ఇతరులపై ప్రాధాన్యతను ప్రసాదించాడనీ, అలాంటి అల్లాహ్‌ను వదలి రాతి, చెక్క విగ్రహాలను ఆరాధించటం చాలా నీచమైన పని, కృతఘ్నత అవుతుందనీ బోధించటం జరిగింది. 141వ వాక్యంలో వీరిని పరీక్షించడాన్ని గురించి వివరించబడింది.

142వ వాక్యంలో బనీ ఇస్రాయీల్ బానిసత్వపు బంధనాల నుండి విముక్తి పొందిన తరువాత దానికొక జీవిత విధానం అవసరం ఏర్పడింది. అందువల్ల అల్లాహ్ మూసా (అ)ని తూర్ కొండపై ముప్పది దినాల కొరకు రమ్మని ఆదేశించాడు. తరువాత 10 రోజులు పెంచి నలభై రోజులుగా నిర్ణయించాడు. ఇక్కడికి వెళ్ళినప్పుడు తన సోదరుణ్ని తన స్థానంలో నియమించాడు. హారూన్ బనీ ఇస్రాయీల్‌ను కనిపెట్టుకొని ఉన్నారు. వారికి మంచిని ఆదేశిస్తూ, చెడుల నుండి వారిస్తూ తన బాధ్యతను నిర్వర్తించారు. (వివరాలకు తైసీరుర్రహ్మాన్, చూడండి)

148వ వాక్యంలో మూసా (అ) తౌరాత్‌ను తీసుకోవటానికి తూర్ కొండవైపు బయల్దేరారు. తొందరపాటుకు పేరుమోసిన ఇస్రాయీల్ జాతి అతన్ని విడిచి ఉండలేకపోయింది. ప్రజలు అనేక విధాలుగా మాట్లాడసాగారు. వీరి

(150) మూసా కోపంతో, విచారంతో తన జాతి వద్దకు మరలి వచ్చి వెంటనే ఇలా అన్నాడు : “నేను లేనప్పుడు మీరు చాలా చెడుగా ప్రవర్తించారు. మీ ప్రభువు ఆజ్ఞ కోసం నిరీక్షించే ఓర్పు కూడా మీలో కొరవడిందా?” అతను శిలా ఫలకాలను విసిరి వేసాడు. తన సోదరుని తల వెంట్రుకలను పట్టుకొని అతన్ని లాగాడు. హారూన్ ఇలా అన్నాడు, “ఓ నా మాతా పుత్రుడా! ఈ ప్రజలు నన్ను ఖాతరు చెయ్యలేదు. ఇంకా నన్ను చంపేసేవారే. కనుక నీవు శత్రువులకు నాపై నవ్వే అవకాశం ఇవ్వకు. నన్ను దుర్మార్గుల్లా చేసి వేయకు. (151) అప్పుడు మూసా ఇలా అన్నాడు : “ప్రభూ! నన్నూ, నా సోదరుణ్ణీ క్షమించు, మమ్మల్ని నీ కారుణ్యంలోనికి ప్రవేశింపజెయ్యి. నీవే అందరికంటే అధికంగా కారుణ్యం ప్రసాదించే వాడవు. (152) ఆవుదూడను ఆరాధ్యదైవంగా చేసుకున్నవారు తప్పకుండా తమ ప్రభువు ఆగ్రహానికి గురవుతారు. ఇంకా ఇహలోకంలో అవమానం పాలవుతారు. అసత్యాలు కల్పించేవారికి మేము ఈ విధంగానే శిక్షిస్తాము. (153) పాపం చేసిన తరువాత పశ్చాత్తాపపడి, విశ్వసించేవారు నిశ్చయంగా నీ ప్రభువును క్షమించేవాడుగా, కరుణించేవాడుగా చూస్తారు. (154) కోపం తగ్గిన తరువాత, మూసా ఆ శిలాఫలకాలను తన చేతుల్లోకి తీసుకున్నాడు. వాటిలో తమ ప్రభువుకు భయపడేవారి కొరకు మార్గదర్శకత్వం మరియు కారుణ్యం ఉన్నాయి.

وَلَمَّا رَجَعَ مُوْسٰۤى اِلٰى قَوْمِهٖ غَضْبَانَ اَسِفًا ۙ
قَالَ بِئْسَمَا خَلَفْتُمُوْنِىْ مِنْۢ بَعْدِىْ ۚ اَعَجِلْتُمْ
اَمْرَ رَبِّكُمْ ۚ وَاَلْقَى الْاَلْوَاحَ وَاَخَذَ بِرَاْسِ اَخِيْهِ
يَجُرُّهٗۤ اِلَيْهِ ؕ قَالَ ابْنَ اُمَّ اِنَّ الْقَوْمَ
اسْتَضْعَفُوْنِىْ وَكَادُوْا يَقْتُلُوْنَنِىْ ۖ فَلَا تُشْمِتْ
بِىَ الْاَعْدَآءَ وَلَا تَجْعَلْنِىْ مَعَ الْقَوْمِ
الظّٰلِمِيْنَ ﴿150﴾
قَالَ رَبِّ اغْفِرْ لِىْ وَلِاَخِىْ وَاَدْخِلْنَا فِىْ رَحْمَتِكَ ۖ
وَاَنْتَ اَرْحَمُ الرّٰحِمِيْنَ ﴿151﴾ 18 ع 4 8
اِنَّ الَّذِيْنَ اتَّخَذُوا الْعِجْلَ سَيَنَالُهُمْ غَضَبٌ
مِّنْ رَّبِّهِمْ وَذِلَّةٌ فِى الْحَيٰوةِ الدُّنْيَا ؕ وَكَذٰلِكَ
نَجْزِى الْمُفْتَرِيْنَ ﴿152﴾
وَالَّذِيْنَ عَمِلُوا السَّيِّاٰتِ ثُمَّ تَابُوْا مِنْۢ بَعْدِهَا
وَاٰمَنُوْۤا اِنَّ رَبَّكَ مِنْۢ بَعْدِهَا لَغَفُوْرٌ رَّحِيْمٌ ﴿153﴾
وَلَمَّا سَكَتَ عَنْ مُّوْسَى الْغَضَبُ اَخَذَ
الْاَلْوَاحَ ۖ وَفِىْ نُسْخَتِهَا هُدًى وَّرَحْمَةٌ لِّلَّذِيْنَ
هُمْ لِرَبِّهِمْ يَرْهَبُوْنَ ﴿154﴾

సంఘంలో చేరిన వంచకుడు, మోసగాడైన సామిరీకి శిల్ప కళ గురించి కొంత జ్ఞానం ఉండేది. అతడు ప్రజల వద్ద నుండి బంగారం, వెండి సేకరించి ఒకచోట చేర్చి ఆవుదూడ రూపంలో ఒక అద్భుత విగ్రహాన్ని తయారు చేసాడు. అందులో నుంచి ఆవుదూడ అరుపు వంటి శబ్దం వచ్చేది. ఈజిప్టు కాలంలో గోపూజ సర్వసామాన్యంగా ఉండేది. అందువల్లే వారు ఆవుదూడ పూజకు ప్రభావితులయ్యారు. వారి ప్రవక్త కొన్నాళ్ళపాటు లేకపోయేసరికి కృత్రిమ ఆరాధ్యుణ్ణి తయారు చేసుకున్నారు.

https://teluguislam.net/quran/

وَاخْتَارَ مُوسَىٰ قَوْمَهُ سَبْعِينَ رَجُلًا
لِّمِيقَاتِنَا ۚ فَلَمَّا أَخَذَتْهُمُ الرَّجْفَةُ قَالَ رَبِّ لَوْ
شِئْتَ أَهْلَكْتَهُم مِّن قَبْلُ وَإِيَّايَ ۖ أَتُهْلِكُنَا
بِمَا فَعَلَ السُّفَهَاءُ مِنَّا ۚ إِنْ هِيَ إِلَّا فِتْنَتُكَ ۖ
تُضِلُّ بِهَا مَن تَشَاءُ وَتَهْدِي مَن تَشَاءُ ۖ أَنتَ
وَلِيُّنَا فَاغْفِرْ لَنَا وَارْحَمْنَا وَأَنتَ خَيْرُ
الْغَافِرِينَ ﴿155﴾
وَاكْتُبْ لَنَا فِي هَٰذِهِ الدُّنْيَا حَسَنَةً وَفِي الْآخِرَةِ
إِنَّا هُدْنَا إِلَيْكَ ۖ قَالَ عَذَابِي أُصِيبُ بِهِ مَنْ
أَشَاءُ ۚ وَرَحْمَتِي وَسِعَتْ كُلَّ شَيْءٍ ۖ فَسَأَكْتُبُهَا
لِلَّذِينَ يَتَّقُونَ وَيُؤْتُونَ الزَّكَاةَ وَالَّذِينَ هُم
بِآيَاتِنَا يُؤْمِنُونَ ﴿156﴾
الَّذِينَ يَتَّبِعُونَ الرَّسُولَ النَّبِيَّ الْأُمِّيَّ الَّذِي
يَجِدُونَهُ مَكْتُوبًا عِندَهُمْ فِي التَّوْرَاةِ
وَالْإِنجِيلِ يَأْمُرُهُم بِالْمَعْرُوفِ وَيَنْهَاهُمْ عَنِ
الْمُنكَرِ وَيُحِلُّ لَهُمُ الطَّيِّبَاتِ وَيُحَرِّمُ عَلَيْهِمُ
الْخَبَائِثَ وَيَضَعُ عَنْهُمْ إِصْرَهُمْ وَالْأَغْلَالَ الَّتِي
كَانَتْ عَلَيْهِمْ ۖ فَالَّذِينَ آمَنُوا بِهِ وَعَزَّرُوهُ
وَنَصَرُوهُ وَاتَّبَعُوا النُّورَ الَّذِي أُنزِلَ مَعَهُ ۙ
أُولَٰئِكَ هُمُ الْمُفْلِحُونَ ﴿157﴾ 19 ع 6 9

(155) మేము ఆదేశించిన సమయానికి హాజరవటానికి మూసా తన జాతి నుండి డెబ్భై మందిని ఎన్నుకున్నాడు. వారిని ఒక తీవ్ర భూకంపం వచ్చి పట్టుకున్నప్పుడు మూసా ఇలా మనవి చేసుకున్నాడు – "నా ప్రభూ! నీవు తలచుకుంటే ముందే వీళ్ళనూ, నన్నూ నాశనం చేసి ఉండేవాడవు. మాలోని కొందరు అజ్ఞానులు చేసిన అపరాధానికి నీవు మా అందరినీ నాశనం చేస్తావా?" ఇది నీవు పెట్టిన ఒక పరీక్ష. నీవు కోరిన వారిని దీనిద్వారా వక్రమార్గానికి గురిచేస్తావు. ఇంకా నీవు కోరిన వారికి మార్గదర్శకత్వాన్ని ప్రసాదిస్తావు. నీవే మా సంరక్షకుడవు. కనుక మమ్మల్ని క్షమించు. మాపై దయచూపు. నీవు అందరికంటే అధికంగా క్షమించేవాడవు. (156) మా కొరకు ఇహలోకపు మేలునూ వ్రాయి, పరలోకపు మేలును కూడా. మేము నీ వైపునకే మరలాము. ఇలా సమాధానం ఇవ్వబడింది – "నేను కోరిన వారిని శిక్షిస్తాను, కాని ప్రతి వస్తువునూ నా కారుణ్యం ఆవరించిఉంది. నేను దానిని నా పట్ల భయభక్తులు కలిగి ఉండేవారి కొరకూ, జకాత్ చెల్లించేవారి కొరకూ, నా వాక్యాలను విశ్వసించేవారి కొరకు వ్రాస్తాను. (157) ఈ ప్రవక్తను నిరక్షరాస్యుడైన సందేశహరుణ్ణి అనుసరించేవారు, ఆయన ప్రస్తావన వారికి తమ వద్ద ఉన్న తౌరాతు, ఇంజీలు గ్రంథాలలో లభిస్తుంది. ఆయన వారికి మంచిని ఆజ్ఞాపిస్తాడు. చెడు నుండి నిరోధిస్తాడు. వారికొరకు పరిశుద్ధమైన వస్తువులను ధర్మసమ్మతం చేస్తాడు. అపరిశుద్ధమైన వాటిని నిషేధిస్తాడు. వారిపై ఉన్న భారాన్ని దించుతాడు. వారు బంధింపబడి ఉన్న శృంఖలాలను త్రెంచుతాడు. కనుక ఆయన్ని విశ్వసించి, సమర్థించి, అతనికి తోడ్పడి, అతనితో పాటు అవతరించబడిన జ్యోతిని అనుసరించేవారు మాత్రమే సాఫల్యం పొందేవారు.

(158) ఓ ముహమ్మద్ ! ఇలా ప్రకటించు : “ఓ మానవులారా! నేను మీ అందరి వైపునకు వచ్చిన అల్లాహ్ ప్రవక్తను. ఆయన భూమ్యాకాశాల సామ్రాజ్యానికి అధిపతి. ఆయన తప్ప మరొక ఆరాధ్యుడు లేడు. ఆయనే జీవితాన్ని ప్రసాదిస్తాడు. ఆయనే మృత్యువును ప్రసాదిస్తాడు. కనుక అల్లాహ్‌ను విశ్వసించండి. ఇంకా అతని నిరక్షరాస్యుడైన ప్రవక్తను కూడా విశ్వసించండి. అతను అల్లాహ్‌ను, ఆయన సూక్తులనూ విశ్వసిస్తాడు. ఆయన్నే అనుసరించండి. మీరు సరైన మార్గం పొందుతారు. (159) మూసా జాతిలో సత్యం ప్రకారం మార్గదర్శకత్వం వహించే, న్యాయం చేసే ఒక వర్గం కూడ ఉండేది. (160) మేము ఆ జాతిని పన్నెండు తెగలుగా విభజించి, వాటిని శాశ్వత సమూహాలుగా తీర్చిదిద్దాము. మూసాను అతని జాతివారు నీళ్ళు అడిగినప్పుడు మేము అతన్ని తన చేతికర్రతో కొండరాయిని కొట్టు అని సంజ్ఞ చేసాము. అప్పుడు ఆ రాయి నుండి పన్నెండు ఊటలు పెల్లుబికాయి. ప్రతి తెగవారు తాము నీళ్ళు పొందే స్థలాన్ని నిర్ణయించుకున్నారు. మేము వారిపై మేఘాల నీడను కల్పించాము. వారిపై మన్న వ సల్వాలను దింపాము. “మేము మీకు ప్రసాదించిన పరిశుద్ధమైన పదార్థాలను తినండి” అని అన్నాము. కాని తరువాత వారు కృతఘ్నుతకు పాల్పడి మాకు అన్యాయం చేయటం కాదు, తమకు తామే అన్యాయం చేసుకున్నారు. (161) వారిని ఇలా ఆజ్ఞాపించడం జరిగింది : “ఈ పట్టణంలోకి పోయి నివసించండి. దాని ద్వారా మీ ఇష్టప్రకారం ఆహారం పొందండి. ఇంకా “హిత్తతున్” అంటూ వెళ్ళండి. సజ్దా చేస్తూ పట్టణ ద్వారంలో ప్రవేశించండి. మేము మీ అపరాధాలను మన్నిస్తాము. మంచి వైఖరి కలిగి ఉండేవారిని అధికంగా అనుగ్రహించి సత్కరిస్తాము.”

قُلْ يٰٓاَيُّهَا النَّاسُ اِنِّيْ رَسُوْلُ اللّٰهِ اِلَيْكُمْ جَمِيْعًا
الَّذِيْ لَهٗ مُلْكُ السَّمٰوٰتِ وَالْاَرْضِ ۚ لَآ اِلٰهَ اِلَّا
هُوَ يُحْيٖ وَيُمِيْتُ ۖ فَاٰمِنُوْا بِاللّٰهِ وَرَسُوْلِهِ النَّبِيِّ
الْاُمِّيِّ الَّذِيْ يُؤْمِنُ بِاللّٰهِ وَكَلِمٰتِهٖ وَاتَّبِعُوْهُ
لَعَلَّكُمْ تَهْتَدُوْنَ ﴿158﴾
وَمِنْ قَوْمِ مُوْسٰٓى اُمَّةٌ يَّهْدُوْنَ بِالْحَقِّ وَبِهٖ
يَعْدِلُوْنَ ﴿159﴾
وَقَطَّعْنٰهُمُ اثْنَتَيْ عَشْرَةَ اَسْبَاطًا اُمَمًا ۗ
وَاَوْحَيْنَآ اِلٰى مُوْسٰٓى اِذِ اسْتَسْقٰهُ قَوْمُهٗٓ اَنِ
اضْرِبْ بِّعَصَاكَ الْحَجَرَ ۚ فَانْۢبَجَسَتْ مِنْهُ اثْنَتَا
عَشْرَةَ عَيْنًا ۗ قَدْ عَلِمَ كُلُّ اُنَاسٍ مَّشْرَبَهُمْ ۗ
وَظَلَّلْنَا عَلَيْهِمُ الْغَمَامَ وَاَنْزَلْنَا عَلَيْهِمُ الْمَنَّ
وَالسَّلْوٰى ۗ كُلُوْا مِنْ طَيِّبٰتِ مَا رَزَقْنٰكُمْ ۗ
وَمَا ظَلَمُوْنَا وَلٰكِنْ كَانُوْٓا اَنْفُسَهُمْ
يَظْلِمُوْنَ ﴿160﴾
وَاِذْ قِيْلَ لَهُمُ اسْكُنُوْا هٰذِهِ الْقَرْيَةَ وَكُلُوْا
مِنْهَا حَيْثُ شِئْتُمْ وَقُوْلُوْا حِطَّةٌ وَّادْخُلُوا
الْبَابَ سُجَّدًا نَّغْفِرْ لَكُمْ خَطِيْٓـٰٔتِكُمْ ۗ سَنَزِيْدُ
الْمُحْسِنِيْنَ ﴿161﴾

(162) కాని వారిలోని దుర్మార్గులు తమకు బోధించబడిన దాన్ని మార్చివేసారు. మేము వారి దుర్మార్గానికి ఫలితంగా వారిపైకి ఆకాశం నుండి శిక్షను పంపాము.

فَبَدَّلَ الَّذِيۡنَ ظَلَمُوۡا مِنۡهُمۡ قَوۡلًا غَيۡرَ الَّذِىۡ
قِيۡلَ لَهُمۡ فَاَرۡسَلۡنَا عَلَيۡهِمۡ رِجۡزًا مِّنَ السَّمَآءِ
بِمَا كَانُوۡا يَظۡلِمُوۡنَ ﴿162﴾ 20 ع 5 10

(163) సముద్రానికి తీరాన ఉన్న ఆ పట్టణాన్ని గురించి కూడా వారిని కొంచెం అడుగు. అక్కడి ప్రజలు సబ్త్ (శనివారం) రోజున దైవాజ్ఞలను ఉల్లంఘించేవారు. ఇంకా చేపలు శనివారం నాడే వారి ముందు ఎగిరెగిరి నీటిపైకి వస్తూ ఉండేవి. ఇతర దినాలలో అవి వచ్చేవి కావు. ఇలా ఎందుకు జరిగిందంటే, మేము వారి అవిధేయతల కారణంగా వారిని పరీక్షకు గురిచేస్తూ ఉండేవారము.

وَسۡـَٔلۡهُمۡ عَنِ الۡقَرۡيَةِ الَّتِىۡ كَانَتۡ حَاضِرَةَ
الۡبَحۡرِۘ اِذۡ يَعۡدُوۡنَ فِى السَّبۡتِ اِذۡ تَاۡتِيۡهِمۡ
حِيۡتَانُهُمۡ يَوۡمَ سَبۡتِهِمۡ شُرَّعًا وَّيَوۡمَ لَا
يَسۡبِتُوۡنَ ۙ لَا تَاۡتِيۡهِمۡ ۛۚ كَذٰلِكَ ۛۚ نَبۡلُوۡهُمۡ بِمَا
كَانُوۡا يَفۡسُقُوۡنَ ﴿163﴾

(164) ఇంకా వారిలోని ఒక వర్గం మరొక వర్గంతో ఇలా అన్నారు : “మీరు హితబోధ ఎందుకు చేస్తున్నారు? అల్లాహ్ నాశనం చేయనున్న వారికి లేదా కఠినంగా శిక్షించనున్నవారికి?” వారు ఇలా సమాధానం ఇచ్చారు : “మేము మీ ప్రభువు ముందు క్షమింపబడటానికి ఇదంతా చేస్తున్నాము. ఇంకా వారు అవిధేయతకు దూరంగా ఉంటారనే ఆశతో చేస్తున్నాము.”

وَاِذۡ قَالَتۡ اُمَّةٌ مِّنۡهُمۡ لِمَ تَعِظُوۡنَ قَوۡمَا ۙ اۨللّٰهُ
مُهۡلِكُهُمۡ اَوۡ مُعَذِّبُهُمۡ عَذَابًا شَدِيۡدًا ؕ قَالُوۡا
مَعۡذِرَةً اِلٰى رَبِّكُمۡ وَلَعَلَّهُمۡ يَتَّقُوۡنَ ﴿164﴾

(165) చివరకు వారు తమకు జ్ఞాపకం చెయ్యబడిన హితబోధను పూర్తిగా విస్మరించినపుడు, మేము చెడు నుండి ప్రజలను వారించే వారిని రక్షించాము. దుర్మార్గులైన వారినందరినీ వారి అవిధేయతల కారణంగా కఠిన శిక్షకు గురిచేశాము.

فَلَمَّا نَسُوۡا مَا ذُكِّرُوۡا بِهٖۤ اَنۡجَيۡنَا الَّذِيۡنَ يَنۡهَوۡنَ
عَنِ السُّوۡٓءِ وَاَخَذۡنَا الَّذِيۡنَ ظَلَمُوۡا بِعَذَابٍۢ
بَـِٔيۡسٍۢ بِمَا كَانُوۡا يَفۡسُقُوۡنَ ﴿165﴾

(166) తరువాత వారు, తాము నిషేధించబడిన దానినే తలబిరుసుతనంలో చేస్తూ పోయారు. అప్పుడు మేము ఇలా అన్నాము, “నీచులు, హీనులూ అయిన కోతులుగా మారిపోండి.”

فَلَمَّا عَتَوۡا عَنۡ مَّا نُهُوۡا عَنۡهُ قُلۡنَا لَهُمۡ كُوۡنُوۡا
قِرَدَةً خٰسِـِٕيۡنَ ﴿166﴾

وَاِذۡ تَاَذَّنَ رَبُّكَ لَيَبۡعَثَنَّ عَلَيۡهِمۡ اِلٰى يَوۡمِ الۡقِيٰمَةِ مَنۡ يَّسُوۡمُهُمۡ سُوۡٓءَ الۡعَذَابِ‌ؕ اِنَّ رَبَّكَ لَسَرِيۡعُ الۡعِقَابِ‌ۖۚ وَاِنَّهٗ لَغَفُوۡرٌ رَّحِيۡمٌ ﴿167﴾

وَقَطَّعۡنٰهُمۡ فِى الۡاَرۡضِ اُمَمًا‌ ۚ مِنۡهُمُ الصّٰلِحُوۡنَ وَمِنۡهُمۡ دُوۡنَ ذٰ لِكَ‌ ۖ وَبَلَوۡنٰهُمۡ بِالۡحَسَنٰتِ وَالسَّيِّاٰتِ لَعَلَّهُمۡ يَرۡجِعُوۡنَ ﴿168﴾

فَخَلَفَ مِنۡۢ بَعۡدِهِمۡ خَلۡفٌ وَّرِثُوا الۡكِتٰبَ يَاۡخُذُوۡنَ عَرَضَ هٰذَا الۡاَدۡنٰى وَيَقُوۡلُوۡنَ سَيُغۡفَرُ لَنَا‌ ۚ وَاِنۡ يَّاۡتِهِمۡ عَرَضٌ مِّثۡلُهٗ يَاۡخُذُوۡهُ‌ ؕ اَلَمۡ يُؤۡخَذۡ عَلَيۡهِمۡ مِّيۡثَاقُ الۡكِتٰبِ اَنۡ لَّا يَقُوۡلُوۡا عَلَى اللّٰهِ اِلَّا الۡحَـقَّ وَدَرَسُوۡا مَا فِيۡهِ‌ ؕ وَالدَّارُ الۡاٰخِرَةُ خَيۡرٌ لِّـلَّذِيۡنَ يَتَّقُوۡنَ‌ ؕ اَفَلَا تَعۡقِلُوۡنَ ﴿169﴾

وَالَّذِيۡنَ يُمَسِّكُوۡنَ بِالۡكِتٰبِ وَاَقَامُوا الصَّلٰوةَ ؕ اِنَّا لَا نُضِيۡعُ اَجۡرَ الۡمُصۡلِحِيۡنَ ﴿170﴾

(167) నీ ప్రభువు ప్రకటించిన సందర్భాన్ని గుర్తుకు తెచ్చుకో – ప్రళయదినం వచ్చే వరకు నేను తప్పకుండా ఇస్రాయీలు సంతతి వారిని తీవ్ర యాతనకు గురిచేసే ప్రజల అదుపులో ఉండేలా చేస్తూ ఉంటాను. నిశ్చయంగా నీ ప్రభువు శిక్షించడంలో వడి గలవాడు. నిశ్చయంగా ఆయన మన్నింపుతో, కరుణతో వ్యవహరించేవాడూను. (168) మేము వారిని భూమిలో ముక్కలు ముక్కలుగా చేసి నానా జాతులుగా విభజించాము. వారిలో కొందరు సజ్జనులు, మరికొందరు దీనికి భిన్నంగా ఉన్నారు. మేము వారిని మంచీ చెడుల ద్వారా పరీక్షకు గురిచేస్తూ వచ్చాము. బహుశా వారు మరలి వస్తారని, (169) ఆపై పూర్వపు తరాల తరువాత అయోగ్యులైన వారు వారికి వారసులయ్యారు. వారు దైవ గ్రంథానికి వారసులై ఉండి కూడా తుచ్ఛమైన ఐహిక లాభాలను సేకరిస్తున్నారు. పైగా ఇలా అంటారు : "మేము క్షమింపబడతామని ఆశిస్తున్నాము." ఆ ఐహిక సంపదే ముందుకు వస్తే, మళ్ళీ దాన్ని వారు తటాలున అందుకుంటారు. సత్యమైన దాన్నే అల్లాహ్ పేరుతో పలకాలని వారి నుండి గ్రంథ ప్రమాణం తీసుకోవడం జరగలేదా? గ్రంథంలో వ్రాయబడి ఉన్న దానిని స్వయంగా వారే చదివారు. పరలోక నివాసం దైవభక్తి పరాయణులకు మాత్రమే మేలైనది. మీరు ఈ మాత్రం దాన్ని గ్రహించలేరా? (170) గ్రంథాన్ని పాటించే, నమాజును స్థాపించే సద్వర్తనుల ప్రతిఫలాన్ని మేము నిశ్చయంగా వృధా చెయ్యము.

150 – 170 ఆయత్‌ల వివరణ :

ఆయత్‌ల సంబంధం : వెనుకటి ఆయత్‌లలో అల్లాహ్ బనీ ఇస్రాయీల్‌కు ప్రసాదించిన అనుగ్రహాలను ప్రస్తావించాడు. ఇప్పుడు ఈ ఆయత్‌లలో బనీ ఇస్రాయీల్ అల్లాహ్ అనుగ్రహాలకు బదులుగా ధిక్కారానికి, అవిధేయతకు పాల్పడ్డారు. ఈ కారణంగా అల్లాహ్ వారిని నీచమైన కోతులుగా మార్చివేసాడని పేర్కొనబడింది. ఈ వాక్యంలో

అల్లాహ్ (త) హారూన్ (అ)ని ఒక ఆరోపణ నుండి విముక్తి ప్రసాదించాడు. దీన్ని యూదులు బలవంతంగా అతనిపై మోపారు. బైబిలులో ఆవుదూడ ఆరాధన సంఘటనను ఈ విధంగా పేర్కొనడం జరిగింది. మూసా (అ) కొండ నుండి దిగడంలో ఆలస్యం అయింది. అప్పుడు బనీ ఇస్రాయీల్ అసహనానికి లోనయి హారూన్ (అ) హారూన్ (అ)తో మా కొరకు ఒక ఆరాధ్యుడు ఏర్పాటు చేయి అని అనగా హారూన్ (అ) వారు కోరిన విధంగా బంగారంతో ఒక ఆవు దూడ విగ్రహాన్ని తయారు చేసాడు. దాన్ని చూసిన వెంటనే బనీ ఇస్రాయీల్ జాతి అంతా ఒకేసారి ఇదే మీ ఆరాధ్య దైవం, ఇదే మిమ్మల్ని ఈజిప్టు నుండి రక్షించింది అని కేకలు వేయసాగారు. ఆ తరువాత హారూన్ (అ) దానికి ఒక మందిరాన్ని ఏర్పాటు చేసారు. అందరినీ ఒక చోట చేర్చి ఆ విగ్రహం ముందు బలి ఇవ్వాలని ప్రకటించారు. బైబిలు (ఖురూజ్ – అధ్యాయం : 32 : 1, 6) ఖుర్‌ఆన్ దీన్ని వివరించి ఈ అసత్య ఆరోపణను ఖండించింది. ఇంకా దీని వాస్తవాన్ని తెలియపరుస్తూ ఈ పాపం హారూన్ (అ)ది కాదని, ఇది సామిరీ కుతంత్రం అని స్పష్టం చేసింది.

157వ వాక్యంలో మూసా (అ) 155వ వాక్యంలో చేసిన దుఆకు 156వాక్యంలో అల్లాహ్ సమాధానం ఇచ్చాడు. “నేను తలచుకున్న వారిని శిక్షిస్తాను. కాని నా కారుణ్యం సమస్త వస్తువులనూ ఆవరించి ఉంది. దీని తరువాత సందర్భాన్ని బట్టి వెంటనే బనీ ఇస్రాయీల్‌కి ముహమ్మద్ ప్రవక్త (స)ని అనుసరించమని సందేశం ఇవ్వబడింది. మీపై దైవ కారుణ్యం అవతరించడానికి మూసా (అ) కాలంలో ఉన్న షరతులే ఈనాడు ఉన్నాయి. ఆయనకు అవిధేయత చూపితే దైవధిక్కారం అవుతుంది. అందువల్ల ప్రవక్త (స)ని అనుసరించండి. తప్పకుండా అల్లాహ్ కారుణ్యం మీ వెంట ఉంటుంది.

159వ వాక్యంలో వ్యాఖ్యానం : వెనుకటి ఆయత్‌లలో బనీ ఇస్రాయీల్ గురించి ప్రస్తావించడం జరిగింది. మధ్యలో అంతిమ దైవప్రవక్త (స)ని స్వీకరించమని పేర్కొనబడింది. మళ్ళీ ప్రధానాంశం గురించి చర్చించటం జరిగింది.

160వ వాక్యం : బనీ ఇస్రాయీల్‌ని 12 తెగలుగా విభజించి సమూహాలుగా చేయడం జరిగింది. సూరె మాయిదా 12వ వాక్యంలో ప్రస్తావించబడిన బనీ ఇస్రాయీల్‌లోని ఒక వర్గాన్ని గురించి సూచించడం జరిగింది. ఈ వాక్యంలో అల్లాహ్ ప్రసాదించిన మూడు వరాలను గురించి ప్రస్తావించడం జరిగింది. (1) మొదటి వరం 12 తెగల కొరకు నీటి వసతి. (2) రెండవది సూర్య రశ్మి నుండి మేఘాల ద్వారా వారిని కాపాడటం జరిగింది. (3) మూడవది: వారి కొరకు ఆహారంగా మన్ వ సల్వాలను దించటం జరిగింది. ఇతర వివరాలకు బఖరహ్ 57 – 60 తైసీరుర్రహ్మాన్ చూడండి.

163వ వాక్యం : సబ్త్ అంటే శనివారం. దీన్ని బనీ ఇస్రాయీల్ కొరకు పర్వదినంగా నియమించటం జరిగింది. అల్లాహ్ బనీ ఇస్రాయీల్ నుండి అనేక తరాలుగా ఈ వాగ్దానాన్ని తీసుకోవటం జరిగింది. అంటే ఈ రోజు ప్రాపంచిక కార్యం ఏదీ తలపెట్టరాదు. ముఖ్యంగా తీర ప్రాంతాలకు చెందిన యూదులను శనివారం చేపల వేట చేయరాదని హెచ్చరించడం జరిగింది. వారి పరీక్ష నిమిత్తం శనివారం నాడే చేపలు అధికంగా వచ్చేవి. ఒడ్డు వరకూ వచ్చి కనబడేవి. ఇతర దినాల్లో ఈ విధంగా వచ్చేవి కావు. కాని వారు దైవ పరీక్షలో విఫలమయ్యారు. ఎందుకంటే వాళ్ళు శనివారం ఒడ్డుకు వచ్చిన చేపలు మళ్ళీ నీటిలోనికి పోకుండా అడ్డుకట్టవేసేవారు. ఆదివారం ఆ చేపలను వేటాడేవారు. అల్లాహ్ వారిని వారి పూర్వపు పాపాల కారణంగా ఈ పరీక్షకు గురిచేసాడు. వారి అవిధేయత బట్టబయలు కావాలని, ఇంకా వారు దైవశిక్షకు అర్హులు అవ్వాలనీ. (తైసీరుర్రహ్మాన్)

166వ వాక్యం : అల్లాహ్ వారి ఈ వాగ్దాన భంగం, వంకలు, సాకుల కారణంగా వారిని కోతులుగా మార్చి శిక్షించాడు.

167వ వాక్యం : ఇకనైనా మీరు మా ఆజ్ఞాపాలన చేయకపోతే, విధేయత పాటించకపోతే మీపై తీర్పుదినం

وَإِذْ نَتَقْنَا الْجَبَلَ فَوْقَهُمْ كَأَنَّهُ ظُلَّةٌ وَّظَنُّوٓا أَنَّهُ
وَاقِعٌۢ بِهِمْ ۚ خُذُوا مَآ ءَاتَيْنٰكُم بِقُوَّةٍ وَّاذْكُرُوا
مَا فِيهِ لَعَلَّكُمْ تَتَّقُونَ ۧ ﴿171﴾ 21 ع 9 11

وَإِذْ أَخَذَ رَبُّكَ مِنۢ بَنِىٓ ءَادَمَ مِن ظُهُورِهِمْ
ذُرِّيَّتَهُمْ وَأَشْهَدَهُمْ عَلَىٰٓ أَنفُسِهِمْ ۚ أَلَسْتُ
بِرَبِّكُمْ ۖ قَالُوا بَلَىٰ ۛ شَهِدْنَآ ۛ أَن تَقُولُوا يَوْمَ
الْقِيٰمَةِ إِنَّا كُنَّا عَنْ هٰذَا غٰفِلِينَ ۙ ﴿172﴾

(171) ఆ సంఘటనను వారికి గుర్తు చేయి – అప్పుడు మేము పర్వతాన్ని పైకెత్తి దానిని ఒక గొడుగుగా వారిపై నిలిపాము. అది తమపై పడుతుందేమో అని వారు భ్రమపడ్డారు. అప్పుడు మేము వారితో ఇలా అన్నాము : "మేము మీకు ప్రసాదించిన గ్రంథాన్ని దృఢంగా పట్టుకోండి. అందులో వ్రాయబడి ఉన్న దానిని జ్ఞాపకం ఉంచుకోండి. దాని ఫలితంగా మీరు చెడు నడతకు దూరంగా ఉండటం జరుగుతుంది. (172) ఓ ప్రవక్తా! ప్రజలకు ఆ సమయాన్ని గురించి గుర్తుచేయి – అప్పుడు నీ ప్రభువు ఆదము సంతతి యొక్క వీపుల నుండి వారి  సంతానాన్ని తీసి, ఇంకా స్వయంగా వారిని వారికే సాక్షులుగా నిలబెట్టి ఇలా అడిగాడు : "నేను మీ ప్రభువును కానా? వారు ఇలా అన్నారు : "నిశ్చయంగా మీరే మా ప్రభువు. మేము దీనికి సాక్ష్యమిస్తున్నాము." మేము ఇలా ఎందుకు చేసామంటే తీర్పుదినం నాడు మీరు "మాకు ఈ విషయం తెలియదు" అని అనకుండా ఉండేందుకు.

వరకు క్రూరమైన పాలకులను నియమిస్తామని హెచ్చరించటం జరిగింది. (తఫ్సీర్ ఇబ్నె కసీర్) – 165వ వాక్యంలో కోతులుగా మార్చబడిన తరువాత కొంతకాలం వరకు సజీవంగా ఉన్నారని, ఆ తరువాత మరణించారని పేర్కొనబడింది. వారి సంతానం వృద్ధి చెందలేదు. ఒక ఉల్లేఖనంలో వారు మూడు రోజుల వరకు సజీవంగా ఉన్నారని, అవిధేయతకు పాల్పడిన ఏ జాతి మూడు రోజుల కంటే అధికంగా సజీవంగా ఉండలేదని పేర్కొనబడింది. (ఇబ్నెకసీర్)

167 – 170 వాక్యాలు : ప్రతి యుగంలో తమ ప్రవక్తలను విశ్వసించేవారు కూడా ఉండేవారు. వారిలో కొందరు ప్రవక్త (స) కాలాన్ని కూడా పొంది ఇస్లాం స్వీకరించారు. మరికొందరు దైవాదేశాలను ధిక్కరించి విశ్వసించలేదు. వీరిలో కొందరు దైవ గ్రంథాన్ని మార్పులకు గురిచేసారు. తమకు లాభం ఉన్న దాన్ని ఉంచేవారు. తమకు నష్టం కలిగించే దాన్ని తౌరాతు నుండి తీసివేసేవారు. తమ ఇష్టం వచ్చినట్లుగా వ్యాఖ్యానించి, తమకు ఇష్టం ఉన్న వాటిని ప్రజల ముందుకు తెచ్చేవారు. ఈ విధంగా వారు తమ్ము తాము నరకానికి గురిచేసేవారు. ఇంకా తమను అల్లాహ్ ప్రశ్నించడం జరగదని భావించేవారు. ఇవన్నీ కేవలం ఇహలోక సుఖం కొరకే చేసేవారు. వీటిని గురించి బఖరహ్ సూరా 179–181, తౌబా సూరా : 34 ఆయత్‌లలో పేర్కొనబడింది. 159వ సూక్తిలో మూసా జాతిలో రుజుమార్గంపై నడిచేవారు కూడా కొందరున్నారని పేర్కొనబడింది. ఇంకా 170వ వాక్యంలో దైవగ్రంథాన్ని అనుసరించేవారి ప్రతిఫలం నాశనం కాదని తెలియజేయబడింది. రెండుచోట్ల స్పష్టంగా వివరణ ఇవ్వబడింది. పుణ్యాత్ముల పుణ్యం వృధా కాదని, ఇంకా వారికి అల్లాహ్ పూర్తి ప్రతిఫలం ప్రసాదిస్తాడని అభయం ఇవ్వబడింది.

أَوْ تَقُولُوٓا إِنَّمَآ أَشْرَكَ ءَابَآؤُنَا مِن قَبْلُ وَكُنَّا
ذُرِّيَّةً مِّنۢ بَعْدِهِمْ ۖ أَفَتُهْلِكُنَا بِمَا فَعَلَ
الْمُبْطِلُونَ ﴿173﴾
وَكَذَٰلِكَ نُفَصِّلُ الْآيَاتِ وَلَعَلَّهُمْ يَرْجِعُونَ ﴿174﴾
وَاتْلُ عَلَيْهِمْ نَبَأَ الَّذِيٓ ءَاتَيْنَٰهُ ءَايَٰتِنَا فَانسَلَخَ
مِنْهَا فَأَتْبَعَهُ الشَّيْطَٰنُ فَكَانَ مِنَ الْغَاوِينَ ﴿175﴾
وَلَوْ شِئْنَا لَرَفَعْنَٰهُ بِهَا وَلَٰكِنَّهُۥٓ أَخْلَدَ إِلَى
الْأَرْضِ وَاتَّبَعَ هَوَىٰهُ ۚ فَمَثَلُهُۥ كَمَثَلِ الْكَلْبِ ۚ
إِن تَحْمِلْ عَلَيْهِ يَلْهَثْ أَوْ تَتْرُكْهُ يَلْهَث ۚ ذَّٰلِكَ
مَثَلُ الْقَوْمِ الَّذِينَ كَذَّبُوا بِـَٔايَٰتِنَا ۚ فَاقْصُصِ
الْقَصَصَ لَعَلَّهُمْ يَتَفَكَّرُونَ ﴿176﴾
سَآءَ مَثَلًا الْقَوْمُ الَّذِينَ كَذَّبُوا بِـَٔايَٰتِنَا
وَأَنفُسَهُمْ كَانُوا يَظْلِمُونَ ﴿177﴾
مَن يَهْدِ اللَّهُ فَهُوَ الْمُهْتَدِي ۖ وَمَن يُضْلِلْ
فَأُولَٰٓئِكَ هُمُ الْخَٰسِرُونَ ﴿178﴾
وَلَقَدْ ذَرَأْنَا لِجَهَنَّمَ كَثِيرًا مِّنَ الْجِنِّ وَالْإِنسِ ۖ
لَهُمْ قُلُوبٌ لَّا يَفْقَهُونَ بِهَا وَلَهُمْ أَعْيُنٌ لَّا
يُبْصِرُونَ بِهَا وَلَهُمْ ءَاذَانٌ لَّا يَسْمَعُونَ بِهَا ۚ
أُولَٰٓئِكَ كَالْأَنْعَٰمِ بَلْ هُمْ أَضَلُّ ۚ أُولَٰٓئِكَ
هُمُ الْغَٰفِلُونَ ﴿179﴾

(173) లేదా "మా తాత ముత్తాతలు మాకంటే ముందే సాటి కల్పించటాన్ని ప్రారంభించారు. మేము వారి సంతతికి జన్మించాము. పాపాత్ములు చేసిన నేరానికి మీరు మమ్మల్ని శిక్షిస్తారా?" అని అనకుండా ఉండటానికి. (174) ఈ విధంగా మేము సూచనలను స్పష్టపరుస్తాము – వారు మరలి రావాలని. (175) ఓ ప్రవక్తా! ఆ వ్యక్తి వృత్తాంతాన్ని వారికి వినిపించు. అతనికి మేము మా వాక్యాల జ్ఞానాన్ని ప్రసాదించాము. కాని అతడు వాటిని పాటించకుండా విముఖుడైపోయాడు. చివరకు షైతాను అతన్ని వెంబడించాడు. ఫలితంగా అతడు మార్గభ్రష్టుల్లో కలిసిపోయాడు. (176) మేము కోరితే అతనికి ఆ వాక్యాల ద్వారా ఔన్నత్యం ప్రసాదించి ఉండేవారము. కాని అతడు ఇహలోకం వైపునకే మ్రొగ్గాడు. మనోకాంక్షలను అనుసరించాడు. అతడి పరిస్థితి కుక్కలా అయిపోయింది. మీరు దానిపై దాడిచేసినా నాలుకను వెళ్ళబెట్టుతుంది. దానిని వదలిపెట్టినా అది తన నాలుకను వెళ్ళబెట్టుతుంది. మా వాక్యాలను తిరస్కరించేవారి ఉదాహరణ కూడా ఇటువంటిదే. నీవు ఈ గాథలను వినిపిస్తూ ఉండు. బహుశా వారు వాటిని గురించి ఆలోచిస్తారేమో! (177) మా వాక్యాలను తిరస్కరించిన వారి ఉదాహరణ చాలా చెడ్డది. వారు తమకు తామే అన్యాయం చేసుకునేవారు. (178) అల్లాహ్ ఎవరికి రుజుమార్గం చూపుతాడో వాడే రుజుమార్గం పొందుతాడు. అల్లాహ్ ఎవరిని మార్గభ్రష్టత్వానికి గురిచేస్తాడో వాడు నాశనమౌతాడు.

(179) చాలామంది జిన్నులనూ, మానవులనూ మేము నరకం కోసమే సృష్టించాము. వారికి హృదయాలు ఉన్నాయి. కాని వారు వాటితో ఆలోచించరు. వారికి కళ్ళు ఉన్నాయి. కాని వారు వాటితో చూడరు. వారికి చెవులు ఉన్నాయి. కాని వారు వాటితో వినరు. వారు పశువుల వంటివారు. కాదు వాటికంటే దిగజారిపోయారు. అలక్ష్యంగా ప్రవర్తిస్తున్నవారు వీరే.

(180) అల్లాహ్‌కు చాలామంచి పేర్లు ఉన్నాయి. ఆయన్ని మంచి పేర్లతోనే వేడుకోండి. అతని మంచి పేర్ల పట్ల అసభ్యంగా ప్రవర్తించేవారికి దూరంగా ఉండండి. వారు చేస్తూ ఉన్నదానికి ప్రతిఫలం పొంది తీరుతారు. (181) మేము సృష్టించిన వారిలో సత్యం ప్రకారం ఉపదేశించే, న్యాయం చేసే ఒక వర్గం కూడా ఉంది. (182) మా వాక్యాలను తిరస్కరించిన వారిని మేము క్రమంగా వారు ఊహించని విధంగా వినాశం వైపునకు తీసుకుపోతాము. (183) నేను వారికి వ్యవధినిస్తున్నాను. నా వ్యూహానికి ఎదురులేదు. (184) తమ మిత్రునిపై మానసిక ప్రభావం ఏదీ పడలేదనే విషయాన్ని వారు ఆలోచించలేదా? అతను కేవలం బహిరంగంగా హెచ్చరించేవాడు మాత్రమే. (185) ఇంకా వారు భూమ్యాకాశాల పని తీరును గురించి ఎప్పుడూ ఆలోచించలేదా? అల్లాహ్ సృష్టించిన ఏ వస్తువునూ వారు కళ్ళు తెరచి చూడలేదా? కనీసం వారి గడువు ముగిసే సమయం ఆసన్నమయిందనే విషయాన్ని కూడా వారు ఆలోచించలేదా? అయితే ఈ హెచ్చరిక తప్పితే మరి దేన్ని వారు విశ్వసిస్తారు. (186) అల్లాహ్ మార్గభ్రష్టుణ్ని చేసిన వారికి మరొక మార్గదర్శకుడు ఎవడూ లేదు. అల్లాహ్ వారిని తమ తలబిరుసు తనంతో తిరగటానికి వదలిపెడతాడు.

وَلِلّٰهِ الْاَسْمَآءُ الْحُسْنٰى فَادْعُوْهُ بِهَا ۪ وَذَرُوا
الَّذِيْنَ يُلْحِدُوْنَ فِيْٓ اَسْمَآئِهٖ ؕ سَيُجْزَوْنَ مَا كَانُوْا
يَعْمَلُوْنَ ﴿180﴾
وَمِمَّنْ خَلَقْنَآ اُمَّةٌ يَّهْدُوْنَ بِالْحَقِّ وَبِهٖ
يَعْدِلُوْنَ ۧ ﴿181﴾
وَالَّذِيْنَ كَذَّبُوْا بِاٰيٰتِنَا سَنَسْتَدْرِجُهُمْ مِّنْ
حَيْثُ لَا يَعْلَمُوْنَ ۚۖ ﴿182﴾
وَاُمْلِيْ لَهُمْ ؕ اِنَّ كَيْدِيْ مَتِيْنٌ ﴿183﴾
اَوَلَمْ يَتَفَكَّرُوْا ٚ مَا بِصَاحِبِهِمْ مِّنْ جِنَّةٍ ؕ اِنْ
هُوَ اِلَّا نَذِيْرٌ مُّبِيْنٌ ﴿184﴾
اَوَلَمْ يَنْظُرُوْا فِيْ مَلَكُوْتِ السَّمٰوٰتِ وَالْاَرْضِ
وَمَا خَلَقَ اللّٰهُ مِنْ شَيْءٍ ۙ وَّاَنْ عَسٰٓى اَنْ يَّكُوْنَ
قَدِ اقْتَرَبَ اَجَلُهُمْ ۚ فَبِاَيِّ حَدِيْثٍ ۭ بَعْدَهٗ
يُؤْمِنُوْنَ ﴿185﴾
مَنْ يُّضْلِلِ اللّٰهُ فَلَا هَادِيَ لَهٗ ؕ وَيَذَرُهُمْ فِيْ
طُغْيَانِهِمْ يَعْمَهُوْنَ ﴿186﴾

ع 22 10 12

171 – 186 ఆయత్‌ల వివరణ

వాక్యాల సంబంధం : వెనుకటి వాక్యాల్లో యూదులు అవిధేయతకు, ధిక్కరణకు పాల్పడ్డారని చెప్పబడింది. అల్లాహ్ వారిపై తూర్ కొండను ఎత్తి ఒకవేళ మీరు తౌరాతు బోధనలపై అమలు చేయకపోతే మీపై ఈ కొండను పడవేయటం జరుగుతుందని హెచ్చరించడం జరిగిందని, అప్పుడు అందరూ భయపడి, ఓ అల్లాహ్! మాపై ఈ కొండను పడవేయవద్దని, మేము తౌరాతుపై అమలు చేస్తామని ప్రార్థించారని చదివాము. కాని వారి నుండి కొండను తప్పించిన తరువాత మళ్ళీ వారు అల్లాహ్ పట్ల అవిధేయులయ్యారు.

ఇదేవిధంగా యూదుల్లో ఒక గొప్ప పండితుడుండేవాడు. అతని పేరు బల్‌అమ్ బిన్ బాఅవ్‌రా. అతడు ధార్మిక పండితుడు. కాని అతడు మనోకాంక్షలకు దాసుడయ్యాడు. అతనికి సత్యంతో అసత్యంతో పని లేదు. ధనం కావాలి. అతని ఉదాహరణ : ఒక కుక్క లాంటిది. కుక్క ముందు ఏదైనా వస్తువును వేసినా వెయ్యకపోయినా అది

తన నాలుకను వెళ్ళబెడుతుంది. ఇంకో కుక్క అటుగా వస్తే దానిపై దాడి చేస్తుంది. యూదులు కూడా ఇటువంటి వారే. వీరు పేరాశ గలవారు. ఐహిక జీవితాన్ని ప్రేమించేవారు. అల్లాహ్ పట్ల అవిధేయులుగా ప్రవర్తించేవారు.

171వ వాక్యం : ఈ వృత్తాంతం గురించి సూరె బఖర 63, 93, సూరె నిసా – 54వ ఆయత్‌లలో ఉంది. ఈ సంఘటన తూర్ కొండ వద్ద జరిగింది. అల్లాహ్ వారితో తౌరాతుపై అమలు చేసే నిమిత్తం వాగ్దానం తీసుకున్నాడు. మరియు వారి మనసులలో దైవభీతి, అల్లాహ్‌తో చేసిన వాగ్దానం ప్రాముఖ్యత ఎల్లప్పుడు వారికి గుర్తుండాలనే ఉద్దేశంతో మూసా (అ) బనీ ఇస్రాయిల్‌ని తీసుకుని తూర్ కొండ వద్దకు వచ్చారు. (తైసీరుర్రహ్మాన్)

172వ వాక్యం : ఈ వాగ్దానానికి గొప్ప ప్రాముఖ్యత ఉంది. ఆదమ్ (అ)ని సృష్టించిన తరువాత అతని నుండి పుట్టే సంతతి అందరితోనూ వాగ్దానం తీసుకోబడింది. దీన్ని గురించి సహీ హదీసులో ఈ విధంగా ఉంది : "అరఫా దినమున 'నోమాన్' అనే చోట అల్లాహ్ ఆదమ్ సంతానం నుండి వాగ్దానం తీసుకున్నాడు. ఆదమ్(అ) వీపు నుండి తీర్పుదినం వరకు పుట్టబోయే సంతానాన్నంతా తీసి తన ముందు నిలబెట్టి వారితో ఇలా అన్నాడు, "నేను మీ ప్రభువును కానా?" అందరూ కలసి "ఎందుకు కాదు? మీరే మా ప్రభువులు" అని సాక్ష్యం ఇచ్చారు. (ముస్నద్ అహ్మద్, సంపుటి 1, పేజీ 272, ముస్తదరక్ హాకిమ్ – సంపుటి 2, పేజి 544). ఏది ఏమైనా మానవులందరూ అల్లాహ్‌యే మా ప్రభువని సాక్ష్యమిచ్చారు. ఆ తరువాత అల్లాహ్ ఈ సాక్ష్యం నేనెందుకు తీసుకున్నానంటే తీర్పుదినం నాడు మాకేం తెలియదని కారణాలు వెదక్కూడదు అని అన్నాడు.

175, 176 వాక్యాలు : ఈ వాక్యంలో దైవగ్రంథ జ్ఞానం ప్రసాదించబడిన ఒక వ్యక్తిని గురించి పేర్కొనబడింది. అతడు అందులో ఉన్న సాక్ష్యాధారాలు, సూచనలు మొదలైన వాటిని గ్రహించి అల్లాహ్‌తో తనసంబంధాన్ని పటిష్ఠపరచుకుంటూ దైవభీతి, పుణ్యకార్యాలు చేస్తూ జీవితం గడపటానికి బదులు ప్రాపంచిక స్వలాభాలకు లోనయి అల్లాహ్ అవిధేయతకు పాల్పడ్డాడు. దైవగ్రంథాన్ని ప్రక్కన పెట్టేసాడు. తన్ను తాను దైవమార్గం నుండి వేరు పరచుకున్నాడు. చివరికి షైతాన్ అతన్ని పట్టుకొని తన స్నేహితుడిగా, అనుచరుడిగా చేసుకొని అతన్ని మార్గభ్రష్టునిగా, అజ్ఞానం అంధకారంలో ముంచివేసాడు. అల్లాహ్ ఇలా ఆదేశించాడు : "ఒకవేళ అతడు దైవగ్రంథాన్ని అనుసరిస్తే మేము అతనికి ఉన్నత స్థానాలు ప్రసాదించి ఉండేవారం, కాని అతను తన్ను తాను దుర్మార్గానికి గురిచేసుకున్నాడు. మనోవాంఛల వెంటపడి దైవాజ్ఞను ఉల్లంఘించాడు. (తైసీరుర్రహ్మాన్). అల్లాహ్ ఇలాంటి వ్యక్తులను కుక్కతో పోల్చాడు. దాన్ని తరిమినా అది అరుస్తుంది. నాలుక వెళ్ళబెడుతుంది. దాడి చేయకపోయినా నాలుక వెళ్లబెడుతుంది. ఇలాంటి పరిస్థితే ఈనాడు ధార్మిక పండితుల్లో కనబడుతుంది. వీరు ప్రాపంచిక స్వలాభం కోసం ప్రజల్ని ఖుర్ఆన్, హదీసులను అభ్యసించడాన్ని వ్యతిరేకిస్తున్నారు. వీటి నుండి వేరే అర్థాలను కల్పించి ప్రజల్ని మోసగిస్తున్నారు. ఎవరైనా ఖుర్ఆన్, హదీసుల సందేశాన్ని అందజేయగోరితే తమ నోటితో దుర్భాషలాడుతారు. సత్యంపై ఉన్న ఆ వర్గం పేరు వినగానే పదార్థ పూజారులైన ధార్మిక విద్వాంసులు కొందరు అల్లాహ్ పేర్కొన్నట్లు రొప్పటం మొదలెడతారు. ఇలాంటి వారి గురించి ఇతర వివరాలకు సూరె తౌబా 34వ వాక్యంలో చూడండి.

178వ వాక్యం : 176వ వాక్యంలో అల్లాహ్ ఈ వృత్తాంతాన్ని అవిశ్వాసులు, విగ్రహారాధకులకు వినిపించమని ప్రవక్త (స)ని ఆదేశించాడు. ఈ విధంగానయినా వారు తగిన గుణపాఠం గ్రహించగలరని, తిరస్కారాన్ని, విగ్రహాలను త్యజించి రుజుమార్గం అవలంబించగలరని ఆశించడం జరిగింది. ఇక్కడ ఒక ముఖ్య విషయం అంటే బోధనలు, ఉపదేశాలు మార్గదర్శకత్వం పొందటానికి బహిరంగ నిదర్శనాలు మాత్రమే. మార్గదర్శకత్వం కేవలం అల్లాహ్ తరపు నుండే లభిస్తుంది. ఆయన ఎవర్ని కోరితే వారికి రుజుమార్గం ప్రసాదిస్తాడు. ఎవర్ని కోరితే వారిని మార్గభ్రష్టుల్ని చేస్తాడు. అందువల్ల ప్రతి ఒక్కరూ ఎల్లపుడూ మంచి భాగ్యం ప్రసాదించమని ప్రార్థిస్తూ ఉండాలి. సహీ ముస్లింలో

| | |
|---|---|
| (187) ప్రజలు నిన్ను "ప్రళయం ఎప్పుడు వస్తుందని" ప్రశ్నిస్తున్నారు. ఇలా అను : "దాని గురించి నా ప్రభువుకు మాత్రమే తెలుసు. దానిని దాని సమయం వచ్చినపుడే ప్రత్యక్షపరుస్తాడు. ఆకాశాలలో భూమిలో అది కఠిన సమయంగా ఉంటుంది. అది మీపై అకస్మాత్తుగా వచ్చి పడుతుంది." నీవు దాని అన్వేషణలో నిమగ్నమయి ఉన్నట్లుగా భావించి వారు నిన్ను దానిని గురించి అడుగుతున్నారు. ఇలా అను : "దాన్ని గురించి కేవలం అల్లాహ్‌కు మాత్రమే తెలుసు. కాని చాలా మందికి ఈ యదార్థం తెలియదు." | يَسْـَٔلُوْنَكَ عَنِ السَّاعَةِ اَيَّانَ مُرْسٰىهَا ؕ قُلْ اِنَّمَا عِلْمُهَا عِنْدَ رَبِّيْ ۚ لَا يُجَلِّيْهَا لِوَقْتِهَاۤ اِلَّا هُوَ ؕ ثَقُلَتْ فِي السَّمٰوٰتِ وَالْاَرْضِ ؕ لَا تَاْتِيْكُمْ اِلَّا بَغْتَةً ؕ يَسْـَٔلُوْنَكَ كَاَنَّكَ حَفِيٌّ عَنْهَا ؕ قُلْ اِنَّمَا عِلْمُهَا عِنْدَ اللّٰهِ وَلٰكِنَّ اَكْثَرَ النَّاسِ لَا يَعْلَمُوْنَ ﴿187﴾ |

ప్రవక్త (స) ఇలా ప్రవచించారు. అల్లాహ్ ఇలా ఆదేశిస్తున్నాడు : "ఓ నా దాసులారా! మీరందరూ మార్గభ్రష్టులే, కాని నేను మార్గం ప్రసాదించినవాడు తప్ప. అందువల్ల మీరు నన్ను రుజుమార్గాన్ని అర్థించండి. నేను తప్పకుండా రుజుమార్గం చూపుతాను" (సహీహ్ ముస్లిం – హ.నెం.4674). ఈ హదీసులో రుజుమార్గం అర్థించేవారికే అల్లాహ్ రుజుమార్గం ప్రసాదిస్తానని, రుజుమార్గం కొరకు దుఆ చేయనివారి పట్ల శ్రద్ధచూపడని ఫలితంగా అతడు మార్గభ్రష్టుడిగానే ఉంటూ అదే స్థితిలో మరణం సంభవిస్తుందని తెలియజేయబడింది.

179వ వాక్యం : మేము చాలా మంది జిన్నులనూ, మానవులనూ నరకం కొరకే సృష్టించాము. అంటే దీని అర్థం మానవులనూ జిన్నులనూ కేవలం నరకం కొరకే సృష్టించడం జరిగిందని ఎంతమాత్రం కాదు. ఎందుకంటే అల్లాహ్ అగోచర విషయాలను, హృదయాల్లో దాగి ఉన్న రహస్యాలను ఎరిగినవాడు. ఆయన తన దివ్యజ్ఞానం ద్వారా తన విధేయులను, అవిధేయులను తెలుసుకున్నాడు. ఖుర్ఆన్ మానవులందరికీ మార్గదర్శకం. కాని కొంతమంది దీన్ని గ్రహించి, స్వీకరించి స్వర్గానికి అర్హులౌతారు. ఇంకా చాలామంది ప్రాపంచిక సుఖాల కోసం ఖుర్ఆన్ ఆదేశాలను మరచి, నరకానికి అర్హులౌతున్నారు. ఇలాంటి వారి గురించి అల్లాహ్‌కు ముందే తెలుసు. అందువల్లే "చాలామంది మానవులనూ, జిన్నులనూ నరకం కొరకు సృష్టించడం జరిగిందని" పేర్కొనటం జరిగింది. అల్లాహ్ ఇలా ఆదేశించాడు – "మేము అతనికి రెండు కళ్ళు ప్రసాదించలేదా? ఇంకా నాలుక, రెండు పెదవులు ఇవ్వలేదా? ఇంకా అతనికి రెండు మార్గాలు చూపలేదా?" (సూరతుల్ బలద్ 8 – 10) ఇంకోచోట ఇలా ఆదేశించాడు – "మేము అతనికి రుజుమార్గం చూపాము. అతను కృతజ్ఞుడైనా, కృతఘ్నుడైనా సరే. (సూరతుద్దహర్ – 3). సారాంశం ఏమిటంటే, అల్లాహ్ వారికి హృదయాన్ని, బుద్ధిని, కళ్ళను, చెవులను, నోటిని ప్రసాదించాడు. ఇంకా ప్రవక్తల ద్వారా ఏ మార్గం స్వర్గానికి వెళుతుందో, ఏ మార్గం నరకానికి వెళుతుందో తెలియజేసాడు. అయినప్పటికీ దుర్మార్గులు తమ పాపకార్యాల ద్వారా నరకమార్గాన్నే అవలంబించారు.

184, 185 వాక్యాలు : సాహెబ్ (మిత్రుడు, సహవాసి) అంటే ముహమ్మద్ (స) అని భావం. అవిశ్వాసులు, విగ్రహారాధకులు ప్రవక్త (స)ని పిచ్చివాడుగా, వెర్రివాడుగా, మతిస్థిమితం లేనివాడుగా పరిగణించి ఆయన బోధనలను వారూ వినేవారు కాదు, ఇతరులనూ వినకుండా చేసేవారు. అల్లాహ్ దీన్ని ఖండిస్తూ ముహమ్మద్ (స)కు పిచ్చిపట్టలేదని, ఆయనొక సత్యప్రవక్త అని, ఆయన దైవ సందేశం అయిన ఖుర్ఆన్‌ని పఠించి మీకు వినిపిస్తున్నారని, అయినా స్వీకరించని మీరు మరే విషయాన్ని స్వీకరిస్తారని ప్రశ్నించడం జరిగింది. ఇక్కడ హదీసు అంటే ఖుర్ఆన్ అని అర్థం. (తఫ్సీర్ అహ్సనుల్ బయాన్).

قُلْ لَّآ اَمْلِكُ لِنَفْسِيْ نَفْعًا وَّلَا ضَرًّا اِلَّا مَا شَآءَ
اللّٰهُ ؕ وَلَوْ كُنْتُ اَعْلَمُ الْغَيْبَ لَاسْتَكْثَرْتُ
مِنَ الْخَيْرِ ۛۚ وَمَا مَسَّنِيَ السُّوْٓءُ ۛۚ اِنْ اَنَا اِلَّا نَذِيْرٌ
وَّبَشِيْرٌ لِّقَوْمٍ يُّؤْمِنُوْنَ ﴿188﴾ 23 ع 7 13
هُوَ الَّذِيْ خَلَقَكُمْ مِّنْ نَّفْسٍ وَّاحِدَةٍ وَّجَعَلَ
مِنْهَا زَوْجَهَا لِيَسْكُنَ اِلَيْهَا ۚ فَلَمَّا تَغَشّٰىهَا
حَمَلَتْ حَمْلًا خَفِيْفًا فَمَرَّتْ بِهٖ ۚ فَلَمَّآ اَثْقَلَتْ
دَّعَوَا اللّٰهَ رَبَّهُمَا لَئِنْ اٰتَيْتَنَا صَالِحًا لَّنَكُوْنَنَّ
مِنَ الشّٰكِرِيْنَ ﴿189﴾

فَلَمَّآ اٰتٰىهُمَا صَالِحًا جَعَلَا لَهٗ شُرَكَآءَ فِيْمَآ
اٰتٰىهُمَا ۚ فَتَعٰلَى اللّٰهُ عَمَّا يُشْرِكُوْنَ ﴿190﴾

اَيُشْرِكُوْنَ مَا لَا يَخْلُقُ شَيْـًٔا وَّهُمْ يُخْلَقُوْنَ ۖ ﴿191﴾
وَلَا يَسْتَطِيْعُوْنَ لَهُمْ نَصْرًا وَّلَآ اَنْفُسَهُمْ
يَنْصُرُوْنَ ﴿192﴾

وَاِنْ تَدْعُوْهُمْ اِلَى الْهُدٰى لَا يَتَّبِعُوْكُمْ ؕ سَوَآءٌ
عَلَيْكُمْ اَدَعَوْتُمُوْهُمْ اَمْ اَنْتُمْ صَامِتُوْنَ ﴿193﴾

(188) ఓ ప్రవక్తా! వారితో ఇలా అను : “నా లాభనష్టాలపై నాకు ఎటువంటి అధికారమూ లేదు. అల్లాహ్ కోరిందే అవుతుంది. ఒకవేళ నాకు అగోచర జ్ఞానం ఉన్నట్లయితే, నేను ఎన్నో లాభాలను నా కొరకు సమకూర్చుకొని ఉండేవాడిని. నాకు ఎన్నటికీ ఏ నష్టమూ కలిగి ఉండేది కాదు. విశ్వసించే వారికొరకు నేను కేవలం హెచ్చరించే, శుభవార్త నిచ్చేవాణ్ణి మాత్రమే. (189) అల్లాహ్‌యే మిమ్మల్ని ఒకే ప్రాణి నుండి సృష్టించాడు. ఇంకా అదే జాతి నుండి అతనికి భార్యను సృజించాడు. అతను ఆమెతో సుఖాన్ని పొందటానికి. పురుషుడు స్త్రీని కప్పివేసినప్పుడు ఆమె ఒక తేలికైన భారాన్ని ధరించింది. ఆమె దాన్ని మోసుకుంటూ తిరుగుతూ ఉంటుంది. ఆమె గర్భభారం అధికమైనపుడు వారు ఉభయులూ కలసి తమ ప్రభువైన అల్లాహ్‌ను ఇలా వేడుకున్నారు – “నీవే గనుక మాకు మంచి సంతానాన్ని ప్రసాదించినట్లయితే మేము నీ పట్ల కృతజ్ఞులం అవుతాము.” (190) అల్లాహ్ వారికి ఒక చక్కని, ఏ లోపమూ లేని సంతానాన్ని ప్రసాదించాడు. కాని ఆయన ప్రసాదించిన దానిలో వారు ఇతరులను భాగస్వాములుగా కల్పించారు. వారు సాటి కల్పిస్తున్నవాటికి అల్లాహ్ అతీతుడు, ఉన్నతుడు. (191) ఏ వస్తువునూ సృష్టించలేని వారిని, స్వయంగా తామే సృష్టించబడిన వారిని వీరు సాటి కల్పిస్తున్నారా? (192) ఎవరికీ సహాయం చేయలేని వారిని, స్వయంగా తమకు తామే సహాయం చేసుకోలేని వారిని వీరు అల్లాహ్‌కు భాగస్వాములుగా చేస్తున్నారు.

(193) ఒకవేళ మీరు వారిని రుజుమార్గం వైపునకు ఆహ్వానిస్తే వారు మిమ్మల్ని అనుసరించరు. మీరు వారిని పిలిచినా పిలవకపోయినా రెండూ ఒక్కటే.

إِنَّ الَّذِينَ تَدْعُونَ مِن دُونِ اللَّهِ عِبَادٌ أَمْثَالُكُمْ فَادْعُوهُمْ فَلْيَسْتَجِيبُوا لَكُمْ إِن كُنتُمْ صَادِقِينَ ﴿194﴾

أَلَهُمْ أَرْجُلٌ يَمْشُونَ بِهَا ۖ أَمْ لَهُمْ أَيْدٍ يَبْطِشُونَ بِهَا ۖ أَمْ لَهُمْ أَعْيُنٌ يُبْصِرُونَ بِهَا ۖ أَمْ لَهُمْ آذَانٌ يَسْمَعُونَ بِهَا ۗ قُلِ ادْعُوا شُرَكَاءَكُمْ ثُمَّ كِيدُونِ فَلَا تُنظِرُونِ ﴿195﴾

إِنَّ وَلِيِّيَ اللَّهُ الَّذِي نَزَّلَ الْكِتَابَ ۖ وَهُوَ يَتَوَلَّى الصَّالِحِينَ ﴿196﴾

وَالَّذِينَ تَدْعُونَ مِن دُونِهِ لَا يَسْتَطِيعُونَ نَصْرَكُمْ وَلَا أَنفُسَهُمْ يَنصُرُونَ ﴿197﴾

وَإِن تَدْعُوهُمْ إِلَى الْهُدَىٰ لَا يَسْمَعُوا ۖ وَتَرَاهُمْ يَنظُرُونَ إِلَيْكَ وَهُمْ لَا يُبْصِرُونَ ﴿198﴾

خُذِ الْعَفْوَ وَأْمُرْ بِالْعُرْفِ وَأَعْرِضْ عَنِ الْجَاهِلِينَ ﴿199﴾

وَإِمَّا يَنزَغَنَّكَ مِنَ الشَّيْطَانِ نَزْغٌ فَاسْتَعِذْ بِاللَّهِ ۚ إِنَّهُ سَمِيعٌ عَلِيمٌ ﴿200﴾

إِنَّ الَّذِينَ اتَّقَوْا إِذَا مَسَّهُمْ طَائِفٌ مِّنَ الشَّيْطَانِ تَذَكَّرُوا فَإِذَا هُم مُّبْصِرُونَ ﴿201﴾

(194) అల్లాహ్‌ను కాదని మీరు వేడుకుంటున్నవారు మీలాంటి దాసులే. మీరు వారిని ప్రార్థించి చూడండి. వారి పట్ల ఉన్న భావాలు నిజమే అయితే మీ ప్రార్థనలకు వారు సమాధానం ఇవ్వాలి. (195) వారికి కాళ్ళు ఉన్నాయా వాటితో నడవటానికి? వారికి చేతులు ఉన్నాయా వాటితో పట్టుకోవటానికి? వారికి కళ్ళు ఉన్నాయా? వాటితో వారు చూడటానికి? వారికి చెవులు ఉన్నాయా వాటితో వినడానికి? వారితో ఇలా అను : “మీరు కల్పించిన భాగస్వాములను పిలవండి. తరువాత మీరంతా కలసి నాకు వ్యతిరేకంగా కుట్రలు పన్నండి. నాకు ఎంతమాత్రం గడువు ఇవ్వకండి. (196) ఈ గ్రంథాన్ని అవతరింపజేసిన అల్లాహ్‌యే నాకు రక్షకుడు. ఆయన సజ్జనులకు మాత్రమే సహాయం చేస్తాడు. (197) మీరు అల్లాహ్‌ను కాదని వేడుకునే ఇతరులు మీకూ సహాయం చెయ్యలేరు, స్వయంగా తమకూ సహాయం చేసుకోలేరు.

(198) అంతెందుకు, ఒకవేళ మీరు వారిని రుజుమార్గం వైపునకు ఆహ్వానిస్తే వారు మీ మాటను విననైనా లేరు. మీరు వారిని మీ వైపు చూస్తున్నట్లు భావిస్తారు. కాని వాస్తవంగా వారు దేనినీ చూడలేరు.” (199) ఓ ప్రవక్తా! మృదు స్వభావం, మన్నింపుల వైఖరిని అవలంబించు. మంచిని బోధించు. మూర్ఖులను పట్టించుకోకు. (200) ఒకవేళ షైతాను ఎప్పుడైనా నిన్ను ఉసిగొలిపితే అల్లాహ్ శరణు వేడు. ఆయన అన్నీ వినేవాడు, అన్నీ తెలిసినవాడు. (201) వాస్తవానికి భయభక్తులు గలవారు, ఎప్పుడైనా షైతాను ప్రభావం వల్ల వారికి ఏదైనా చెడు ఆలోచన తడితే, తక్షణం వారు అప్రమత్తులౌతారు. తాము అవలంబించిన మార్గం ఏమిటో వారికి స్పష్టంగా తెలిసిపోతుంది.

وَإِخْوَانُهُمْ يَمُدُّونَهُمْ فِي الْغَيِّ ثُمَّ لَا
يُقْصِرُونَ ﴿202﴾
وَإِذَا لَمْ تَأْتِهِم بِآيَةٍ قَالُوا لَوْلَا اجْتَبَيْتَهَا ۚ قُلْ
إِنَّمَا أَتَّبِعُ مَا يُوحَىٰ إِلَيَّ مِن رَّبِّي ۚ هَٰذَا بَصَائِرُ مِن
رَّبِّكُمْ وَهُدًى وَرَحْمَةٌ لِّقَوْمٍ يُؤْمِنُونَ ﴿203﴾
وَإِذَا قُرِئَ الْقُرْآنُ فَاسْتَمِعُوا لَهُ وَأَنصِتُوا
لَعَلَّكُمْ تُرْحَمُونَ ﴿204﴾
وَاذْكُر رَّبَّكَ فِي نَفْسِكَ تَضَرُّعًا وَخِيفَةً وَدُونَ
الْجَهْرِ مِنَ الْقَوْلِ بِالْغُدُوِّ وَالْآصَالِ وَلَا تَكُن
مِّنَ الْغَافِلِينَ ﴿205﴾

إِنَّ الَّذِينَ عِندَ رَبِّكَ لَا يَسْتَكْبِرُونَ عَنْ
عِبَادَتِهِ وَيُسَبِّحُونَهُ وَلَهُ يَسْجُدُونَ ۩ ﴿206﴾ 24 ع 18 14

(202) వారి సోదరులు, వారు వారిని తమ వక్రమార్గంలోనికే లాక్కుపోతారు. వారిని భ్రష్టులుగా చెయ్యటంలో ఏమాత్రం (షైతానులు) లోటు చేయరు. (203) ఓ ప్రవక్తా! నీవు వారికి ఏదైనా ఒక మహత్యాన్ని చూపకపోతే వారు ఇలా అంటారు : "నీవు నీ కొరకు ఏదైనా సూచనను ఎందుకు ఎన్నుకోలేదు?" వారితో ఇలా అను : "నేను కేవలం నా ప్రభువు నా వద్దకు పంపిన వహీని మాత్రమే అనుసరిస్తాను. ఇవి మీ ప్రభువు తరఫు నుండి వచ్చిన జ్ఞానకాంతులు, మార్గదర్శకం, కారుణ్యం విశ్వసించేవారి కొరకు,

(204) దివ్యఖుర్‌ఆన్ మీ ముందు పఠించబడుతున్నప్పుడు దానిని శ్రద్ధగా వినండి, నిశ్శబ్దంగా ఉండండి. తద్వారా మీరు కరుణించ బడవచ్చు. (205) ఓ ప్రవక్తా! నీ ప్రభువును ఉదయం, సాయంత్రం స్మరించు, మనసులో, వినయంతోనూ, భయపడుతూ, మెల్లగానూ విస్మరించే వారిలా ప్రవర్తించకు. (206) నీ ప్రభువు సన్నిధిలో ఉండే దైవదూతలు ఎన్నడూ గర్వపడి ఆయన ఆరాధనకు విముఖులు కారు. పైగా ఎంతో అణకువతో ఆయన్ని స్తుతిస్తూ, ఆయన ముందు సాష్టాంగ ప్రణామం చేస్తూ ఉంటారు.

187 – 206 వాక్యాల వివరణ :

వాక్యాల సంబంధం : అవిశ్వాసులు, విగ్రహారాధకులు దేవుని ఏకత్వపు సందేశం పట్ల హేళనగా ప్రవర్తించారని, ఇంకా ప్రవక్త (స) తీర్పుదినం గురించి ప్రస్తావిస్తే దాన్ని కూడా నవ్వులాటగా తీసుకున్నారని, ఇంకా ఆ తీర్పుదినం ఎప్పుడు వస్తుంది? అని ప్రశ్నించారని, అప్పుడు సమాధానంగా ప్రవక్త (స) అది అగోచరాలకు సంబంధించిందని, దాన్ని గురించి అల్లాహ్‌కు తప్ప మరెవరికీ తెలియదని అన్నారని వెనుకటి వాక్యాల్లో పేర్కొనబడింది. దీనివల్ల తెలిసిందేమిటంటే, తీర్పుదినం ఎప్పుడు వస్తుందో కేవలం అల్లాహ్‌కే తెలుసు. ఇప్పుడు ఈ వాక్యాల్లో ఖుర్‌ఆన్ గొప్పతనాన్ని గురించి ప్రస్తావించబడింది. ఒకవేళ మీరు నిశ్శబ్దంగా ఉండి ఖుర్‌ఆన్ శ్రద్ధగా వింటే మీకు రుజుమార్గ భాగ్యం కలుగవచ్చు. కాని అవిశ్వాసులు, విగ్రహారాధకులు ఖుర్‌ఆన్‌ని శ్రద్ధగా వినడానికి బదులు ఖుర్‌ఆన్ పఠించినపుడు అనేక రకాల శబ్దాలతో అవరోధాలు కల్పించేవారు.

187వ వాక్యం : ప్రతియుగంలో తల బిరుసుతనం గలవారిని దైవ సందేశం వినిపిస్తే దాన్ని అనుసరించడానికి బదులు అనేక రకాలుగా ప్రశ్నించి దాన్ని తిరస్కరించేవారు. అవిశ్వాసులు కూడా ప్రవక్త (స)ని ప్రళయం గురించి

ప్రశ్నించారు. దాని సమాధానం 187వ వాక్యంలో ఇవ్వబడింది. దీని ఉద్దేశం ప్రళయం ఎప్పుడు వస్తుంది? అనేది కాదు. ప్రళయం వల్ల ఏర్పడే సమస్యలను ఎలా ఎదుర్కోవాలి? అనేది ముఖ్యం. ఇది కేవలం అల్లాహ్, ఆయన ప్రవక్త విధేయత వల్లే లభిస్తుంది.

188వ వాక్యం : ఈ వాక్యంలో మూఢ విశ్వాసాలను ఖండించడం జరిగింది. వీరు ప్రవక్త (స)కు అగోచర జ్ఞానం ఉందని, ప్రవక్త (స) ఏమి తలచుకుంటే అది అవుతుందని విశ్వసించేవారు. అల్లాహ్ ఖుర్‌ఆన్ గ్రంథంలోనే తన ప్రవక్త ద్వారా ఈ మూఢ విశ్వాసాన్ని ఖండిస్తూ ముహమ్మద్ (స) కేవలం ప్రవక్త మరియు ఆయన దాసుడని, లాభనష్టాలు ఆయన చేతిలో లేవని, ఇంకా ఆయనకు అగోచర జ్ఞానం లేదని తెలియజేసాడు. అయితే కొన్ని విషయాల గురించి అల్లాహ్ తన ప్రవక్త (స)కు తెలియజేసాడు. అప్పుడు ప్రవక్త (స) తెలుసుకున్నారు. ఇలాంటి విషయాన్ని అగోచర జ్ఞానం అనరు.

189, 190 వాక్యాలు : ఈ వాక్యాలలో ఆదమ్ హవ్వాలను సృష్టించడం, ఆ తరువాత వారి సంతతి వృద్ధి చెందడం వంటి విషయాలు తెలియపరచబడ్డాయి. ఒక వ్యక్తి తన భార్యతో సంభోగం చేస్తాడు. అప్పుడు ఆమె గర్భం ధరిస్తుంది. ఈ విధంగా ఆదమ్ (అ) సంతతి వృద్ధి చెందుతుంది. కాని కొందరు దౌర్భాగ్యులు తమను సృష్టించిన సృష్టికర్తకే సాటి కల్పిస్తారు. సాటి కల్పించడం రెండు విధాలుగా అవుతుంది. తమ బిడ్డలకు పేర్లు పెట్టడంలో అంటే “ఇమామ్ బఖ్ష్”, “పీర్‌దాదా”, “అబ్దుష్షమ్స్”, “బన్‌దహ్ అలీ”, “నబీబఖ్ష్” లేదా “అబ్దున్నబీ” మొదలైనవి. ఇంకోవిధంగా ప్రాక్టికల్‌గా అంటే అబ్బాయి పుడితే చచ్చిన వారి పేరున మొక్కుబడి సమర్పించుట, బిడ్డను సమాధి వద్దకు తీసుకొని వెళ్ళి అక్కడ వెంట్రుకలు తీయించడం లేదా ఫలానా మహా పురుషుని వల్ల సంతానం కలిగిందని నమ్మడం, ఇవన్నీ “షిర్క్” అంటే సాటి కల్పించడమే. ముస్లిములు సంతానం కలిగితే దేవునికి కృతజ్ఞతలు తెలుపుకోవాలి. ఇంకా ఏడవ రోజు అఖీఖహ్ సమర్పించి ధర్మసమ్మతమైన మంచి పేరు పెట్టాలి.

ఉదా : అబ్దుల్లాహ్, అబ్దుర్రహ్మాన్ లేదా ప్రవక్తల పేర్లు, సహాబాల పేర్లు నామకరణం చేయాలి. ఇదంతా సహీ హదీసు ద్వారా రూఢీ అవుతోంది.

191 – 197 వాక్యాలు : ఈ ఏడు వాక్యాల్లో అల్లాహ్ అవిశ్వాసులు, విగ్రహారాధకుల అసత్యపు మూఢవిశ్వాసాలనూ, అసత్యపు ఆరాధ్యులనూ ఖండిస్తూ ఎవరిని మీరు కష్టాలను తొలగించేవారని, సమస్యలను పరిష్కరించేవారని నమ్మి ప్రార్థిస్తున్నారో, మొక్కుబడులు చెల్లిస్తున్నారో వారు మరణించిన తరువాత తమకు తామే సహాయం చేసుకోలేరని విశదీకరించాడు. మరి వారు మీకెలా సహాయం చేయగలరు? మీరెలాగైతే మానవులో, అల్లాహ్ దాసులో వారు కూడా మానవులే, అల్లాహ్ దాసులే, నేటి ముస్లిముల కొరకు ఈ వాక్యం చాలా ముఖ్యమైనది. ఎందుకంటే అల్లాహ్‌ను కాదని ఎంతోమంది ఔలియాలను కల్పించుకున్నారు. ఆ ఔలియాలు మరణానంతరం ఒంటరిగా స్నానం చేయగలరా? కఫన్ ధరించగలరా? శ్మశానం వరకు వెళ్ళగలరా? తన సమాధిలో స్వయంగా దిగగలరా? ఎంతమాత్రం కాదు. మరణానంతరం వారు సజీవులై ఆధారపడ్డారు. ఎందుకంటే మరణానంతరం జీవితంలో ఉన్న శక్తులన్నీ నశించిపోయాయి. ఆ తరువాత సజీవంగా ఉన్నవారు “జనాజా నమాజు” చేస్తారు. ఇందులో నేరుగా అల్లాహ్‌ను ఇలా ప్రార్థిస్తారు : “ఓ అల్లాహ్ ఇతన్ని కరుణించు, క్షమించు. చివరి వరకు మనం అతని కొరకు దుఆ చేస్తాము. కాని చాలా విచారకరమైన విషయం ఏమిటంటే సమాధిలో పూడ్చిపెట్టిన వెంటనే సజీవంగా ఉన్నవారు శవాలపై ఆధారపడటం జరుగుతుంది. నిన్నటి వరకు అతని గురించి నేరుగా అల్లాహ్‌ని ప్రార్థించినవారు ఈ రోజు ఆ వ్యక్తిని అల్లాహ్‌కు వారికి మధ్యవర్తిగా భావిస్తారు. ఇంతకంటే దురదృష్టం ఇంకేమైనా ఉంటుందా?

195వ వాక్యంలో ప్రవక్త (స)ను ఉద్దేశించి ఇలా ఆదేశించాడు – అల్లాహ్‌ను వదలి మృతుల చుట్టూ తిరుగువారు, మృతులకు భయపడేవారితో ఇలా పలకండి “మీరు మీ ఆరాధ్య దేవుళ్ళు అందరినీ పిలిచి నాకు నష్టం కలిగించేందుకు ఎటువంటి లోపం లేకుండా కృషి చేయండి. నాకు ఎంతమాత్రం వ్యవధి ఇవ్వకండి. మీరూ మీ అసత్య ఆరాధ్యులు

నాకు ఏమాత్రం నష్టం కలిగించలేరు. ఎందుకంటే అవన్నీ నిర్జీవులు.మాకు సహాయపడేవాడు కేవలం అల్లాహ్ మాత్రమే. ఆయన పుణ్యాత్ములకు మాత్రమే సహాయం చేస్తాడు. మరి మీరు ఎవర్ని ప్రార్థిస్తున్నారో, మరెవర్ని తమ సహాయకుడిగా భావిస్తున్నారో వారు తమకు తామే సహాయం చేసుకోలేరు. ఇలాంటి వారు ఇతరులకు ఎలా సహాయం చేయగలరు? లాభనష్టాలను కల్పించేవాడు కేవలం అల్లాహ్ మాత్రమే. అందువల్ల ఆయన్నే ఆరాధించండి. సహాయం కొరకు ఆయన్నే అర్థించండి.

198వ వాక్యం : ఈ వాక్యంలో అల్లాహ్ మార్గభ్రష్టులను గురించి చర్చించాడు. వీరు ఇంత విశదంగా తెలియపరచినప్పటికీ ప్రవక్త (స)ను అనుసరించటం లేదు. వీరికి హృదయం బుద్ధీ ఉన్నాయి. వీటితో వారు గ్రహించటం లేదు. కళ్ళు ఉన్నాయి. కాని సత్యాన్ని చూడటం లేదు. చెవులు ఉన్నాయి. కాని సత్యాన్ని వినదలచుకోలేదు. మరి ఇలాంటి వారికి రుజుమార్గ భాగ్యం ఎలా కలుగుతుంది? అందువల్లే వీరిని అల్లాహ్ పశువులతో పోల్చడం జరిగింది. (అల్ ఆరాఫ్ : 179).

203వ వాక్యం : విగ్రహారాధకుల పాపకార్యాల్లో ఒకటి ఏమిటంటే, అప్పుడప్పుడు మా ప్రవక్త (స)ను ప్రత్యేక మహిమలను కోరేవారు. దీని ఉద్దేశ్యం కేవలం అతన్ని పరిహాసం ఆడటం, ఇంకా అతన్ని బాధకు గురిచేయటమే. ఎందుకంటే అన్నిటికంటే అద్భుతమైన మహిమ ఖుర్ఆన్. రాత్రి పగలు వారి ముందు అవతరింపబడుతూ ఉండేది.

దీని వాక్యాలు విశ్వసించేవారి కళ్ళు తెరిపించటానికి చాలు. ఇందులో విశ్వాసుల కొరకు రుజుమార్గం, మార్గదర్శకం ఉన్నాయి. (తైసీరుర్రహ్మాన్)

204వ వాక్యం : ఖుర్ఆన్ పఠన సమయంలో గలాటా చేసే, కేకలు వేసే, ఇంకా తమ అనుచరులతో "ఈ ఖుర్ఆన్‌ని వినకండి, అల్లరి చేయండి" అని ప్రోత్సహించే అవిశ్వాసులనుద్దేశించి అవతరించబడింది. (సూరె హామీమ్ సజ్దా : 26)

మీరు అల్లర్లు చేయడానికి బదులు శ్రద్ధగా వింటే అల్లాహ్ మీకు రుజుమార్గ భాగ్యం ప్రసాదించవచ్చు. ఈ విధంగా మీరు దైవ కారుణ్యానికి అర్హులు కాగలరు. (తఫ్సీర్ అహ్‌సనుల్ బయాన్)

205వ వాక్యం : ఈ ఆదేశం "మేరాజ్"కు పూర్వం అవతరించింది. అప్పుడు ముస్లిములకు ఉదయం సాయంత్రం ప్రార్థించాలని ఆదేశించబడింది. నమాజులు విధించబడిన తరువాత ఈ ఆదేశం స్థిరంగా ఉంది. ఇది ప్రవక్త (స)ని ఉద్దేశించినది. అయినా ముస్లిములందరికీ వర్తిస్తుంది.

ఈ వాక్యం ద్వారా దైవధ్యానానికి సంబంధించిన కొన్ని నియమాలు తెలియవచ్చాయి.

1. అసలు దైవధ్యానం అంటే దాసుడు తన ప్రభువును మనసుతో ప్రార్థించుట. అంటే ఒకవేళ మనసు నిర్లక్ష్యంగా ఉండి నోటి నుండి పలుకులు వెలువడితే దాన్ని ధ్యానం అని అనరు. ఇంకా అల్లాహ్‌ని నిశ్శబ్దంగా ప్రార్థించాలి. దానివల్ల ప్రదర్శనాబుద్ధి భయం ఉండదు. ఏకాగ్రత కూడా ఉంటుంది.

2. అల్లాహ్‌ను అధికంగా వేడుకోవాలి. ఇంకా తన తప్పులను ఒప్పుకుంటూ పశ్చాత్తాపం చెందాలి.

3. శబ్దంతో చేయరాదు. బుఖారీ, ముస్లిమ్‌లలో అబూ మూసా అష్‌అరి (రజి) ఇలా ఉల్లేఖిస్తున్నారు : "ప్రవక్త (స) ఇలా ఆదేశించారు – "ఓ ప్రజలారా! మీరు ఒక మూగవానిని, ఒక అదృశ్యవ్యక్తిని పిలవటం లేదు. మీరు ఎవర్ని పిలుస్తున్నారో ఆయన అధికంగా వినేవాడు. మరియు చాలా చేరువగా ఉన్నవాడు." (తైసీరుర్రహ్మాన్)

206వ వాక్యం : సూరె ఆరాఫ్ యొక్క ఈ చివరి వాక్యంలో దాసులకు దైవధ్యానం గురించి ప్రోత్సహించడం జరిగింది. దైవదూతలు కూడా ఎల్లప్పుడూ దైవధ్యానంలో, దైవస్తోత్రంలో, సాష్టాంగ ప్రణామాలలో నిమగ్నులై ఉంటారు. వాటిపట్ల వారు ఎన్నడూ అలసట చెందరు. అందువల్ల మీరు కూడా ఎల్లప్పుడూ దైవాన్ని ప్రార్థిస్తూ ఉండండి అని బోధించబడింది.